RNI No. APTEL/2008/23088

తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:152 FRIDAY, NOVEMBER 13, 2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :152 శుక్రవారం, నవంబర్ 13, 2026 పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI



సిద్దిపేటలో నవంబర్ 19న సీఎం రేవంత్ రెడ్డి భారీ సభ

ఇందిరమ్మ కుటుంబ బీమాకు శ్రీకారం మహిళలకు చీరల పంపిణీ..!

తెలంగాణ పత్రిక ప్రతినిధి సిద్దిపేట జిల్లా: తెలంగాణ ప్రభుత్వం మరొక సమగ్ర బహిరంగ సభకు సర్వం సిద్ధం చేస్తోంది. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా నవంబర్ 19న సిద్ది పేట వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ సభను నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. కొడంగల్ ప్రాంతంలో నిర్వహించిన రైతు సభ విజయవంతంగా ముగిసిన కొద్ది రోజుల వ్యవధిలోనే ప్రభుత్వం ఈ భారీ సభకు శ్రీకారం చుట్టడం విశేషం. ఈ ప్రతిష్టాత్మక వేదిక నుంచే రాష్ట్రవ్యాప్తంగా **మిగతా2లో**



రాష్ట్రంలో భారీగా ఐపీఎస్ అధికారుల బదిలీలు

●హైదరాబాద్ నూతన పోలీస్ కమిషనర్‌గా మహేశ్ భగవత్..



తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: రాష్ట్రంలో 21 మంది ఐపీఎస్‌లను ప్రభుత్వం బదిలీ చేసింది. హైదరాబాద్ సీపీగా మహేశ్ భగవత్‌ను నియమించింది. తెలంగాణలో సీనియర్ ఐపీఎస్ అధికారులను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా మహేశ్ భగవత్‌ను నియమించిన ప్రభుత్వం, ప్రస్తుత కమిషనర్ సజ్జనార్‌కు ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్ విభాగాలతోపాటు ఎస్పీఎఫ్ డీజీగా అదనపు బాధ్యతలు అప్పగించింది. పౌరసరఫరాల శాఖ కమిషనర్‌గా నాగిరెడ్డిని నియమించింది. ఇప్పటివరకు ఆ శాఖకు కమిషనర్‌గా ఉన్న స్టీఫెన్ రవీంద్రకు ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్‌గా బాధ్యతలు అప్పగించింది. **మిగతా2లో**

అండాల దందాలో కీలక మలుపు

43 మంది మహిళలను రక్షించిన పోలీసులు



నకిలీ ఆధార్ కార్డులతో అక్రమ సేకరణ.. ఎనిమిది మంది నిందితులు పోలీస్ కస్టడీలోకి.. ఈ నెల 15 వరకు మరింత లోతైన విచారణ

చట్టానికి తూట్లు పొడుస్తూ నకిలీ ఆధార్ కార్డుల తయారీ

ఆర్థిక లావాదేవీలు, ఏజెంట్ల కమిషన్లపై పోలీసుల నజర్

తెలంగాణ ప్రత్యేక ప్రతినిధి హైదరాబాద్: హైదరాబాద్‌లో సంచలనం సృష్టించిన అండాల అక్రమ సేకరణ కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. 2లో



తెలంగాణలో క్యాబినెట్ విస్తరణ ఉంటుందా.. లేదా..?

●సమయం తక్కువ.. సవాళ్లు ఎక్కువ
●విస్తరణ ఎందుకు అనివార్యమవుతోంది?
●జరిగితే పూర్తిస్థాయి ప్రక్షాళన.. లేదంటే యథాతథం!
●అధిష్ఠానం ముందున్న అసలు పరీక్ష

తెలంగాణ పత్రిక రాజకీయ విశ్లేషణాత్మకమైన స్పెషల్ స్టోరీ: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి మూడేళ్లు పూర్తవుతున్న తరుణంలో, మంత్రివర్గ విస్తరణ అంశం రాష్ట్ర రాజకీయాల్లో అత్యంత హాట్ టాపిక్‌గా మారింది. ఐదేళ్ల పదవీకాలంలో ఇప్పటికే మూడేళ్లు గడిచిపోగా, చేతిలో కేవలం రెండేళ్ల సమయం మాత్రమే మిగిలి ఉంది. ఇందులోనూ చివరి ఆరు నెలల నుంచి ఏడాది కాలం పూర్తిగా ఎన్నికల హడావిడి, ప్రచార వ్యూహాలతోనే గడిచిపోతుంది. అంటే పరిపాలనకు, ప్రజల్లోకి బలంగా వెళ్లడానికి ప్రభుత్వానికి అసలు సిసలు సమయం ఏడాది నుంచి ఏడాదిన్నర మాత్రమే మిగిలి ఉంది. ఇలాంటి కీలక తరుణంలో క్యాబినెట్ విస్తరణ ఉంటుందా? లేక ఎన్నికల వరకు ఇదే జట్టుతో ముందుకు వెళ్తారా? అన్న ప్రశ్నపై **మిగతా2లో**

ఐదు నగరాల్లో ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం

●2,400 ఫ్లాట్ల నిర్మాణానికి దరఖాస్తుల ఆహ్వానం. ●డిసెంబర్ 5 వరకు మీసేవ ద్వారా దరఖాస్తు



తెలంగాణలోని మరో ఐదు జిల్లాల్లో ఇందిరమ్మ ఇండ్ల కోసం. ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. అర్హులైనవారు మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని హౌసింగ్ బోర్డు తెలిపింది. 2



వాతావరణ మార్పులతో అప్రమత్తత అవసరం..

పగటి ఎండ, రాత్రి చలి వేళ తగు జాగ్రత్తలు..!

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్:

తెలంగాణ రాష్ట్రంలో మధ్యాహ్నం ఎండలు, రాత్రిపూట చలి ఉంటోంది. ఈ వాతావరణ పరిస్థితుల నేపథ్యం లో చిన్నారులు, వృద్ధులు పలు జాగ్ర త్తలు తీసుకోవాలని నిపుణులు సూచి స్తున్నారు. గత కొన్ని రోజులుగా వా తావరణంలో చాలా మార్పులు చోటు చేసుకుంటున్నాయి. పగలు ఎండగా, రాత్రిపూట చల్లగా ఉంటోంది. ఈ విభిన్న వాతావరణ పరిస్థితుల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

నిషేధిత జాబితా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా సర్కారు అడుగులు



దరఖాస్తులన్నీ యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని కలెక్టర్లకు మంత్రి పొంగులేటి ఆదేశం..!

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్ :

22ఏ భూ సమస్యల పరిష్కారం మేం కు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలెక్టర్లకు ఆదేశాలు జారీచేశారు. ఈ భూములకు సంబంధించి ఇప్పటివర కు వచ్చిన దరఖాస్తులను యుద్ధప్రాతి పదికన పరిష్కరించాలన్నా రు. ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న 22ఏ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ప్రభుత్వ లక్ష్య మని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివా సరెడ్డి వ్యాఖ్యానించారు. ఆ దిశగా సర్కారు తీసుకున్న నిర్ణయా లను వేగవంతంగా, క్షేత్రస్థాయిలో పకడ్బ ందీగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఫలితంగా దరఖాస్తుదారు లకు ఉపశ మనం కల్పిస్తున్నట్లు వివరించారు. 22ఏ సమస్యల పరిష్కారానికి ఇటీవల కాలంలో ప్రభుత్వం తీసు కున్న నిర్ణయాలు క్షేత్రస్థాయిలో అమ లు, పరిష్కారంలో ఎదురవుతున్న శా శ్వత పరిష్కారం చూపాలన్న సంకల్ప ంతో ముఖ్యమంత్రి **మిగతా2లో**

ఆర్టీసీ సిబ్బందిపై దాడులు చేస్తే సహించేది లేదు..

●ఆర్టీసీ ఉద్యోగులపై భౌతిక దాడులకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయన్న పొన్నం ●ఉద్యోగులు ఎక్కడైనా తప్పుగా ప్రవర్తిస్తే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలని సూచన ●ఉద్యోగులను కాపాడుకోవడం ప్రజల బాధ్యత అని పేర్కొన్న మంత్రి ●ఉచిత బస్సు వల్ల పెరిగిన రద్దీకి అనుగుణంగా అదనపు బస్సులు ఏర్పాటు చేస్తామని ప్రకటన ●ఆత్మహత్య చేసుకున్న డ్రైవర్ శంకర్‌గౌడ్ కుటుంబానికి నియామక పత్రం



తెలంగాణ పత్రిక : ఆర్టీసీ ఉద్యోగులపై భౌతిక దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తీసు కుంటామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. ఉద్యోగులు ఎక్కడైనా తప్పుగా ప్రవర్తిస్తే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలే తప్ప **మిగతా2లో**



ఇరిగేషన్ డీఈఈ ఆస్తులపై ఏసీబీ కొరడా..

పది చోట్ల ఏకకాలంలో దాడులు.. బహిరంగ మార్కెట్లో రూ.100 కోట్ల అక్రమాస్తుల గుర్తింపు..!

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్ :

ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోప ణల నేపథ్యంలో ఇరిగేషన్ అండ్ క్యాడ్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డీఈఈ) ఆర్. సత్యనారా యణ (44) నివాసంతో పాటు ఆయనకు సంబంధి ంచిన పలు ప్రాంతాల్లో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు గురువారం ఏకకాలంలో సోదా లు నిర్వహించారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న సత్యనారాయణపై **మిగతా2లో**

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బలం

తెలంగాణలో క్యాబినెట్ విస్తరణ ఉంటుందా.. లేదా..?

సమయం తక్కువ.. సవాళ్లు ఎక్కువ

ప్రస్తుత రాజకీయ పరిస్థితులను గమనిస్తే, మంత్రివర్గ విస్తరణ అనేది కాంగ్రెస్ అధిష్ఠానానికి కత్తిమీద సాములా మారింది. గత మూడేళ్లుగా మంత్రి పదవుల కోసం ఆశగా ఎదురుచూస్తున్న సీనియర్ ఎమ్మెల్యేలు, సామాజిక సమీకరణాల పేరుతో బెర్తులు ఆశిస్తున్న నేతలు ఇప్పుడు తీవ్ర అసహనంతో ఉన్నారు. మిగిలిన ఈ రెండేళ్ల కాలానికైనా మంత్రి పదవి దక్కుతుందా అన్న ఆశతో కొందరు ఎదురుచూస్తుంటే, ఇప్పటికిప్పుడు విస్తరణ జరిగితే పదవి దక్కని వారి నుంచి వచ్చే అసంతృప్తిని తట్టుకోవడం ఎలా అన్న మీమాంసలో అధిష్ఠానం ఉంది. కొత్తగా మంత్రులుగా బాధ్యతలు చేపట్టే వారికి శాఖలపై పూర్తి అవగాహన తెచ్చుకుని, క్షేత్రస్థాయిలో ఫలితాలు చూపించడానికి కనీసం ఆరు నెలల సమయం పడుతుంది. ఆ తర్వాత వెంటనే ఎన్నికల వాతావరణం మొదలవుతుంది. ఇంత తక్కువ సమయంలో కొత్త మంత్రులు పాలనపై ఎంతవరకు ప్రభావం చూపగలరన్న ప్రశ్న కూడా చర్చనీయాంశంగా మారింది.

విస్తరణ ఎందుకు అనివార్యమవుతోంది?

ఒకవైపు సమయం తక్కువగా ఉందన్న వాదన వినిపిస్తుండగా, మరోవైపు ఎన్నికల ముందు మంత్రివర్గ విస్తరణ తప్పనిసరి అనే అభిప్రాయం కూడా బలంగా ఉంది. ముఖ్యంగా ఉమ్మడి నిజామాబాద్, ఉమ్మడి రంగారెడ్డి వంటి కీలక జిల్లాలకు ఇప్పటివరకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేకపోవడం వచ్చే ఎన్నికల్లో పార్టీకి నష్టం కలిగించే ప్రమాదం ఉంది. అలాగే బీసీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల ఓటు బ్యాంకును కాపాడుకోవాలంటే ఆయా వర్గాలకు మంత్రివర్గంలో తగిన స్థానం కల్పించాల్సిన అవసరం ఉందని పార్టీ వ్యూహకర్తలు భావిస్తున్నారు. ఇప్పటికే కొందరు మంత్రుల పనితీరుపై అధిష్ఠానం వద్ద నివేదికలు ఉన్నట్లు సమాచారం. కొండా సురేఖ రాజీనామా తర్వాత ఖాళీ అయిన స్థానంతో పాటు, మిగిలిన బెర్తులను భర్తీ చేయడం ద్వారా ప్రభుత్వం, పార్టీ మధ్య సమన్వయాన్ని పెంచాలని నాయకత్వం యోచిస్తోంది.

జరిగితే పూర్తిస్థాయి ప్రక్షాళన.. లేదంటే యథాతథం!

రాజకీయ విశ్లేషకుల అంచనా ప్రకారం, ఇకపై జరిగేది కేవలం రెండు మూడు ఖాళీల భర్తీ మాత్రమే కాకపోవచ్చు. ఒకవేళ అధిష్ఠానం క్యాబినెట్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇస్తే, అది వచ్చే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని చేసే 'ఎలక్షన్ క్యాబినెట్'గా ఉండే అవకాశం ఉంది. అంటే పనితీరు సరిగా లేని మంత్రులను పక్కన పెట్టడం, కీలక శాఖల్లో మార్పులు చేయడం, ప్రాంతీయ సమతుల్యతను సరిదిద్దడం వంటి పెద్ద నిర్ణయాలు ఉండే అవకాశం ఉంది. ఒకవేళ రాబోయే కొద్ది నెలల్లోనూ విస్తరణపై అధిష్ఠానం నిర్ణయం తీసుకోకపోతే, ఇక ఈ ఐదేళ్ల కాలంలో క్యాబినెట్ విస్తరణ ఉండకపోవచ్చనే సంకేతాలు స్పష్టమవుతున్నాయి. ఎందుకంటే ఎన్నికలకు ఏడాది ముందు మంత్రులను మార్చడం వల్ల పరిపాలనలో స్తబ్దత ఏర్పడటమే కాకుండా, పార్టీలో అంతర్గత కుమ్ములాటలు బయటపడే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.

అధిష్ఠానం ముందున్న అసలు పరీక్ష

మూడేళ్లు గడిచిపోయిన తర్వాత ఇప్పుడు క్యాబినెట్ విస్తరణ అనేది కేవలం పదవుల భర్తీ కాదు; అది కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు ఎన్నికల వ్యూహానికి తొలి అడుగు. ఆశావహులను బుజ్జగించి, సామాజిక వర్గాలను సంతృప్తి పరిచి, వచ్చే ఎన్నికల్లో తిరిగి అధికారాన్ని నిలబెట్టుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అధిష్ఠానం ఎలాంటి సాహసోపేతమైన అడుగులు వేస్తారన్నది ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో అత్యంత ఆసక్తికరంగా మారింది. రాబోయే కొద్ది నెలల్లోనే ఈ సస్పెన్స్‌కు తెరపడే అవకాశం ఉంది...

అండాల దందాలో కీలక మలుపు..

హైదరాబాద్‌లో సంచలనం సృష్టించిన అండాల అక్రమ సేకరణ కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసులో అరెస్టయిన ఎనిమిది మంది నిందితులను పోలీసులు తమ కస్టడీలోకి తీసుకున్నారు. నిందితులను మరింత లోతుగా విచారించాల్సిన అవసరం ఉందని పోలీసులు కోర్టును ఆశ్రయించగా న్యాయస్థానం ఐదు రోజుల పోలీస్ కస్టడీకి అనుమతి ఇచ్చింది. దీంతో ఈ నెల 15వ తేదీ వరకు నిందితుల విచారణ కొనసాగనుంది. ఈ దందా వెనుక భారీ అంతర్రాష్ట్ర నెట్‌వర్క్ ఉన్నట్లు దర్యాప్తు వర్గాల ద్వారా తెలుస్తోంది.

చట్టానికి తూట్లు పొడుస్తూ నకిలీ ఆధార్ కార్డుల తయారీ

భారతదేశంలో అండదానాన్ని ఒక మహిళ జీవితకాలంలో కేవలం ఒకసారికే పరిమితం చేస్తూ సహాయక పునరుత్పత్తి సాంకేతిక పరిజ్ఞాన నియంత్రణ చట్టం 2021 అమలులో ఉంది. ఈ నిబంధనల నుంచి తప్పించుకుని ఒకే మహిళ నుంచి పదేపదే అండాలను సేకరించేందుకు నిందితులు పక్కా పథకం వేశారు. ఇందుకోసం నకిలీ ఆధార్ కార్డులను సృష్టించడంతో పాటు అంగీకార పత్రాలు, అఫిడవిట్లు, వైద్య చరిత్రకు సంబంధించిన రికార్డులను కూడా ఫోర్జరీ చేసినట్లు పోలీసులు గుర్తించారు. చట్టపరమైన నిబంధనలను అతిక్రమిస్తూ అమాయక మహిళల ఆరోగ్యంతో చెలగాటమాడుతూ ఈ అక్రమ దందాను నడిపినట్లు దర్యాప్తులో వెల్లడైంది.

ఆర్థిక లావాదేవీలు, ఏజెంట్ల కమిషన్లపై పోలీసుల నజర్

పోలీస్ కస్టడీలో భాగంగా నిందితుల బ్యాంకు ఖాతాలు, నగదు బదిలీలు, ఇతర ఆర్థిక లావాదేవీలపై అధికారులు ప్రధానంగా దృష్టి సారించారు. అండదానం చేసిన మహిళలకు ఎంత మొత్తం చెల్లించారు, మధ్యవర్తులు మరియు ఏజెంట్లకు ఎంత కమిషన్ ముట్టింది, ఈ దందా ద్వారా ముఠా సభ్యులు ఎంతమేర అక్రమంగా ఆర్జించారు అనే కోణంలో ఆరా తీస్తున్నారు. ఇప్పటివరకు మొత్తం ఎన్ని అండదాన ప్రక్రియలు జరిగాయి, వాటికి సంబంధించిన నకిలీ ఎక్కడ తయారు చేశారు అనే వివరాలను రాబట్టేందుకు పోలీసులు నిందితులను ప్రశ్నిస్తున్నారు.

అంతర్రాష్ట్ర నెట్‌వర్క్.. 43 మంది మహిళల రక్షణ

ఈ కేసు దర్యాప్తు పరిధి ఇప్పుడు మరింత విస్తరించింది. బేగంపేట కేసుతో సంబంధం ఉన్న మరో 31 మంది మహిళలను మల్కాజిగిరి పోలీసులు గుర్తించడంతో ఈ ముఠా కార్యకలాపాల విస్తృతి బయటపడింది. పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి ఆర్థిక అవసరాలు ఉన్న మహిళలను ఏజెంట్ల ద్వారా నియమించుకుని హైదరాబాద్‌కు తరలించినట్లు ప్రాథమిక సమాచారం. నగరంలోని వివిధ ప్రాంతాల్లో వారికి రహస్యంగా ఆశ్రయం కల్పించి పలు సంతాన సాఫల్య కేంద్రాలకు తరలించి అండాల సేకరణ ప్రక్రియలు నిర్వహించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంలో ఇప్పటివరకు మొత్తం 43 మంది మహిళలను పోలీసులు

తదుపరి పరిణామాలపై ఉత్కంఠ

ఈ నెల 15న పోలీస్ కస్టడీ ముగిసే నాటికి ఈ అక్రమ దందా వెనుక ఉన్న అసలు సూత్రధారులు ఎవరు అనేది తేలనుంది. నిందితులకు సహకరించిన సంతాన సాఫల్య కేంద్రాలు, వైద్య సిబ్బంది పాత్రపై కూడా స్పష్టత వచ్చే అవకాశం ఉందని పోలీసు వర్గాలు భావిస్తున్నాయి. దర్యాప్తులో వెలుగుచూసే మరిన్ని సంచలన విషయాల ఆధారంగా తదుపరి అరెస్టులు ఉండే అవకాశం ఉంది.

రాష్ట్రంలో భారీగా ఐపీఎస్ అధికారుల బదిలీలు..

పౌరసరఫరాల శాఖ కమిషనర్‌గా నాగిరెడ్డిని నియమించింది. ఇప్పటివరకు ఆ శాఖకు కమిషనర్‌గా ఉన్న స్టీఫెన్ రవీంద్రకు ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్‌గా బాధ్యతలు అప్పగించింది. మహిళా భద్రత, షీ టీమ్స్ డీజీగా సౌమ్య మిశ్రాకు బాధ్యతలు అప్పగించింది. స్వాతి లక్రాను జైళ్లశాఖ డీజీగా బదిలీ చేసింది. ఏసీబీ డైరెక్టర్ జనరల్ బాధ్యతలు చారు సిన్హాకు కేటాయించింది. గ్రేహౌండ్స్, ఆక్టోపస్ డీజీపీగా విక్రమ్ సింగ్ మాన్, సంజయ్ కుమార్ జైన్‌కు ట్రైనింగ్ అదనపు బాధ్యతలు అప్పగించింది. తెలంగాణ ఆర్టీసీ ఎండీగా అనిల్ కుమార్, లా అండ్ ఆర్డర్ అదనపు డీజీపీగా అకున్ సబర్వాల్‌ను నియమించింది. ఏసీబీ డైరెక్టర్‌గా చంద్రశేఖర్ రెడ్డి, మల్టీ జోన్-1 ఐజీపీగా కార్తికేయ, రైల్వే ఐజీపీగా రమేష్ నాయుడు, టీజీ-టీమార్స్‌లో జాయింట్ డైరెక్టర్‌గా జోయల్ డేవిస్‌కు బాధ్యతలు అప్పగించింది. జోన్-7 డీఐజీగా చందన దీప్తి, ఇంటెలిజెన్స్ డీఐజీగా భాస్కరన్, జోన్-2 డీఐజీగా నారాయణ నాయక్, డీఐజీ కోఆర్డినేషన్‌గా ఎల్.ఎస్.చౌహాన్, టీజీ-టీమార్స్ డిప్యూటీ డైరెక్టర్‌గా శ్రీ బాలాదేవి, హైదరాబాద్ సిటీ డీసీపీగా అరవిందబాబును ప్రభుత్వం నియమించింది.

సంక్షిప్తంగా హైదరాబాద్ సీపీగా - మహేశ్ భగవత్, ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్ డీజీగా - సజ్జనార్, ఎస్పీఎఫ్ డీజీగా - సజ్జనార్‌కు అదనపు బాధ్యతలు, ఆర్టీసీ వైస్‌చైర్మన్, ఎండీ - అనిల్ కుమార్, జైళ్ల శాఖ డీజీగా - స్వాతి లక్రా, ఉమెన్ సేఫ్టీ వింగ్ డీజీగా - సౌమ్య మిశ్రా, పౌరసరఫరాల కమిషనర్‌గా - నాగిరెడ్డి, ఏసీబీ డీజీగా - చారు సిన్హా, ట్రైనింగ్ అదనపు డీజీపీగా - సంజయ్ కుమార్ జైన్, గ్రేహౌండ్స్, ఆక్టోపస్ డీజీపీగా - విక్రమ్ సింగ్ మాన్, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, రోడ్, రైల్ సేఫ్టీ బ్యూరో డైరెక్టర్‌గా - స్టీఫెన్ రవీంద్ర, అదనపు డీజీపీ (లా అండ్ ఆర్డర్)గా - అకున్ సబర్వాల్, ఏసీబీ డైరెక్టర్‌గా - ఎస్.చంద్రశేఖర్ రెడ్డి, మల్టీజోన్-1 ఐజీపీగా - కార్తికేయ, రైల్వేస్ ఐజీపీగా - కె.రమేశ్ నాయుడు, టీజీ-టీమార్స్‌లో జాయింట్ డైరెక్టర్ (రోడ్ సేఫ్టీ)గా - జోయల్ డేవిస్, జోన్-7 డీఐజీగా - జి.చందనదీప్తి, ఆర్.భాస్కరన్‌కు - డీఐజీ ఇంటెలిజెన్స్ అదనపు బాధ్యతలు, జోన్-2 డీఐజీగా - కె.నారాయణ నాయక్, డీఐజీ కోఆర్డినేషన్, జోన్-6 డీఐజీగా - ఎల్.ఎస్.చౌహాన్, టీజీ-టీమార్స్ డిప్యూటీ డైరెక్టర్ (అడ్మిన్)గా - శ్రీ బాలాదేవి, హైదరాబాద్ సిటీ డీసీపీగా - వి.అరవిందబాబు..

ఐదు నగరాల్లో ఇందిరమ్మ టవర్లకు శ్రీకారం.. 2,400 ఫ్లాట్ల నిర్మాణానికి దరఖాస్తుల ఆహ్వానం

తెలంగాణలోని మరో ఐదు జిల్లాల్లో ఇందిరమ్మ టవర్ల కోసం. ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. అర్హులైనవారు మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని హౌసింగ్ బోర్డు తెలిపింది. హైదరాబాద్ తరహాలో ఇందిరమ్మ టవర్లు నిర్మించనున్న 5 నగరాల్లో ప్రజల నుంచి ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. నిజామాబాద్, నల్గొండ, మహబూబ్‌నగర్, వరంగల్, హనుమకొండలో నివసిస్తున్న అల్పాదాయ కుటుంబాలు డిసెంబర్ 5 వరకు మీసేవ ద్వారా రూ.10 వేల డిపాజిట్ చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని హౌసింగ్ బోర్డు ప్రకటించింది. హైదరాబాద్ క్యూర్ పరిధిలో నిర్మిస్తున్న ఇందిరమ్మ టవర్లను మరో 5 జిల్లాలకు విస్తరిస్తున్న ప్రభుత్వం, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ప్రారంభించింది. నిజామాబాద్, నల్గొండ, మహబూబ్‌నగర్, వరంగల్, హనుమకొండలో డిమాండ్ సర్వే చేపట్టిన హౌసింగ్ బోర్డు, అల్పాదాయ కుటుంబాల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. హౌసింగ్ బోర్డు భూముల్లో రూ.204 కోట్లతో 2,400 ఎల్ఐజీ ఫ్లాట్లను ప్రభుత్వం నిర్మించనుంది.

డిసెంబర్ 5 వరకు మీసేవ ద్వారా దరఖాస్తు

మొదటి విడతలో ఒక్కో జిల్లాలో జీ ప్లస్ 5 టవర్లలో 480 ఫ్లాట్లు నిర్మిస్తారు. ఒక్కో ఫ్లాటుకు రూ.8.5 లక్షల నిర్మాణ వ్యయం కానుంది. అందులో రూ.5 లక్షలు ఇందిరమ్మ పథకం కింద ప్రభుత్వం ఇవ్వనుండగా, మిగతా రూ.3.5 లక్షలను లబ్ధిదారులు 4 విడతల్లో చెల్లించాలి. వార్షికాదాయం రూ.6 లక్షలలోపు ఉండి ఆ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇళ్లులేని స్థానికులే ఇందుకు అర్హులు. రూ.100 ఫీజు, రూ.10 వేల డిపాజిట్ చెల్లించి మీసేవ ద్వారా డిసెంబర్ 5 వరకు దరఖాస్తు చేసుకోవాలని హౌసింగ్ బోర్డు తెలిపింది.

లబ్ధిదారులను ఇలా ఎంపిక చేస్తారు

దరఖాస్తులను హౌసింగ్ బోర్డు రూపొందించిన 360 డిగ్రీల ప్రత్యేక యాప్ ద్వారా పరిశీలిస్తారు. మున్సిపాలిటీ, ట్రాన్స్‌కో తదితర శాఖల రికార్డుల ఆధారంగా ఆ కార్పొరేషన్ పరిధిలో ఇళ్లు లేదా స్థలం ఉందా, స్థానికులేనా వంటి అంశాలను గుర్తిస్తారు. ఆ తర్వాత అర్హులను లాటరీ ద్వారా లబ్ధిదారులుగా ఎంపిక చేస్తారు. ఎంపికైన లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి క్షేత్రస్థాయి పరిశీలన చేస్తారు. అందులో అర్హులుగా తేలితే ఫ్లాటు కేటాయింపు పత్రాలు ఇస్తారు. మొదటి విడతలో డిపాజిట్ సొమ్ము రూ.10,000 పోగా మరో రూ.90,000 చెల్లించాలి. ఆర్సీసీ నిర్మాణం పూర్తయ్యాక మరో రూ.లక్ష, నిర్మాణం పూర్తయ్యే దశలో ఇంకో రూ.లక్ష చెల్లించి మిగతా సొమ్మును ఫ్లాటు అప్పగించేటప్పుడు చెల్లించాలి. డిసెంబర్ 9న ఇందిరమ్మ టవర్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి, ఏడాదిలోగా పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రంలోని మరో 4 కార్పొరేషన్లలోనూ ఇందిరమ్మ టవర్లు.. త్వరలోనే నోటిఫికేషన్...

నిషేధిత జాబితా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా సర్కారు అడుగులు..

ఆ దిశగా సర్కారు తీసుకున్న నిర్ణయాలను వేగవంతంగా, క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఫలితంగా దరఖాస్తుదారులకు ఉపశమనం కల్పిస్తున్నట్లు వివరించారు. 22ఏ సమస్యల పరిష్కారానికి ఇటీవల కాలంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు క్షేత్రస్థాయిలో అమలు, పరిష్కారంలో ఎదురవుతున్న సమస్యలు తదితర అంశాలపై సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల కలెక్టర్లు, రిజిస్ట్రార్లతో మంత్రి పొంగులేటి చర్చించారు. 22ఏ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర శాసనసభలో ఇచ్చిన హామీలకు అనుగుణంగా కీలక చర్యలు తీసుకున్నట్లు మంత్రి వివరించారు. జీవో 118, జీవో 76లకు సంబంధించి మెమోలు జారీచేసినట్లు తెలిపారు. 22ఏ నిషేధిత జాబితాలో ఉన్నప్పటికీ జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, డీటీసీపీ, మున్సిపల్ అనుమతులు కలిగిన ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు అనుమతులు ఇచ్చినట్లు పేర్కొన్నారు. యూఎల్‌సీ దరఖాస్తుల పరిష్కారం, నాలా ప్రక్రియ పూర్తికాని పట్టా భూముల సమస్యల పరిష్కారం, జీవో 59 అమలు తదితర అంశాలకు సంబంధించి ప్రభుత్వం స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ మేరకు ఇప్పటిదాకా వచ్చిన దరఖాస్తులన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని, ఏ ఒక్క అర్జీ కూడా పెండింగ్‌లో ఉండటానికి వీల్లేదని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను పకడ్బందీగా అమలు చేయాల్సిన బాధ్యత కలెక్టర్లదేనని మంత్రి స్పష్టం చేశారు. 22ఏ భూ సమస్యల పరిష్కారంపై ప్రతివారం జిల్లా స్థాయి అధికారులు సమీక్షించాలని మంత్రి పొంగులేటి సూచించారు. ఒకవేళ జిల్లా స్థాయిలో పరిష్కరించడానికి వీలుకాని దరఖాస్తులను ఉన్నతస్థాయి కమిటీకి సిఫార్సు చేయాలన్నారు. అలాగే అర్బన్ ల్యాండ్ సీలింగ్ (యూఎల్‌సీ) భూములకు సంబంధించి వివిధ కోర్టుల తుది తీర్పులు, ప్రభుత్వం తరఫున స్పెషల్ లీవ్ పిటిషన్ల దాఖలుతోపాటు ఇతర అంశాలపై వారం రోజుల్లోగా ఉన్నతస్థాయి కమిటీ సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. దీనిపై సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించి రెగ్యులరైజేషన్‌పై తగిన నిర్ణయం తీసుకోనున్నట్లు మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

నిలిచిన యూఎల్‌సీ రిజిస్ట్రేషన్లు

యూఎల్‌సీ, అసైన్డ్ భూములు, వక్ఫ్ ఆస్తులు, భూదాన్, దేవదాయ తదితర భూములుగా ప్రైవేట్ భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడానికి, తెలంగాణ ప్రభుత్వం సెప్టెంబర్ 24న ప్రత్యేక మెమోరాండం 47934ను జారీ చేసింది. కానీ కొత్తగా యూఎల్‌సీ పరిధిలో ఉన్నట్లు గుర్తించిన ఆస్తుల రిజిస్ట్రేషన్లు ప్రస్తుతం ఆగిపోతున్నాయి. వివిధ మార్గాల ద్వారా ప్రభుత్వం నుంచి కొనుగోలు చేసిన ఆస్తులు, వేలం తర్వాత లేఅవుట్‌లుగా మారినవి, హెచ్ఎండీఏ లేఅవుట్‌లు చేసి అమ్మిన ప్లాట్లు, పలు ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా క్రమబద్ధీకరణ అయిన స్థలాలు అలాగే ఒకే సర్వే నంబరుతో ప్రభుత్వ, ప్రైవేట్ భూములు రెండూ ఉన్న వాటిని 22ఏ నుంచి తొలగించకపోవడంతో ఆయా భూముల యజమానులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు...

సిద్దిపేటలో నవంబర్ 19న సీఎం రేవంత్ రెడ్డి భారీ సభ

కొడంగల్ ప్రాంతంలో నిర్వహించిన రైతు సభ విజయవంతంగా ముగిసిన కొద్ది రోజుల వ్యవధిలోనే ప్రభుత్వం ఈ భారీ సభకు శ్రీకారం చుట్టడం విశేషం. ఈ ప్రతిష్టాత్మక వేదిక నుంచే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అర్హులైన పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో రూపొందించిన ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని ముఖ్యమంత్రి అధికారికంగా ప్రారంభించనున్నా రు. దీనితో పాటు పండుగ వాతావరణంలో మహిళలకు ప్రత్యేకంగా రూపొ ందించిన చిలకపచ్చ రంగు ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియను కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రారంభించనున్నారు. శాసనసభ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు పురోగతిని, ప్రభుత్వ సంక్షేమ పథకాల తీరుతెన్నులను సీఎం స్వయంగా ప్రజలకు వివరించనున్నారు. దీం తో ఈ సమగ్ర బహిరంగ సభకు రాష్ట్ర రాజకీయాల్లో అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది. సభను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ శ్రేణులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నాయి. సిద్దిపేట నియోజకవర్గంతో పాటు సమీపంలోని దుబ్బాక, గజ్వేల్, హుస్నాబాద్, మానకొండూర్ మరియు సిరిసిల్ల నియో జకవర్గాల నుంచి ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మరియు పౌరులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సభ ద్వారా అమల్లోకి వచ్చే నూతన పథకాలు పేద కుటుంబాలకు, మహిళలకు అందించే లబ్ధిపై ప్రస్తుతం అందరి దృష్టి నిలిచింది...

ఇరిగేషన్ డీఈఈ ఆస్తులపై ఏసీబీ కొరడా..

నాగర్‌కర్నూల్ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న సత్యనారాయణపై ఆదాయానికి మించి ఆస్తుల కేసు నమోదు కావడంతో పది ఏసీబీ బృందాలు రంగంలోకి దిగాయి. హైదరాబాద్‌లోని బైరామల్‌గూడ, మాధవరం సెరెనిటీ గేటెడ్ కమ్యూనిటీలో ఉన్న ఆయన నివాసంతో పాటు మొత్తం పది ప్రాంతాల్లో అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ సోదాలలో ఇప్పటివరకు సుమారు రూ.7 కోట్ల విలువైన అక్రమ ఆస్తులను గుర్తించినట్లు ఏసీబీ డీఎస్పీ చలపతి వెల్లడించారు. అధికారుల తనిఖీల్లో 25 ఎకరాల భూమికి సంబంధించిన ఆస్తి పత్రాలు, 50 తులాల బంగారం ఆభరణాలు, వివిధ ప్రాంతాల్లో నాలుగు ఇళ్లకు సంబంధించిన వివరాలు వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం గుర్తించిన అక్రమ ఆస్తుల విలువ సుమారు రూ.7 కోట్లు కాగా, బహిరంగ మార్కెట్లో వీటి విలువ దాదాపు రూ.100 కోట్ల వరకు ఉండవచ్చని డీఎస్పీ చలపతి అభిప్రాయపడ్డారు. ఇంకా తొమ్మిది ప్రాంతాల్లో తనిఖీలు కొనసాగుతున్నాయని, సోదాలు పూర్తయిన అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఏసీబీ అధికారులు తెలిపారు...

వాతావరణ మార్పులతో అప్రమత్తత అవసరం..

తెలంగాణ రాష్ట్రంలో మధ్యాహ్నం ఎండలు, రాత్రిపూట చలి ఉంటోంది. ఈ వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో చిన్నారులు, వృద్ధులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. గత కొన్ని రోజులుగా వాతావరణంలో చాలా మార్పులు చోటుచేసుకుంటున్నాయి. పగలు ఎండగా, రాత్రిపూట చల్లగా ఉంటోంది. ఈ విభిన్న వాతావరణ పరిస్థితుల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో పిల్లలు, వృద్ధులు జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి గుండెపోటు, పక్షవాతం వచ్చే ప్రమాదం ఉందని వైద్యులు తెలిపారు. చిన్న పిల్లలు, వృద్ధులు తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటున్నారు. గాలిలోని వైరస్‌లు, బ్యాక్టీరియాల ద్వారా న్యుమోనియా వ్యాపిస్తుంది. ఈ వ్యాధి లక్షణాలలో జ్వరం, జలుబు, దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, పక్కటెముకలు పైకి లేవడం, నీరసం వంటివి ఉంటాయి. సిగరెట్ తాగేవారు, మద్యపానం చేసేవారు, మధుమేహులు, క్షయ రోగులకు ఈ వ్యాధి సులభంగా సోకుతుంది. పరీక్ష చేయించుకుని, డాక్టర్ సూచనల మేరకు మందులు తీసుకోవడం ఉత్తమం. శీతాకాలంలో చర్మ సమస్యలు ఇబ్బందికరంగా ఉంటాయి. దురద ఎక్కువగా ఉంటుంది. చర్మంపై దద్దుర్లు వస్తాయి. చర్మం పొడిబారుతుంది. పెదాలు పొడిబారతాయి. పగుళ్లు ఏర్పడతాయి. చర్మవ్యాధి నిపుణుల సలహా మేరకు నాణ్యమైన ఆయింట్‌మెంట్‌లను ఉపయోగించాలి. కొబ్బరి నూనె రాసుకోవడం మంచిది.

వృద్ధులు తీసుకోవలసిన జాగ్రత్తలు

బీపీ, షుగర్, ఆస్తమా ఉన్న వృద్ధులు చలిలో జాగ్రత్తగా ఉండాలి. చేతులు, చెవులు, మెడను కప్పుకోవాలి. వ్యాయామంతో పాటు నడవడం ముఖ్యం. సరైన ఆహారం, తాజా పండ్లు తీసుకోవాలి. చల్లని పానీయాలు, మద్యం మానుకోవాలి. వృద్ధులు ఆరోగ్యపరమైన సమస్యలు వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి. మోకాళ్ల నొప్పి వంటి ఇబ్బందులు వచ్చినపుడు నివారణకు ఎక్కువగా జిగురు పదార్థాలు తీసుకోవాలి. శరీరానికి తగినంతగా మంచి నీరు తీసుకోవాలి. పండ్ల రసాలు ఎక్కువగా తాగాలి. వృద్ధులు ఉండే గదులు చల్లబడకుండా కిటికీలు మూసి ఉంచాలి.

చిన్న పిల్లల జాగ్రత్త కోసం

పుట్టినప్పటి నుంచి 15 సంవత్సరాల వయస్సు వరకు ఉన్న పిల్లలకు వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఉదయం లేవగానే గోరువెచ్చని నీటిలో తేనె, నిమ్మరసం కలిపి తీసుకుంటే శరీరానికి చాలా మంచిది. రోగ నిరోధక శక్తి పెంచే, సి విటమిన్ ఉండే ఉసిరి, నిమ్మ, ప్రొటీన్ కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవాలి. గొంతు నొప్పిగా ఉంటే గోరువెచ్చని నీటిలో కొద్దిగా ఉప్పు వేసుకుని పుక్కిలించాలి. తరచుగా జలుబు, దగ్గు, జ్వరాలు వస్తుంటాయి. స్వెటర్లు, మంకీ క్యాప్‌లు వాడాలి. అప్పుడే వండిన, వేడిగా ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవాలి. త్వరగా జీర్ణమయ్యే బార్లీ, రాగిని ఇవ్వాలి. చల్లని పదార్థాలను అస్సలు తినకూడదు. వారానికి రెండుసార్లు టమోటా, ఆకుకూరలను వండి ఇవ్వాలి. పచ్చి బియ్యం, పచ్చి బఠానీలు, ఎండుద్రాక్ష, దోసకాయ, క్యారెట్, బంగాళదుంప, గుడ్లు, పెరుగు ఇవ్వాలి. మసాలాలు ఎక్కువగా ఉన్న, జంక్‌ఫుడ్‌కు వీలైనంత మేరకు దూరంగా ఉండాలి....

కల్లుగీత కార్మికుల కుటుంబాల పై కాంగ్రెస్ ప్రభుత్వం దాడులు ఆపాలి

-టీజీ రాష్ట్ర గీత పని వాళ్ళ సంఘం కార్యదర్శి అంబాటి విఠల్ గౌడ్

కోటగిరి తెలంగాణ పత్రిక నవంబర్ 12.



కోటగిరి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గీతా పనివార్ల సంఘం ఆధ్వర్యంలో కోటగిరి సహకార సంఘం ఈత వనంలో గీత పనివార్ల సంఘం సభ్యత్వం నమోదు కార్యక్రమం చేపట్టరు .నేటి నుండి గ్రామ గ్రామాలలో ఈత వనంలోకి వెళ్లి కల్లుగీత కార్మికుల నుండి సభ్యత్వం కార్యక్రమం చేపడతామని తెలంగాణ రాష్ట్ర గీతా పనివాళ్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఏ. విఠల్ గౌడ్ పిలుపునిచ్చారు. కల్లుగీత కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేసే ఏకైక సంఘం గీతా పని వారుల సంఘం అని అన్నారు. కామ్రేడ్ ధర్మ బిక్షం స్థాపించిన సంఘం వారి ఆశల మేరకు సంఘం కొనసాగుతుందనన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు గీత కార్మికుల కుటుంబాల పై కక్ష సాధింపులు చేస్తుందని కల్తీ పేరట కళ్ళును రద్దు చేసే కుట్ర పన్నుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కళ్ళు దుకాణాలపై దాడులు కొనసాగుతున్నాయని, ప్రభుత్వం మద్యం అమ్మకాల కోసం గీత కార్మికుల కుటుంబాలను రోడ్డు పాలు చేస్తుందని మండి పడ్డారు. నార్కో టెక్ ఈగల్ టీం అని గీత కార్మికులకు భయాందోళన గురి చేస్తున్నారని, అక్రమ కేసులు చేస్తూ జైలు పాలు చేస్తున్నారని గ్రామ గ్రామాలలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు కొనసాగిస్తు యువత మద్యం తాగి బానిసలు అవుతుంటే ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. ఇప్పటికైనా కల్లుగీత కార్మికుల కుటుంబాలపై కక్ష సాధింపులు ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు.గీత వృత్తి పైన రాష్ట్రంలో పది లక్షల 10 లక్షల కుటుంబాలు ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నాయన్నారు .గౌడ కులస్తులు ఐక్యమై ఉద్యమించి ప్రభుత్వాన్ని గద్దె దించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోటగిరి టిసిఎస్ అధ్యక్షులు డి. శంకర్ గౌడ్ ఆర్. రమేష్ గౌడ్ డి. నారా గౌడ్ డి. రామాగౌడ్ కల్లుగీత కార్మికులు పి. రాజా గౌడ్ ఎం. ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని , రోడ్డు ప్రమాదంలో గాయపడిన కుటుంబాలకు కోనేరు ట్రస్ట్ ఆర్థిక చేయూత

-నిజామాబాద్ జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు మార్కెలి ప్రకాష్ పటేల్

పోతంగల్ తెలంగాణ పత్రిక నవంబర్ 12.



పోతంగల్ మండలంలోని దోమలేడిగీ గ్రామంలో సుద్దేవార్ సురేష్ అనే వ్యక్తి ఇటీవల ఆర్థిక ఇబ్బందులతో మృతి చెందాడు. స్థానిక బిజెపి నాయకులు బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ కోనేరు ట్రస్ట్ వ్యవస్థాపకులు శశాంక్ కు సమాచారం అందించగా వారి కుటుంబాన్ని బిజెపి నాయకులు పరామర్శించి, నిజామాబాద్ జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షుడు మార్కెలి ప్రకాష్ పటేల్ తో పాటు స్థానిక బిజెపి నాయకులు కలిసి 5000 రూపాయలు ఆయన కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.రోడ్డు ప్రమాదంలో గాయపడిన సుద్దేవర్ సురేష్ కుటుంబానికి కోనేరు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం 5000 రూపాయలు అందజేశారు. కుటుంబ పెద్దను కోల్పోయి కష్టాల్లో ఉన్న బాధిత కుటుంబానికి, రోడ్డు ప్రమాదంలో గాయపడిన కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ట్రస్ట్ ప్రతినిధులు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు మార్కెలి ప్రకాష్ పటేల్ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న పేద కుటుంబాలను ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. బాధిత కుటుంబాలకు అండగా నిలిచి, వారికి ఆర్థిక భరోసా కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. సమాజ సేవలో భాగంగా నిరుపేదలకు, ఆపదలో ఉన్నవారికి కోనేరు ట్రస్ట్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం అందించిన కోనేరు ట్రస్ట్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతంగల్ మండల కిషన్ మోర్చా అధ్యక్షులు శ్రీనివాస్ పటేల్ (ఓమన్న పటేల్) బిజెపి రుద్రూర్ మండల అధ్యక్షులు ఆలపాటి హరికృష్ణ భూత్ అధ్యక్షులు కమ్మరి శ్రీకాంత్ సాయికుమార్ మేత్రి గంగారం సాయిలు అరుణ్ వెంకటేష్ గ్రామ పెద్దలు బిజెపి యువకులు తదితరులు పాల్గొన్నారు.

భూముల రీ సర్వేకు రైతులు పూర్తిస్థాయిలో సహకరించాలి



-సర్వే సమయంలో రైతులు అందుబాటులో ఉండి భూముల హద్దులను సరిచూసుకోవాలి

-చామనపల్లి ముంపు గ్రామ తరలింపు ప్రక్రియను మూడు నెలల్లో పూర్తి చేయాలి

-అర్హులైన ప్రతి కుటుంబానికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అందేలా చర్యలు తీసుకోవాలి

-భూముల రీ సర్వే, చామనపల్లి సోషల్ ఎకనామిక్ సర్వే, పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ

-ధర్మారం, జూలపల్లి మండలాలలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 12 (తెలంగాణ పత్రిక)



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ సర్వే కార్యక్రమానికి రైతులందరూ పూర్తిస్థాయిలో సహకరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కోరారు. సర్వే సమయంలో రైతులు తప్పనిసరిగా అందుబాటులో ఉండి తమ భూముల హద్దులను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ధర్మారం మండలం లోని శాయంపేట గ్రామంలో జరుగుతున్న భూముల రీ సర్వే ను,చామనపల్లి గ్రామంలో జరుగుతున్న (ఎస్. ఈ. ఎస్) సోషల్ ఎకనామిక్ సర్వే పరిశీలన, జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామంలో జరుగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను, జూలపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆయా ప్రాంతాల్లో జరుగుతున్న పనుల పురోగతిని, సర్వే వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,

భూముల రీ సర్వే చేపట్టే ముందు గ్రామాల్లో రైతులకు ముందస్తుగా సమాచారం అందించడం జరుగుతుందని తెలిపారు. సర్వే పూర్తయిన అనంతరం వివరాలను గ్రామంలో ప్రకటిస్తామని, అభ్యంతరాలు తెలియజేసేందుకు తగిన గడువు కూడా కల్పిస్తామని స్పష్టం చేశారు. కాబట్టి రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సర్వే సమయంలో రైతులు అందుబాటులో లేకపోతే భవిష్యత్తులో జియో కోఆర్డినేట్ల ఆధారంగా జారీ చేసే పట్టాదారు పాస్ పుస్తకాల విషయంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపారు. భూముల రీ సర్వే సజావుగా పూర్తయ్యేందుకు రైతులు తమ వంతు బాధ్యతగా సహకరించాలని కోరారు.ధర్మారం మండలం చామనపల్లి గ్రామంలో జరుగుతున్న సోషల్ ఎకనామిక్ సర్వేను పరిశీలించారు. గ్రామంలోని ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా పకడ్బందీగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి కుటుంబానికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. చామనపల్లి ముంపు గ్రామ తరలింపు ప్రక్రియను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, ఈ ప్రక్రియను మూడు నెలల్లో పూర్తి చేసేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అనంతరం జూలపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను తనిఖీ చేసి ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులకు అల్పాహారం సక్రమంగా అందేలా పర్యవేక్షించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ పర్యటనలో ధర్మారం తహసిల్దార్ శ్రీనివాస్, జూలపల్లి తహసీల్దార్ దత్తు ప్రసాద్,సంబంధిత అధికారులు , పాల్గొన్నారు.

కాలికి గాయమైనా.. ప్రజా సేవలోనే ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



-చేయూత పింఛన్ల పంపిణీకి గాయంతోనే హాజరైన ప్రభుత్వ విప్

వేములవాడ,నవంబర్,12, తెలంగాణ పత్రిక.





కాలికి తీవ్ర గాయమైనా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రజా సేవకే ప్రాధాన్యత ఇచ్చారు.బుధవారం జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం ఇప్పపల్లి వద్ద ఆయన కాలికి గాయమైంది.వేములవాడలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. వారం రోజులు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సైతం చేయూత కార్యక్రమాన్ని రద్దు చేద్దామని చెప్పినా, ఆయన అంగీకరించలేదు.గురువారం వేములవాడ పట్టణంలో నిర్వహించిన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో గాయంతోనే పాల్గొన్నారు. లబ్ధిదారులకు పత్రాలు పంపిణీ చేసి దాదాపు 30 నిమిషాల పాటు ప్రసంగించారు.తన బాధను దిగమింగి పేదల ముఖాల్లో చిరునవ్వు నింపిన ఎమ్మెల్యే తీరుపై పార్టీ శ్రేణులు, అభిమానులు, నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

తలకొండపల్లిలో ఎంపీడీవో ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం

-అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై చర్చ



కల్వకుర్తి నవంబర్ 12 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సీతారామమ్మ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, గ్రామాల్లో ఉన్న సమస్యలపై చర్చించారు. ప్రతి గ్రామంలో పెండింగ్ లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని, ప్రజలకు సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా చూడాలని ఎంపీడీవో అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో మండల అధికారులు, సర్పంచ్ లు, , ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డ పెండ్లికి. 10000 పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించిన మాజీ సింగల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు



కల్వకుర్తి నవంబర్ 12. తెలంగాణ పత్రిక

వెల్దండ మండలం కుప్పగండ్ల గ్రామానికి చెందిన మేఘన వివాహానికి వెల్దండ మాజీ సింగల్ విండో చైర్మన్ బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జూపల్లి భాస్కర్ రావు దృష్టికి కుప్పగండ్ల మాజీ సర్పంచ్ శేఖర్ తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి 10000. పదివేల రూపాయలు శేఖర్ కు ఇవ్వడం జరిగింది గ్రామ మాజీ సర్పంచ్ శేఖర్ మేఘన తల్లిదండ్రులకు అందజేయడం జరిగింది ఆ కుటుంబ సభ్యులు జూపల్లి భాస్కర్ రావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారుఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు నారయ్య యాదవ్ వెంకటయ్య గౌడ్ రాములు రాజు పాండు తదితరులు పాల్గొన్నారు.

బుచ్చిరెడ్డి మృతి పట్ల ఆమనగల్. 5 వార్డు కౌన్సిలర్ పాపిశేటి రామన్న సంతాపం



కల్వకుర్తి నవంబర్.12 తెలంగాణ పత్రిక

ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని విఠాయిపల్లి గ్రామంలో మృతి చెందిన బుచ్చిరెడ్డి పార్థివదేహానికి ప్రముఖ సంఘ సేవకులు, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు కౌన్సిలర్ పాపి శెట్టి రామన్న పూలమాల వేసి ఘనం గా నివాళులర్పించారు. ఈ సందర్భ ంగా బుచ్చిరెడ్డి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ, ఈ కష్ట సమయంలో తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సమాజంలో సేవా కార్యక్రమాలతో పాటు, ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ మానవతా విలువలకు ప్రాధాన్యతనిస్తున్న రామన్న సేవాభావాన్ని పలువురు అభినందించారు.. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి కుమారుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి రామన్నమిత్ర మండలి సభ్యులు నూతనగంటి భాస్క ర్ రాకేష్ తదితరులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక చేయూత



కల్వకుర్తి నవంబర్ 12 తెలంగాణ పత్రిక

వెల్దండ మండలం:- కుప్పగండ్ల గ్రామానికి చెందిన జల్లెల మణెమ్మ, శ్రీనివాస్ దంపతుల కుమార్తె మేఘన వివాహం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలకు అండగా నిలవడం, ఆడబిడ్డల వివాహాలకు తమ వంతు సహకారం అందించడం సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు సహాయ సహకారాలు అందించడం ద్వారా వారి జీవితాల్లో కొంతైనా ఆనందం నింపవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, మాజీ ఎంపీటీసీ నాగులు నాయక్, మాజీ సర్పంచ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

పేదల పాలిట వరం సీఎం రిలీఫ్ ఫండ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



కల్వకుర్తి నవంబర్ 12 తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేని విధంగా పేద మధ్య తరగతి కుటుంబాల ఆరోగ్య రక్షణ కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతోగానో తోడ్పాటునందిస్తుందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు కడ్తాల్ మండలం నర్లకుంట తండాకు చెందిన అంగోత్ తరుణ్ నాయక్ అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్స పొందిన అనంతరం, సీఎంఆర్ఎఫ్ ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు.ఈ క్రమంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.23,500 ఆర్థిక సాయం మంజూరైంది గోలి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో మంజూరైన రూ.23,500 సీఎంఆర్ఎఫ్ చెక్కును గురువారం తరుణ్ నాయక్‌కు అందజేశారు. కార్యక్రమంలో కల్వకుర్తి మండలం దీ=నా పార్టీ అధ్యక్షులు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సింగం విజయ్ గౌడ్,మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్,మాజీ ఎంపీటీసీ నాగులు నాయక్, నాయకులు సుమన్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు...

పేదల పాలిట వరం సీఎం రిలీఫ్ ఫండ్

-రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



కల్వకుర్తి నవంబర్ 12 తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేని విధంగా పేద మధ్య తరగతి కుటుంబాల ఆరోగ్య రక్షణ కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతోగానో తోడ్పాటునందిస్తుందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కల్వకుర్తి మండలంఎల్లికల్ గ్రామానికి చెందిన పభాతి రామస్వామి అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్స పొందిన అనంతరం, సీఎంఆర్ఎఫ్ ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు.ఈ క్రమంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.18,000 ఆర్థిక సాయం మంజూరైంది గోలి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో మంజూరైన రూ.18,000 సీఎంఆర్ఎఫ్ చెక్కును గురువారం రామస్వామి కి అందజేశారు కార్యక్రమంలో కల్వకుర్తి మండలం దీ=నా పార్టీ అధ్యక్షులు సింగం విజయ్ గౌడ్, వెల్దండ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పుట్టారామిరెడ్డి,మాజీ ఎంపీటీసీ లు నాగులు నాయక్,లింగం, రాములు, ఎల్లికల్ సర్పంచ్ కృష్ణ,వార్డు సభ్యులు సునీత ఆనంద్, నరేష్,నాయకులు తలకొండపల్లి దీ=నా పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, రమేష్,ప్రవీణ్,రవి,సుమన్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు...

ప్రభుత్వ మెడికల్ కాలేజీ కి 34 పీజీ సీట్లు : ఆస్పత్రి సూపర్డెంట్ వీరారెడ్డి

కరీంనగర్ జిల్లా నవంబర్ 12 (తెలంగాణ పత్రిక)



కరీంనగర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీకి మొత్తం 9 విభాగాలకు సంబంధించిన 34 పీజీ సీట్లు మంజూరు అయినాయని ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ వీరారెడ్డి ప్రకటించారు ఈ మేరకు తను మాట్లాడుతూ నేషనల్ మెడికల్ కౌన్సిల్ ఉత్తర్వులు జారీ చేసిశీదని దీంతో కరీంనగర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి లో మరింత వైద్య సేవలు మెరుగువడతాయని రోగులకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి వస్తుందని డాక్టర్ వీరారెడ్డి తెలిపారు ఆయా ప్రత్యేక విభాగాలకు మంజూరైన పీజీ సీట్ల వివరాలను వెల్లడించారు.

వేములవాడలో మహా పాదయాత్ర సన్నాహక సమావేశం

వేములవాడ,నవంబర్,12, తెలంగాణ పత్రిక.



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజ కవర్గ కేంద్రంలో బీజేపీ వేములవాడ పట్టణ అ ధ్యక్షులు రాపల్లి శ్రీధర్ ఆ ధ్వర్యంలో మహా పాద యాత్ర విజయవంతం కోసం సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, జిల్లా ఇంచార్జ్ గంగాడి మోహన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రతాప రామకృష్ణ హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.ఈ నెలలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహా పాదయాత్రకు బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు.ఈ నేపథ్యంలో వేములవాడ పట్టణం నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి మహా పాదయాత్రను విజయవంతం చేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా పదాధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ పదాధికారులు, బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారురి.

సైన్స్ ఫెయిర్లు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతకు వేదికలు కావాలి

-జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే

హైదరాబాద్, నవంబర్12(జూబ్లీ హిల్స్, తెలంగాణ పత్రిక):





జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని వెంకటగిరి జ్ఞానక్షేత్ర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఈగల్ ఫోర్స్ యాంటీ డ్రగ్స్ ప్రచార కార్యదర్శి, సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. శ్రీనివాసరావు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ పాఠశాల ప్రిన్సిపల్ కవిత, కరస్పాండెంట్ సంతోష్ లతో కలిసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల యాజమాన్యం ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికి, శాలువా కప్పి జ్ఞాపికతో సత్కరించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్య అనేది కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా, కొత్త ఆలోచనలు, పరిశోధనలు, ఆవిష్కరణల ద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి సైన్స్ ఫెయిర్లు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు స్వయంగా రూపొందించిన వివిధ సైన్స్ ప్రాజెక్టులు, పరికరాలు, నమూనాలను ఆసక్తిగా పరిశీలించి, వాటి పనితీరు, ఉపయోగాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. చిన్న వయసులోనే అద్భుతమైన ఆలోచనలతో ప్రాజెక్టులు రూపొందించిన విద్యార్థులను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించడంతో పాటు వివిధ పాఠశాలల మధ్య అంతర్ పాఠశాల పోటీలు నిర్వహిస్తే విద్యార్థులకు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు, ఇతర విద్యార్థుల ఆలోచనల నుంచి కొత్త విషయాలను నేర్చుకునేందుకు మంచి అవకాశం లభిస్తుందని ఎమ్మెల్యే సూచించారు.

నూతన ఆలయ కార్యవర్గ సభ్యులకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ శుభాకాంక్షలు

బీరుపూర్, నవంబర్ 12 (తెలంగాణ పత్రిక):



బీర్పూర్ మండలం కొల్వాయి గ్రామంలోని శ్రీ కోదండ రామాలయం నూతన కార్యవర్గ సభ్యులు ఆలయ చైర్మన్ గుండ సురేష్ వైస్ చైర్మన్ శ్రీరాముల మురళి అర్చకులు క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కొల్వాయి గ్రామ గౌడ సంఘము పొన్నం లక్ష్మణ్ కార్యవర్గ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఆలయ కార్యవర్గ సభ్యులకు గౌడ సంఘం సభ్యులకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆలయ అభివృద్ధికి ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు నూతన కార్యవర్గం కృషి చేయాలని ఆకాంక్షించారు. జగిత్యాల నియోజకవర్గంలో అన్ని ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయటం జరిగిందని అన్నారు. అటవీ అనుమతుల వల్ల రోల్లవాగు ప్రాజెక్ట్ కొంత అలస్యం అవుతుందని రాష్ట్ర డిల్లీ స్తాయి అటవీ అధికారులను కలిసి వినతి చేయటం జరిగిందని తెలిపారు. రైతుల కోసం రోల్లవాగు గేట్లు ఎత్తి పంటలు ఎండకుండా నీళ్లు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రంగు లక్ష్మణ్ పిఎసిఎస్ చైర్మన్ నవీన్ రావు వార్డు సభ్యులు నరేష్ గంగన్న శ్రీనివాస్ ముక్క వెంకటేష్ యాదవ్ శ్రీనివాసరావు రామకిస్తూ గంగాధర్ రామచంద్రం గౌడ్ మహేందర్ రావు సతీష్ నర్సయ్య మల్లయ్య పూజారి లవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కోటిలింగాల ఆలయ పునర్నిర్మాణ పనులు గోదావరి పుష్కరాల ఏర్పాట్లను పరిశీలించిన

-జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల, నవంబర్ 12 (తెలంగాణ పత్రిక):





జగిత్యాల జిల్లా వెల్గటూరు మండలం కోటిలింగాల శ్రీ కోటేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న ఆలయ పునర్నిర్మాణ పనులను రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని చేపడుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని ఇప్పటి వరకు పూర్తయిన పనులను ప్రస్తుతం కొనసాగుతున్న పనులను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. రానున్న గోదావరి పుష్కరాలకు భక్తులు పెద్ద సంఖ్యలో కోటిలింగాల పుణ్యక్షేత్రానికి వచ్చే అవకాశం ఉన్నందున పుష్కరాల ఏర్పాట్లలో భాగంగా చేపట్టాల్సిన పనులు ఎంత వరకు పూర్తయ్యాయి ఇంకా చేపట్టాల్సిన పనులు ఏమిటనే అంశాలను పరిశీలించారు.

పుష్కరాల ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి:

గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పుష్కర ఘాట్ల అభివృద్ధి భక్తుల రాకపోకలకు అనువైన రహదారులు తాగునీటి సౌకర్యం పారిశుద్ధ్యం విద్యుత్ పార్కింగ్ వైద్య సదుపాయాలు భద్రత తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పుష్కరాల సమయంలో భక్తులు సురక్షితంగా గోదావరిలో పుణ్య స్నానాలు ఆచరించేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని మహిళలు వృద్ధులు చిన్నారులు దివ్యాం గులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక సౌకర్యాలు కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఆలయ పునర్నిర్మాణ పనులతో పాటు పుష్కరాల సందర్భంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వేగవం తంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేస్తూ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిం చాలని నిర్దేశించిన గడువులోగా పనులన్నీ పూర్తయ్యే లా చర్యలు తీసుకోవాలని సూచించారు. కోటిలింగాల పుణ్యక్షేత్రానికి ఉన్న చారిత్రక ఆధ్యాత్మిక ప్రాధాన్య తను దృష్టిలో ఉంచుకొని ఆలయ అభివృద్ధి పుష్కరాల ఏర్పాట్లను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధు సూదన్ మండల తహసీల్దార్ ఎంపీఓ ఏఈలు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అమలు



-జిల్లాలో 8,209 మందికి నూతన పెన్షన్ మంజూరు
-ఈ నెల 19వ తేది నుంచి లబ్ధిదారుల ఖాతాల్లో పెన్షన్ నగదు జమ
-రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమెల్యే ఆది శ్రీనివాస్
-వేములవాడలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి మంజూరు పత్రాలు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్

వేములవాడ,నవంబర్,12, తెలంగాణ పత్రిక.





ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్య తనిస్తూ ముందుకు సాగుతున్నదని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అమలు చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.వేములవాడ నియోజకవర్గ స్థాయి చేయూత నూతన పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని వేములవాడ పట్టణంలోని ఫంక్షన్ హాల్ లో నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ముందుగా జయ జయహే తెలంగాణ గీతంతో ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి రోజూ సుమారు 18 గంటలు శ్రమిస్తూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఈ నెల 19వ తేది నుంచి కొత్తగా మంజూరైన పెన్షన్ల నగదు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. జిల్లాలో కొత్తగా 8,209 పెన్షన్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు.ఇప్పటికే జిల్లాలో 1,13,264 మందికి పెన్షన్లు అందుతున్నాయని, కొత్తగా మంజూరైన పెన్షన్లతో కలిపి మొత్తం 1,21,473 మందికి ప్రతి నెలా పెన్షన్లు అందనున్నాయని వివరించారు. ఇందుకోసం ప్రతి నెలా సుమారు రూ.25.97 కోట్ల నిధులను ప్రభుత్వం వెచ్చించనుందని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ లాంటి పథకాలను కొనసాగిస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఒకవైపు సంక్షేమ పథకాల ద్వారా పేదలకు అండగా నిలుస్తూ, మరోవైపు మౌలిక సదుపాయాల కల్పనతో రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ..వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు (తలసేమియా, సికిల్ సెల్, హిమోఫీలియా) గీత కార్మికులు, నేత కార్మికులు, ఫైలేరియా, డయాలసిస్ బాధితులు నుంచి ఇప్పటికే దరఖాస్తుదారులు స్వీకరించామని తెలిపారు. అర్హుల ఎంపిక కోసం అధికారులతో విచారణ చేయించామని పేర్కొన్నారు.ఆగస్టు 01 వ తేదీ నుంచి సెప్టెంబర్ 15వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించామని, ఆయా దరఖాస్తులను అధికారులు విచారణ చేయించామని తెలిపారు. ఈ నెల 18 వ తేదీ వరకు మంజూరు పత్రాలు అందిస్తామని పేర్కొన్నారు. 19వ తేదీన తర్వాత లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలో డబ్బులు జమ అవుతాయని వెల్లడించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వారి పేరిట ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మౌలిక వసతులు కల్పించే పనులు చేయిస్తున్నామని పేర్కొన్నారు. మహిళా సంఘాల ద్వారా స్కూల్ విద్యార్థులకు యూనిఫాంలు కుట్టించే బాధ్యత అప్పగించామని తెలిపారు. వయోవృద్ధుల సంరక్షణ కోసం ప్రభుత్వ చట్టం చేసిందని, త్వరలో అమలు కానున్నదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్లు రొండి రాజు, చెలుకల తిరుపతి,కచ్చకాయల ఎల్లయ్య, ఫ్యాక్స్ చైర్మెన్లు వకులాభరణం శ్రీనివాస్, బొమ్మేన భాస్కర్, ఏగోలపు శ్రీనివాస్, గసికంటి ప్రభాకర్, పిల్లి కనకయ్య,ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి,డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్ లోకేష్, తహసీల్దార్ జయంత్ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల నవంబర్ 12 (తెలంగాణ పత్రిక):



జగిత్యాల పట్టణానికి చెందిన 57 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా మంజూరైన 57 లక్షల విలువగల చెక్కులను జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళ సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. చెరువుల అభివృద్ధికి 6 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ మహిళల సంక్షేమం అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే అన్నారు. జగిత్యాల పట్టణంలోని చింతకుంట చెరువు మోతె చెరువు అభివృద్ధికి ప్రభుత్వం ఒక్కో చెరువుకు 3 కోట్ల చొప్పున మొత్తం 6 కోట్ల నిధులు మంజూరు చేసిందని తెలిపారు. ఏడాది క్రితమే నిధులు మంజూరైనప్పటికీ వర్షాలు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పనుల ప్రారంభంలో కొంత జాప్యం జరిగిందని వివరించారు. జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధికి పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని ప్రజలందరికీ ఈ విషయం తెలుసునని అన్నారు. కొందరు నాయకులు కావాలనే ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. చెరువుల పునరుజ్జీవన పనులు ప్రారంభం కానున్నాయని తెలిసి పనులు ఇంకా ప్రారంభించ లేదంటూ విమర్శలు చేయడం తాము ప్రశ్నించడం వల్లే పనులు జరుగుతున్నాయని భావించడం వారి అపోహ మాత్రమేనని తెలిపారు. చెరువుల పునరుజ్జీవన పథకంలో 67 శాతం రాష్ట్ర ప్రభుత్వం 33 శాతం కేంద్ర ప్రభుత్వం వాటా ఉంటుందని కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ రూపంలో 18 శాతం వసూలు చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ డీసీసీ అధ్యక్షుడు గాజంగి నందయ్య ఏఎంసీ చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి తహశీల్దార్ రామ్మోహన్ టీపీసీసీ సెక్రటరీ బండ శంకర్ అడువాల లక్ష్మణ్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ దుమాల రాజ్ కుమార్ బీరం రాజేష్ డీసీసీ ఉపాధ్యక్షులు జెల్ల రవీందర్ కౌన్సిలర్లు కో-ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తచెరువు నాళాలు సర్వే చేసి గుర్తించాలి

-సిరిసిల్ల ఎమ్మార్వో కార్యాలయం ముట్టడి

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 12:





కొత్తచెరువు నాలాలు సర్వే చేసి గుర్తించాలి సిరిసిల్ల ఎమ్మార్వో కార్యాలయం ముట్టడించి ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చినటువంటి ఏఐఎఫ్ టి యున్యూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ సోమిశెట్టి దశరథం మాట్లాడుతూ. సిరిసిల్ల పట్టణంలోని కొత్తచెరువు నాళాలు కబ్జా గురి అవుతున్నవని అనేక సంవత్సరాలుగా ఫిర్యాదు చేస్తున్న అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగా కబ్జా చేసినారు అని కబ్జా చేసిన వారు ఎంతటి పెద్దవారు అయినా కఠిన చర్యలు తీసుకొని కొత్తచెరువు పూర్వపు సహజ నాళాలను గుర్తించి వెంటనే పూడికతీత పనులు చేపట్టాలని అలాగే శ్రీనగర్ కాలనీ నుంచి తీసిన తాత్కాలిక కచ్చా వరద కాలువను వెంటనే మూసివేయాలని పూర్వపు నాళాలు పునరుద్ధరించాలని శ్రీనగర్ కాలనీ వాసులు శాంతినగర్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడినారు. అధికారుల రాజకీయ నాయకుల అనాలోచిత నిర్ణయాల వల్ల సర్వేనెంబర్ 39 నాలా నుంచి పోయే మత్తడి నీరు నేడు ఆ రోడ్డశీ మూసి వేయడం వల్ల అస్తవ్యస్తంగా పారుతూ శాంతినగర్ ప్రజలను శ్రీనగర్ కాలనీ వాసులను తీవ్ర ఇబ్బందులు పెడుతున్న అధికారులు గానీ రాజకీయపక్ష నాయకులు గానీ తమకు ఏమి పట్టనట్టుగా డబ్బు ఉన్న కబ్జాదారులకే కొమ్ము కాస్తూ పేద ప్రజలు కేవలం ఎన్నికల వచ్చినప్పుడు ప్రలోభాలతో ఓట్లు వేస్తారు మనకు ప్రజల కష్టసుఖాలతో పని ఏమిటి రాజకీయ పబ్బం ముఖ్యం అనే కుటిల నీతితో కేవలం అధికారమే పరమావధిగా అధికార ప్రతిపక్ష రాజకీయ పార్టీలు మెదులుతున్నవి నిన్నటి రోజు సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి హైదరాబాదులోని తూముకుంట చెరువును పునర్ధరించి చెరువులను చెరువు నాళాలను అలుముకుంటే అవి ప్రజల జీవనాన్ని అస్తవ్యస్తం చేస్తాయని తెలిపినారు అదేవిధంగా అవే మాటలు రాష్ట్రంలోని ప్రతి పల్లెకు పట్టణాలకు వర్తిస్తాయని మాట అధికారులు గానీ రాజకీయపక్ష నాయకులు గానీ గుర్తించాలని శ్రీనగర్ కాలనీ 60 పిట్ల రోడ్డును పూర్తి చేసి చంద్రం పేట ఎక్స్ రోడ్డు నుంచి మొదటి బైపాస్ ను కలిపే రోడ్డును పూర్తి చేయాలని శ్రీనగర్ కాలనీ కాలువను రద్దు చేయాలని సర్వేనెంబర్ 70, 71 లలో విధించినటువంటి జీవో 22 ఎత్తివేయాలని పేద ప్రజల ఇండ్ల ప్లాట్లపై ఈ జీవో వలన ప్రభావం చూపుతోందని వెంటనే పేదలకు లబ్ధి చేకూరెలా జీవొ ను రద్దుచేసి చంద్రంపేట ఎక్స్ రోడ్ ను సుందరీకరించి శ్రీనగర్ కాలనీవాసులకు శాంతినగర్ కాలనీవాసులకు రవాణా సౌకర్యం మెరుగుపరచాలని డిమాండ్ చేస్తూ ఉన్నాం . లేనిపక్షంలో ఇంకా ప్రజలందరి సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని చెప్పి హెచ్చరించినారు ఇంకా ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎఫ్ టి యున్యూ నాయకులు కామ్రేడ్ కొండ శ్యామ్, గుజ్జ దేవదాస్, అకేనా సత్తయ్య,రాచకొండ నారాయణ, పంతం సుజాత, కొనమే ని భారత, సునీత, గడ్డం రేణుక, కొమీరే రిబిక,తడిగొప్పుల వజ్రవ్వ, గాజుల కళావతి సుమారు150 మంది బాధిత ప్రజలు పాల్గొన్నారు

రేచపల్లిలో బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు

-బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

-సర్పంచ్ బాస మహేష్

సారంగాపూర్ నవంబర్ 12 (తెలంగాణ పత్రిక):





సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామంలో బాలల హక్కుల పరిరక్షణతో పాటు బాల్యవివాహాల నిర్మూలనే లక్ష్యంగా రేచపల్లి గ్రామంలో బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేశారు. షేర్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వంద రోజుల బాల్యవివాహాల నిర్మూలన అవగాహన కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ బాస మహేష్ ఆధ్వర్యంలో ఈ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో బాలల హక్కులు బాలల రక్షణ చిన్నారులపై జరుగుతున్న వివిధ రకాల హింసలు బాల్యవివాహాల అనర్థాలపై అవగాహన కల్పించారు. బాల్యవివాహాల నిర్మూలనలో గ్రామస్థుల బాధ్యతలను వివరించారు. ఈ సందర్భంగా బాస మహేష్ ఎంపీఓ సలీం మాట్లాడుతూ ప్రతి గ్రామంలో బాలల పరిరక్షణ కమిటీలు చురుకుగా పని చేయాలని బాలల సమస్యలను గుర్తించి వారికి తగిన రక్షణ కల్పించాలని సూచించారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు గ్రామస్థులు ప్రజాప్రతినిధులు అధికారులు సమస్వయంతో పని చేయాలని సూచించారు. బాల్యవివాహ రహిత గ్రామాల నిర్మాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వంశీధర్ రెడ్డి షేర్ సంస్థ ప్రతినిధి లత బాలల సహాయవాణి 1098 బృంద సభ్యులు రాజేశం సుందర్ రెడ్డి అంగన్‌వాడీ ఉపాధ్యాయులు ఆశా కార్య కర్త గ్రామ ప్రజాప్రతినిధులు గ్రామస్థులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

-యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలి

-కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి ,నవంబర్ 12, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



యువతను మాదకద్రవ్యాల మహమ్మారి నుంచి కాపాడి, డ్రగ్స్ రహిత సమాజ స్థాపనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పిలుపునిచ్చారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన “నషా ముక్త్ భారత్ అభియాన్ డ్రగ్స్‌కు నో చెప్పండి, జీవితానికి అవును చెప్పండి” అనే నినాదంతో కూడిన అవగాహన పోస్టర్‌ను గురువారం కలెక్టరేట్ కలెక్టర్ ఛాంబర్ లోజిల్లా కలెక్టర్ తన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వినియోగం యువత జీవితాలను, వారి ఉజ్వల భవిష్యత్తును నాశనం చేస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉంటూ చదువు, క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు విద్యాసంస్థల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. మాదకద్రవ్యాల నిర్మూలన కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు సమష్టిగా కృషి చేసినప్పుడే డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించగలమని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి అలవాట్లను అలవర్చుకునేలా ప్రతి ఒక్కరూ చొరవ చూపాలని అన్నారు. సమాజ శ్రేయస్సు కోసం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి మల్లికార్జున్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి,రాష్ట్ర ఎం.సి. సభ్యుడు జైపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణల చెరువుకు కాంగ్రెస్ హయాంలో పునరుజ్జీవనం : జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే



హైదరాబాద్, నవంబర్12(జూబ్లీ హిల్స్, తెలంగాణ పత్రిక):

మాదాపూర్‌లోని తమ్మిడికుంట చెరువును గురువారం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గతంలో ఆక్రమణలు, వ్యర్థాలతో పూడుకు పోయిన ఈ చెరువును హైడ్రా ఆధ్వర్యంలో అద్భుతంగా పునరుద్ధరించారన్నారు. గతంలో 12 ఎకరాలకే పరిమితమైన తమ్మిడికుంట చెరువు విస్తీర్ణాన్ని సుమారు 30 ఎకరాల వరకు విస్తరించి, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడంతో పాటు, వర్షపు నీరు నేరుగా చెరువులోకి చేరేలా ఏర్పాట్లు చేశారని, పరిసర ప్రాంతాల చిన్నారుల కోసం ఆటస్థలాలను కూడా అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్, పలువురు మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సినీ నటుడు అక్కినేని నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ అఫ్ ఎఅతీ లెజెండ్స్ ద్వారా ఫ్రీ డైయాబేటిక్ చెకప్ :ప్రెసిడెంట్ లయన్ సిలివెరీ శ్రీనివాస్

కరీంనగర్ జిల్లా నవంబర్12(తెలంగాణ పత్రిక)







లయన్స్ కౌన్సిల్ అఫ్ ఇండియా మరియు మల్టీపుల్ డిస్ట్రిక్ట్ 320+ సంయుక్తంగా నవంబర్ 12వ తేది నుండి 20వ తేది వరకు డయబెటిస్ అవేర్నెస్ వీక్ గా నిర్వహించాలనే పిలుపుమేరకు అందులో భాగంగా ఈ రోజు ఉదయం 5:30 నుంచి 7:30 వరకు అపోలో రీచ్ హాస్పిటల్ ఆపోజిట్ లయన్స్ క్లబ్ అఫ్ కరీం నగర్ లెజెండ్స్ వారి ఆధ్వర్యంలో సరస్వతి నగర్ నాదీ× బ్యాంకు సమీపంలో లో డయాబేటీస్ క్యాం పు ఏర్పాటు చేయడం జరిగినది ఇం దులో ఈరోజు 62 మందికి షుగర్ టెస్ట్ మరియు బీపీ టెస్ట్ చేయడం, వారికీ తగిన సూచనలు ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లెజెండ్స్ ప్రెసిడెంట్ సిలివెరీ శ్రీనివాస్ మాట్లాడుతూ బుధవా రం సాయంత్రం మహేందర్ రెడ్డి గారి బాబు పుట్టినరోజు సందర్భంగా అనాధ పిల్లల హాస్టల్ కు వంట పాత్రలు స్వెటర్లు డొనేట్ చేయడం జరిగింది మహేందర్ రెడ్డి ఇంకా విష్యత్తులో ఇంకెన్నో మంచి మంచి కార్యక్రమాలు చేపడుతామని ప్రకటించారు ముఖ్యంగా ఈ రోజు కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దీకొండ తిరుపతి, ట్రెజరర్ దుర్గం అంజన్ కుమార్ మరియు కుమార్, ప్రదీప్,దోమకొండ మల్లయ్య,రాగల్ల రాజేశం,ఆలేటి శ్రీనివాస్, మహేందర్ రెడ్డి,పాల్గొన్న మా లయన్స్ లెజెండ్స్ టీం మెంబెర్ అందరికి ధన్యవాదములు.

చిన్న కోల్వాయి కందేనకుంట నూతన గ్రామ పంచాయతీలకు భూమి పూజ



బీరుపూర్, నవంబర్ 12 (తెలంగాణ పత్రిక):

బీరుపూర్ మండలం చిన్న కోల్వాయి కందేనకుంట గ్రామాలకు 20 లక్షల చొప్పున నిధులతో నూతన గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తొడసం గంగవ్వ ఎంపిడిఓ భీమేష్ ఎంపీఓ మధు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు హర్షకోట రాజగోపాల్ రావు పాక్స్ చైర్మన్లు ముప్పాల రామచంద్రరావు నవీన్ రావు మండల పార్టీ అధ్యక్షుడు నారపాక రమేష్ సర్పంచులు రంగు లక్ష్మణ్ కొనపెల్లి శేఖర్ చిక్రమ్ మారుతి తోట శ్రీనివాస్ చల్ల వినోద బనుక సతీష్ ఎడ్ల సృజన బోడ సాగర్ మాజీ సర్పంచులు నల్ల మహిపాల్ రెడ్డి దోసారావు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

ఐ ఆర్ సీ ఎస్ సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేయాలి

-సభ్యత్వ నమోదు మరింత పెంచాలి

-ఇండియన్ రెడ్ క్రాస్ ప్రెసిడెంట్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

-ఐఆర్ సీఎస్ బాధ్యులతో సమావేశం



రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 12 :

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఐ ఆర్ సీ ఎస్ మేనేజింగ్ కమిటీ జిల్లాలో సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా చేయాలని ఇండియన్ రెడ్ క్రాస్ ప్రెసిడెంట్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, పిలుపునిచ్చారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యులతో ఇండియన్ రెడ్ క్రాస్ ప్రెసిడెంట్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని గురువారం సమావేశం నిర్వహించారు. ఇండియన్ రెడ్ క్రాస్ ప్రెసిడెంట్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.ఐ ఆర్ సీ ఎస్ సభ్యులు జిల్లాలో ఒక ప్రణాళిక ప్రకారం సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని సూచించారు. ఐ ఆర్ సీ ఎస్ కార్యాలయం, నూతన్ బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు, సభ్యత్వ నమోదు తదితర కార్యక్రమాలను పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఐ ఆర్ సీ ఎస్ జిల్లా చైర్మన్ గూడూరి రవీందర్, వైస్ చైర్మన్ ప్రయాకరావు వేణు కుమార్, సెక్రటరీ సీ హెచ్ సంతోష్ కుమార్, సలహాదారు ఈవీ శ్రీనివాస్ రావు, రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యుడు పీవీ సంజీవ రెడ్డి, కోశాధికారి చంద్రగిరి శ్రీధర్, మేనేజింగ్ కమిటీ సభ్యులు ఎం. అజయ్ బాబు, ఏ శివప్రసాద్ కే బాబు, సీహెచ్ శ్రీనివాస్, దేవదాస్, అరుణ,రాజు, సురేంద్ర బాబు, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు రాకుండా చూడాలి

-కామారెడ్డి జిల్లా కలెక్టర్



కామారెడ్డి, నవంబర్ 12, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలోనివరిధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన వసతులు కల్పించి, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యం సేకరించాలి కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ వానాకాలం (ఖరీఫ్) 2026-27 సీజన్‌కు సంబంధించి జిల్లాలో జరుగుతున్న వరిధాన్యం కొనుగోళ్ల పురోగతిపై గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చినప్పుడు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలకు (ఎఫ్ఏక్యూ) అనుగుణంగా ఉన్న ధాన్యాన్ని మాత్రమే సేకరించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత వివరాలను ట్యాబ్‌లలో త్వరితగతిన నమోదు చేయాలని, కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలన్నారు. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరను సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పర్యవేక్షిస్తూ, రైతులకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్ వై గిరి, డి ఎంశ్రీకాంత్, జిల్లా సహకార అధికారి రామ్మోహన్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దామోదర్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి రమ్య, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

మారుతున్న నేరాల తీరుకు అనుగుణంగా పోలీసులూ అప్‌డేట్ కావాలి!





-సైబర్ నేరాల నియంత్రణకు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలి

-విధి నిర్వహణలో నిజాయితీ, నిబద్ధతతో వ్యవహరించాలి

-సిబ్బందికి మల్టీ జోన్-1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి దిశానిర్దేశం

నంగునూరు, నవంబరు 12(తెలంగాణ పత్రిక)

మారుతున్న నేరాల తీరుకు అనుగుణంగా పోలీసు సిబ్బంది ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని మల్టీ జోన్-1 ఇనస్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(ఐజీ) చంద్రశేఖర్ రెడ్డి సూచించారు. ముఖ్యంగా పెరుగుతున్న సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. విధి నిర్వహణలో నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణకు పెద్దపీట వేయాలని తెలిపారు. ప్రజలకు పారదర్శకమైన, నాణ్యమైన పోలీస్ సేవలు అందించాలని పేర్కొన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం సిద్దిపేట జిల్లా రాజగోపాలపేట పోలీస్ స్టేషన్‌ను ఐజీ చంద్రశేఖర్ రెడ్డి సందర్శించి సమగ్రంగా తనిఖీ చేశారు. స్టేషన్‌కు చేరుకున్న ఆయనకు సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్ మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఐజీ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు.

సిబ్బంది సమస్యలపై ఆరా.. విధులపై సమీక్ష

తనిఖీల సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బందితో ఐజీ ప్రత్యేకంగా మాట్లాడారు. వారి విధి నిర్వహణ తీరు, ఎదురవుతున్న సవాళ్లు, వ్యక్తిగత, వృత్తిపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిస్థితి, ఎక్కువగా నమోదవుతున్న నేరాలు, వాటి నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం పోలీసు విధానాల్లో గణనీయమైన మార్పులు వచ్చాయని ఐజీ పేర్కొన్నారు. అదే సమయంలో నేరగాళ్లు అనుసరిస్తున్న పద్ధతులు ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా మారుతున్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో పోలీసు సిబ్బంది నిరంతరం నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకోవాలని తెలిపారు. నేరాల నివారణలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు.

సైబర్ నేరాలపై ప్రజల్లో చైతన్యం కల్పించాలి

సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని ఐజీ ఆదేశించారు. ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నిబంధనలపై గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటును ప్రోత్సహించాలని చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతో నేరాల నియంత్రణకు చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీసు సిబ్బంది నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని చెప్పారు. ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు.

విధులతో పాటు ఆరోగ్యానికీ ప్రాధాన్యం

పోలీసు విధులు ఒత్తిడితో కూడుకున్నవని తెలిపారు. నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమయ్యే సిబ్బంది తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదని ఐజీ సూచించారు. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రతిరోజూ వ్యాయామం ద్వారా శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవాలని తెలిపారు. విధి నిర్వహణలో ఉన్నా, వ్యక్తిగత పనులపై బయటకు వెళ్లినా ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని స్పష్టం చేశారు. పోలీసులు రహదారి భద్రతా నిబంధనలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు.

కేసుల దర్యాప్తులో నాణ్యత కీలకం

అనంతరం పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, క్రైమ్ రిజిస్టర్లు, పెండింగ్ కేసులు, దర్యాప్తులో ఉన్న కేసులు, ట్రయల్ దశలో ఉన్న కేసుల పురోగతిని ఐజీ క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, నిందితులకు చట్ట ప్రకారం శిక్షలు పడేలా పటిష్టమైన ఆధారాలను సేకరించాలని అధికారులను ఆదేశించారు. దర్యాప్తు ప్రక్రియలో నిర్దేశిత స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్(ఎస్ఓపీ) నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని చెప్పారు. కేసుల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావులేకుండా చూడాలని సూచించారు.

స్టేషన్ పనితీరు, కిట్ ఆర్టికల్స్ పరిశీలన

పోలీసు సిబ్బంది కిట్ ఆర్టికల్స్‌ను తనిఖీ చేసి వాటి నిర్వహణ, వినియోగంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ ఆవరణలో ఉన్న నేరాలకు సంబంధించిన వాహనాలను పరిశీలించారు. రిసెప్షన్ వర్టికల్ పనితీరు, స్టేషన్‌కు ఏటా అందుతున్న ఫిర్యాదుల సంఖ్య, వాటి పరిష్కార తీరును సమీక్షించారు. అసాంఘిక శక్తుల కార్యకలాపాలపై నిరంతర నిఘా కొనసాగించాలని ఆదేశించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ముందుగానే గుర్తించి అడ్డుకోవాలని సూచించారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్, ఏసీపీ రవీందర్ రెడ్డి, సిద్దిపేట రూరల్ సీఐ విద్యాసాగర్, ఇన్‌స్పెక్టర్లు కిరణ్, లతీఫ్, రాజగోపాల్‌పేట ఎస్ఐ వివేక్, చిన్నకోడూరు ఎస్ఐ చంద్రమోహన్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





రాజగోపాలపేటలో ఇందిరమ్మ ఇళ్ల సంబరాలు

-పేదల సొంతింటి కల సాకారం..

-రాజగోపాలపేటలో పండుగ వాతావరణం!

-33 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేత

-ప్రతి అర్హుడికి ఇల్లు అందేలా కృషి చేస్తా

-చేర్యాల వాణి--రాధాకృష్ణ, రాజగోపాలపేట సర్పంచ్

నంగునూరు, నవంబరు 12(తెలంగాణ పత్రిక):

సొంత ఇల్లు లేని పేదల చిరకాల స్వప్నాన్ని సాకారం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం రాజగోపాలపేట గ్రామంలో లబ్ధిదారుల కుటుంబాల్లో ఆనందాన్ని నింపింది. గ్రామానికి చెందిన 33 మంది లబ్ధిదారులకు సర్పంచ్ చేర్యాల వాణి--రాధాకృష్ణ బుధవారం ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ఉత్తర్వులు అందించడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఎన్నో ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురు చూస్తున్న పేద కుటుంబాలకు ఇళ్ల మంజూరు కావడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ చేర్యాల వాణి--రాధాకృష్ణ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. అనంతరం లబ్ధిదారులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ తమకు సొంత ఇల్లు లేక



ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ జీవిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంతింటి కల నెరవేరే అవకాశం లభించిందని ఆనందం వ్యక్తం చేశారు. తమకు ఇళ్లు మంజూరు కావడానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సిద్ధిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ, గ్రామ సర్పంచ్ చేర్యాల వాణి--రాధాకృష్ణలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సర్పంచ్ చేర్యాల వాణి--రాధాకృష్ణ మాట్లాడుతూ.. గ్రామంలోని నిరుపేదలకు సొంత ఇల్లు కల్పించాలన్నదే తమ ప్రధాన లక్ష్యమన్నారు. ప్రస్తుతం 33 మంది అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడం సంతోషకరమని పేర్కొన్నారు. గ్రామంలో ఇంకా ఇళ్లు లేని నిరుపేద కుటుంబాలు ఉన్నాయని, వారందరికీ కూడా భవిష్యత్తులో ఇందిరమ్మ ఇళ్లు అందేలా ప్రత్యేక బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో మాట్లాడి రాబోయే విడతల్లో రాజగోపాల పేట



గ్రామానికి మరిన్ని ఇళ్లు మంజూరయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. అర్హులైన ఏ ఒక్క పేద కుటుంబం కూడా సొంతింటి పథకానికి దూరం కాకుండా చూడటమే తమ సంకల్పమని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడంతో పాటు గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రజాప్రతినిధిగా నిరంతరం కృషి చేస్తానని సర్పంచ్ పేర్కొన్నారు. 33 కుటుంబాల్లో కొత్త ఆశలు చిగురింపజేసిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరుతో రాజగోపాల పేటలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.

ఆయిల్‌పామ్ సాగులో సిద్ధిపేట దూకుడు

-రాష్ట్రంలో మూడో స్థానం! 17 వేల ఎకరాల్లో సాగు

-మరో రెండు నెలల్లో అదనంగా 3 వేల ఎకరాలకు విస్తరణ

-వరి సాగు తగ్గించి ఆయిల్‌పామ్ వైపు మళ్లాలి

-జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ

సంగునూరు, నవంబర్ 12 (తెలంగాణ పత్రిక):

వ్యవసాయ రంగంలో ప్రత్యామ్నాయ పంటల సాగుకు సిద్ధిపేట జిల్లా చిరునామాగా మారుతోంది. రైతులు సంప్రదాయ వరి సాగుకు ప్రత్యామ్నాయంగా లాభదాయకమైన ఆయిల్‌పామ్ సాగు వైపు అడుగులు వేస్తుండటంతో జిల్లా రాష్ట్రంలోనే మూడో స్థానానికి చేరుకుంది. ఇప్పటికే జిల్లావ్యాప్తంగా 17 వేల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు జరుగుతుండగా, రాబోయే రెండు నెలల్లో మరో మూడు వేల ఎకరాలకు సాగు విస్తరించే అవకాశం ఉందని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ వెల్లడించారు. నీటి వినియోగం తక్కువగా ఉండటంతోపాటు దీర్ఘకాలికంగా రైతులకు స్థిరమైన ఆదాయం అందించే అవకాశం ఉన్న ఆయిల్‌పామ్ సాగుపై రైతులు మరింత దృష్టి సారించాలని ఆమె సూచించారు. బుధవారం సంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామానికి చెందిన రైతు తిప్పని నాగేంద్రం ఆయిల్‌పామ్ తోటలో కోరమండల్ సంస్థ ఆధ్వర్యంలో రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ పాల్గొని మాట్లాడారు. ఆయిల్‌పామ్ సాగులో ఖమ్మం జిల్లా తర్వాత సిద్ధిపేట జిల్లా రాష్ట్రంలో ముందంజలో ఉందని తెలిపారు. జిల్లాలో రైతులు ఆయిల్‌పామ్ సాగుపై ఆసక్తి చూపుతూ ముందుకు రావడం సంతోషకరమన్నారు. సాగు పద్ధతుల్లో తగిన మెలకువలు పాటిస్తూ శాస్త్రీయ విధానాలను అనుసరిస్తే మంచి దిగుబడులతో పాటు అధిక లాభాలు పొందవచ్చని వివరించారు.

అంతర పంటలతో అదనపు ఆదాయం

ఆయిల్‌పామ్ తోటల్లో అంతర పంటల సాగుకు మంచి అవకాశాలు ఉన్నాయని సువర్ణ తెలిపారు. ప్రధాన పంటతోపాటు కోకో, వక్క, జాజికాయ వంటి పంటలను సాగు చేసుకోవడం ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని సూచించారు. ఎకరానికి సుమారు 160 మొక్కల చొప్పున అంతర పంటలుగా కోకో, వక్క సాగు చేసుకునే అవకాశాన్ని వివరించారు. కూరగాయల సాగు చేసే రైతులకు సబ్సిడీపై విత్తనాలు అందుబాటులో ఉన్నాయని



తెలిపారు. రైతులు వ్యక్తిగతంగా కాకుండా రైతు ఉత్పత్తిదారుల సంస్థలుగా (ఎఫ్‌పీఓ) ఏర్పడితే వ్యవసాయ యంత్రాలను సబ్సిడీపై అందించే అవకాశం ఉంటుందని చెప్పారు. వ్యక్తిగత రైతులకు యంత్రాలను సబ్సిడీపై అందించడం సాధ్యం కాదని చెప్పారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు యంత్రాలు అందిస్తే సభ్యులందరూ వాటిని వినియోగించుకోవచ్చని వివరించారు. ఆయిల్‌పామ్ తోటల మీదుగా వెళ్తున్న అధిక విద్యుత్ ఒత్తిడి తీగలను తొలగించాలని ఈ సందర్భంగా రైతులు కోరారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

ఎకరాకు లక్ష రూపాయల ఆదాయానికి అవకాశం

వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఐ.వి. శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఆయిల్‌పామ్ సాగుతో ఎకరానికి కనీసం లక్ష రూపాయలకు తగ్గకుండా ఆదాయం పొందే అవకాశం ఉందని పేర్కొన్నారు. వరి సాగుతో పోలిస్తే ఆయిల్‌పామ్‌కు నీటి అవసరం చాలా తక్కువగా ఉంటుందని వివరించారు. ఒక ఎకరం వరి సాగుకు అవసరమయ్యే నీటితో నాలుగు ఎకరాల వరకు ఆయిల్‌పామ్ సాగు చేసుకోవచ్చని తెలిపారు. కోతుల బెడదతో పంటలు నష్టపోయే ప్రాంతాల్లో ఆయిల్‌పామ్ సాగు రైతులకు మంచి ప్రత్యామ్నాయమని చెప్పారు. కోతుల వల్ల పెద్దగా నష్టం జరగని పంటగా ఆయిల్‌పామ్ నిలుస్తుందని వివరించారు. ఇన్ని ప్రయోజనాలు ఉన్నందున రైతులు ఆయిల్‌పామ్ సాగుపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. మార్కెట్ ధరల విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. టన్నుకు రూ. 10 వేల ధర లభించినా ఆయిల్‌పామ్ సాగులో నష్టాలు వచ్చే పరిస్థితి ఉండదని తెలిపారు. ధర రూ. 20 వేల కంటే తగ్గదని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

ఎలినినో ప్రభావం.. ఆరుతడి పంటలకు ప్రాధాన్యం

మండల వ్యవసాయ అధికారి గీత మాట్లాడుతూ ఎలినినో ప్రభావంతో రానున్న కాలంలో సాగునీటి కొరత ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. రైతులు నీటి లభ్యతను దృష్టిలో పెట్టుకొని పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు. తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. వ్యవసాయంలో నీటి పొదుపు విధానాలు పాటించడం ద్వారా భవిష్యత్తులో ఎదురయ్యే ఇబ్బందులను అధిగమించవచ్చని పేర్కొన్నారు.

ఆయిల్ పామ్ సాగులో సంగునూరు ప్రథమ స్థానం

ఉమ్మడి మెదక్ జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య మాట్లాడుతూ ఆయిల్‌పామ్ సాగులో సంగునూరు మండలం జిల్లాలోనే ప్రథమ స్థానంలో ఉందని గుర్తుచేశారు. మండలంలోని రైతులకు పంట విక్రయాలు, గెలల రవాణా సౌకర్యాలు అనుకూలంగా ఉండేలా నర్మెట్టలో ఆయిల్‌పామ్ కర్మాగారం కూడా అందుబాటులో ఉందని తెలిపారు. రైతులు సంప్రదాయ పంటలతోపాటు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు జూపల శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు ద్వారా దీర్ఘకాలిక ఆదాయం పొందే అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు, ఉద్యానవన శాఖ సూచనలు, శాస్త్రీయ సాగు పద్ధతులను పాటిస్తూ మరింత మంది రైతులు ఆయిల్‌పామ్ సాగుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ అవగాహన సదస్సులో ఆయిల్ ఫెడ్ జిల్లా మేనేజర్ భాస్కర్‌రెడ్డి, ఉద్యానవన శాఖ అధికారులు బాలాజీ, మౌనిక, రైతుబంధు మాజీ మండల అధ్యక్షులు బద్దిపడగ కిష్టారెడ్డి, కోరమండల్, మన్‌గ్రోమోర్ సంస్థల ప్రతినిధులు మురళీ కృష్ణంరాజు, కుమార్ రాజు (తెలంగాణ రాష్ట్ర మార్కెటింగ్ అధిపతి), రాజేశ్వర్ (జోనల్ మార్కెటింగ్ మేనేజర్), నాగరాజు, సురేష్ (ప్రాంతీయ నిర్వాహకులు), జానకయ్య (మార్కెటింగ్ మేనేజర్), మురళి (నంగునూరు దుకాణ నిర్వాహకుడు), సతీష్ (క్షేత్రస్థాయి అధికారి), కిరణ్‌కుమార్ (జోనల్ శిక్షకుడు) పాల్గొన్నారు. సర్పంచులు ఇంగే నరేశ్, గణపురం సాయిలు, రైతులు నాగేంద్రం, రాజిరెడ్డి, రామిరెడ్డి, మల్లయ్య, రవీందర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, రాకేష్, విజయ్, మహేందర్‌రెడ్డి, ఎల్లారెడ్డితో పాటు వివిధ గ్రామాలకు చెందిన ఆయిల్‌పామ్ సాగు రైతులు పాల్గొన్నారు. వరి సాగుకు ప్రత్యామ్నాయంగా ఆయిల్‌పామ్.. నీటి పొదుపుతో పాటు అదనపు ఆదాయం.. రైతుల ఆర్థికాభివృద్ధికి కొత్త బాటగా మారుతోందని ఈ అవగాహన సదస్సు స్పష్టం చేసింది.

పేదలకు వైద్య చికిత్సలో సీఎం సహాయ నిధి భరోసా:ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

-43 మంది లబ్ధిదారులకు రూ.24.55 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

పాలకుర్తి,నవంబర్ 12(తెలంగాణ పత్రిక):

పాలకుర్తి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అనారోగ్య బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి అందజేశారు. వివిధ అనారోగ్య సమస్యలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందిన 43 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 24, 55,000 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. అనారోగ్య సమస్యలు ఏ కుటుంబానికైనా అనుకోని ఆర్థిక భారాన్ని మిగులుస్తాయని, ముఖ్యంగా పేద, మధ్యతరగతి



కుటుంబాలు వైద్య ఖర్చులను భరించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. అలాంటి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూత అందించడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ, అవసరమైన వారికి అండగా నిలుస్తోందని అన్నారు అవసరమైన



సహాయ సహకారాలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి భరోసా ఇచ్చారు.పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని, అనారోగ్యంతో బాధపడుతున్న పేద నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని ప్రయివేట్ ఆసుపత్రులపై చర్యలు తీసుకుంటాం

-అదనపు కలెక్టర్ ఎన్. ప్రసన్నాంబ హెచ్చరిక

జగిత్యాల, నవంబర్ 12 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం -- 2010 ప్రకారం తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని నిబంధనలు పాటించని ప్రవేట్ ఆసుపత్రులపై చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ ఎన్. ప్రసన్నాంబ హెచ్చరించారు. జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. ప్రసన్నాంబ అధ్యక్షతన జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ సమావేశం అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో నిర్వహించారు. తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్స్ (రిజిస్ట్రేషన్ అండ్ రెగ్యులేషన్) నిబంధనలు --2022 ప్రకారం క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం--2010 అమలుపై ఈ సమావేశంలో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఎన్. ప్రసన్నాంబ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం --2010 ప్రకారం తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ సమయంలో నమోదు చేసిన వైద్యులు పారామెడికల్ సిబ్బంది మాత్రమే ఆయా ఆసుపత్రుల్లో వైద్య సేవలు అందించాలని స్పష్టం చేశారు. సిబ్బంది ఎవరైనా విధుల నుంచి వెళ్లిపోయినా కొత్తగా వైద్యులు లేదా సిబ్బంది చేరినా సంబంధిత వివరాలను తప్పనిసరిగా రిజిస్ట్రేషన్‌లో అప్‌డేట్ చేయించుకోవాలని ఆదేశించారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో సాధారణ వైద్యం శస్త్రచికిత్సలు ప్రసవాలు తదితర వైద్య సేవలకు వసూలు చేసే ఫీజుల వివరాలను ప్రజలకు కనిపించే విధంగా స్పష్టమైన బోర్డులపై ప్రదర్శించాలని సూచించారు. వైద్యం కోసం వచ్చే నిరుపేదలకు ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు మానవత దృక్పథంతో తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించాలని కోరారు. ఆసుపత్రుల్లో బయోమెడికల్



వ్యర్థాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి. సుజాత మాట్లాడుతూ జిల్లాలో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం అమలవుతున్న తీరును నిబంధనలు పాటించని ఆసుపత్రులపై ఇప్పటి వరకు తీసుకున్న చర్యలను సమావేశానికి వివరించారు. ఈ సమావేశంలో ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ జి. శశికాంత్ రెడ్డి సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ ఎం. శ్రీనివాస్ ఇన్‌చార్జి డెమో ఏనుగంటి రాజేశం హెల్త్ ఎడ్యుకేటర్ రవీందర్ రాథోడ్ జూనియర్ అసిస్టెంట్ వి. సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సౌకర్యాలే లక్ష్యంగా అభివృద్ధి పనులు

-రూ.30 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభం.. సొంత ఖర్చులతో అంబులెన్స్ ఏర్పాటు చేసిన 6వ వార్డు కౌన్సిలర్

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 12,(తెలంగాణ పత్రిక)



రంగారెడ్డి జిల్లా,చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా మరో ముందడుగు పడింది. మున్సిపాలిటీలోని 6వ వార్డు కందవాడలో ప్రభుత్వ నిధులు రూ.30 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య గురువారం ప్రారంభించారు. అదేవిధంగా 6వ వార్డు కౌన్సిలర్ సుచరిత బల్వంత్ రెడ్డి తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన నూతన అంబులెన్స్‌ను కూడా ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రారంభించారు. ప్రజల అవసరాలను గుర్తించి, అత్యవసర సమయాల్లో వైద్య సేవలు అందించేందుకు అంబులెన్స్‌ను అందుబాటులోకి తీసుకురావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. నూతన సీసీ రోడ్డు నిర్మాణంతో స్థానిక ప్రజలకు రాకపోకల ఇబ్బందులు తొలగి మెరుగైన రహదారి సౌకర్యం కలగనుంది. అలాగే అంబులెన్స్ అందుబాటులోకి రావడంతో అత్యవసర వైద్య సేవలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రజలు అభిప్రాయపడ్డారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, వార్డు అభివృద్ధికి ప్రజాప్రతినిధులు కృషి చేయడం అభినందనీయమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సాయం అందించిన ఆమనగల్ కౌన్సిలర్ పాపి శేటి రామన్న

కల్వకుర్తి నవంబర్ 12 తెలంగాణ పత్రిక



వెల్దండ మండలం కుప్పగండ్ల గ్రామానికి చెందిన జిల్లెల్ల మన్నెమ్మ శ్రీనివాస్ దంపతుల కుమార్తె మేఘన వివాహానికి పేదింటి ఆడబిడ్డకు ఆర్థిక సాయం అందజేశారు ప్రముఖ సంఘ సేవకులు ఆమనగల్ మున్సిపాలిటీ. 5 వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రామన్న ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శేఖర్ రామన్న మిత్రమండలి సభ్యులు శీను నాయక్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు అవగాహన పోటీలు విజయవంతం

-జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు



పాలకుర్తి,నవంబర్ 12 (తెలంగాణ పత్రిక):

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ప్రాముఖ్యతను భావి భారత పౌరులైన విద్యార్థులకు తెలియజేసి, వారిలో సామాజిక బాధ్యతను పెంపొందించే ఉద్దేశంతో గురువారం రోజు పాలకుర్తి శాసనసభ నియోజకవర్గ స్థాయి పోటీలు పాలకుర్తి ఉన్నత పాఠశాలలో ఓటరు అవగాహన క్విజ్ , వ్యాసరచన పోటీలను ఘనంగా నిర్వహించారు. పాలకుర్తి మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నరసయ్య ఈ పోటీ ఫలితాలను ప్రకటిస్తూ, నియోజకవర్గ స్థాయిలో గెలుపొందిన విజేతలు తదుపరి జరగబోయే జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలియజేశారు. క్విజ్ పోటీలో బి. సంధ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలకుర్తి , ప్రథమ,ఎం.డి. సనా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెన్నూరు – ద్వితీయ,ఎల్. సంజన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొలనుపల్లి – తృతీయ ,వ్యాసరచన పోటీలో సిహెచ్. కృపజ ఎం జె పి మొండ్రాయి – ప్రథమ, కె. శ్రీశాంతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వల్మిడి – ద్వితీయ, ఎన్. ఉదయశ్రీ టీజీఎమ్ఎస్ గూడూరు – తృతీయ విజేతలుగా నిలిచి జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్లు దేవా నాయక్, పద్మజ, పాలకుర్తి పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానో పాధ్యాయులు ఓరుగంటి రమేష్, మండల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు డాక్టర్ వెంకటేశం, శేఖర్ రెడ్డి, నరేందర్, మండల సీఆర్పీలు మరియు విద్యార్థులు పాల్గొని జిల్లా స్థాయికి ఎంపికైన విజేతలను అభినందించారు.

ఎస్.జి.ఎఫ్ పోటీలకు ముత్తారం విద్యార్థులు

పాలకుర్తి నవంబర్ 12 (తెలంగాణ పత్రిక):



70వ తెలంగాణ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-14 బాలురు ముత్తారం పాఠశాల నుండి సంగారెడ్డి జిల్లాలో నిర్వహించే వాలీబాల్ టోర్న మెంట్, రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీలు అండర్-14 బాలురు ముత్తారం స్కూల్ నుండి ఉదయ్, సాత్విక్ రాష్ట్ర స్థాయి వాలీ బాల్ పోటీలకు ఎంపిక కావడం జరిగింది. వీరిని ప్రధానోపాధ్యాయులు సంజయ్ , వ్యాయామ ఉపాధ్యాయుడు మనోహర్ ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు అభినందించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బాణం

అర్హులైన పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం

-షాద్‌నగర్‌లో నూతన చేయూత పింఛన్ల పంపిణీ.. లబ్ధిదారులకు పింఛన్లు అందజేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 12,(తెలంగాణ పత్రిక)



సామాజిక భద్రతే లక్ష్యంగా, పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పింఛన్లు నిరుపేద కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తున్నాయని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా, షాద్‌నగర్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన నూతన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వృద్ధాప్యం, దివ్యాంగత్వం తదితర కారణాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న అర్హులైన వారికి చేయూత పింఛన్లు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని తెలిపారు. నిరుపేదలకు ఆర్థిక భద్రత కల్పించడంతో పాటు వారి ఆత్మగౌరవంతో కూడిన జీవనానికి ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా తోడ్పాటునందిస్తోందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరాలన్నదే తమ లక్ష్యమని, పింఛన్లతో లబ్ధిదారులకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని వివరించారు. నూతనంగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

బాలల హక్కులు, వ్యక్తిగత భద్రతపై విద్యార్థులకు అవగాహన

-గుడ్ టచ్--బ్యాడ్ టచ్‌పై ప్రత్యేక బోధన

-న్యాయ సేవల వారోత్సవాల్లో భాగంగా కార్యక్రమం



కొత్తగూడెం, నవంబర్ 12: తెలంగాణ పత్రిక



బాలల హక్కుల పరిరక్షణతో పాటు ప్రతి విద్యార్థి వ్యక్తిగత భద్రతపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ సూచించారు. జాతీయ న్యాయ సేవల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న న్యాయ సేవల వారోత్సవాల్లో భాగంగా గురువారం చుంచుపల్లి మండలం రామ్‌నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సురక్షిత బాల్యం అభియాన్‌లో భాగంగా గుడ్ టచ్--బ్యాడ్ టచ్, వ్యక్తిగత భద్రత, ఆపద సమయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు వివరించారు. తమకు ఇబ్బంది కలిగించే పరిస్థితులను గుర్తించి, భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా నమ్మకమైన పెద్దలకు తెలియజేయాలని సూచించారు. అదేవిధంగా బాలల హక్కులు, వాటి పరిరక్షణకు ఉన్న చట్టపరమైన అంశాలను వివరించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అర్హులైన వారికి అందిస్తున్న ఉచిత న్యాయ సేవలు, న్యాయ సహాయం పొందే విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ పావని, సాహితి, పారా లీగల్ వాలంటీర్ జానకిరామ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి సీత తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్పీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్ వాల్ పోస్టర్ ఆవిష్కరణలి

కల్వకుర్తి నవంబర్ 12 తెలంగాణ పత్రిక

బిఆర్ఎస్ పార్టీరాష్ట్ర నాయకులు తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిట బుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన సందర్భంగా ఆర్ ఎస్ పి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 15 నుంచి 21 నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్ వాల్ పోస్టర్ ఆవిష్కరణహైదరాబాద్ కర్మన్ గట్టు లోని ఉప్పల వెంకటేష్ నివాసం లో అవిష్కరించారు ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్ తలకొండపల్లి మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం శుద్ధపల్లి మాజీ ఎంపీటీసీ వెంకటయ్య మంగళపల్లి మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డి ఆర్ఎస్పీ ఫౌండేషన్ డైరెక్టర్ అశ్విన్ కుమార్ బోర్డు సభ్యులు బండగల చందు కిరణ్ సింగపాకుల రాము మహేష్ కోప్పు యాదగిరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

-కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశాలు

కామారెడ్డి, నవంబర్ 12 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డిజిల్లాలో వి.బి.జి. రామ్ జి పథకం పనుల పురోగతి, తాగునీటి సరఫరా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందించేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని, నీటి సమస్యలు తలెత్తే ప్రాంతాలను గుర్తించి తగిన పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని, మంజూరైన ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి అర్హులైన లబ్ధిదారులు త్వరితగతిన ఇళ్లను పూర్తి చేసుకునేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నిర్మాణ దశల వారీగా పురోగతిని సమీక్షిస్తూ, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే వి.బి.జి. రామ్ జి పథకం కింద చేపడుతున్న పనులను నిర్దేశిత లక్ష్యాల మేరకు వేగవంతం చేయాలని, కూలీలకు ఉపాధి కల్పించేలా పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ప్రజలకు పూర్తిస్థాయిలో అందేలా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దామోదర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ విజయపాల్ రెడ్డి, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు, జిల్లా పంచాయతీ అధికారి మురళి, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

పీసీపీఎన్‌డీటీ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి

-జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏంజెలా ఆల్ఫ్రెడ్

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 12:





జిల్లాలో గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలను పూర్తిగా అరికట్టేందుకు పీసీపీఎన్‌డీటీ. చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏంజెలా ఆల్ఫ్రెడ్ అధికారులకు సూచించారు.జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయి పీసీపీఎన్‌డీటీ సలహా కమిటీ సమావేశం డీఎంహెచ్ఓ డాక్టర్ ఏంజెలా ఆల్ఫ్రెడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో పీసీపీఎన్‌డీటీ చట్టం అమలు తీరు, స్కానింగ్ కేంద్రాల నిర్వహణ, నిబంధనల పాటింపు తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా కమిటీ ఒక నూతన స్కానింగ్ కేంద్రం రిజిస్ట్రేషన్‌కు ఆమోదం తెలిపింది. అలాగే పీసీపీఎన్‌డీటీ విభాగం పనుల నిర్వహణను మరింత సులభతరం చేసేందుకు కంప్యూటర్‌తో పాటు ప్రింటర్‌ను కొనుగోలు చేయాలని కమిటీ నిర్ణయించింది.ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ. గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ చేయడం చట్టరీత్యా నేరమని, ఈ నేరానికి పాల్పడిన వారికి జైలు శిక్షతో పాటు జరిమానా విధించే అవకాశం ఉందని తెలిపారు. జిల్లాలోని అన్ని స్కానింగ్ కేంద్రాలు తప్పనిసరిగా నిబంధనలను పాటించాలని ఆదేశించారు. స్కానింగ్ కేంద్రాల్లో తప్పనిసరిగా పీసీపీఎన్‌డీటీ చట్టానికి సంబంధించిన రికార్డులు, రిజిస్టర్లు, ఫారాలు సక్రమంగా నిర్వహించాలి చట్టానికి సంబంధించిన యాక్ట్ బుక్ అందుబాటులో ఉంచాలి.పీసీపీఎన్‌డీటీ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను ప్రజలకు కనిపించే విధంగా ప్రదర్శించాలి. స్కానింగ్ పరీక్షల ధరల వివరాలను ప్రదర్శించాలి సంబంధిత వైద్యుల పేర్లు, అర్హతల వివరాలను ఆసుపత్రి ప్రాంగణంలో స్పష్టంగా ప్రదర్శించాలి. నిబంధనలు ఉల్లంఘించే స్కానింగ్ కేంద్రాలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మాతృ మరణాలపై సమీక్ష అనంతరం డీఎంహెచ్ఓ డాక్టర్ ఏంజెలా ఆల్ఫ్రెడ్ అధ్యక్షతన మాతృ మరణాల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నెరెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నమోదైన ఒక మాతృ మరణ కేసును కమిటీ సమగ్రంగా సమీక్షించింది.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ. గర్భిణీలను గర్భధారణ ప్రారంభ దశలోనే గుర్తించి నమోదు చేయాలని, హైరిస్క్ గర్భిణీలను ముందుగానే గుర్తించి ప్రత్యేక వైద్య పర్యవేక్షణలో ఉంచాలని సూచించారు. గర్భిణీలు వైద్యుల సూచనల మేరకు ఐరన్ మరియు ఫోలిక్ యాసిడ్ ఐఎఫ్ఏ మాత్రలను క్రమం తప్పకుండా వినియోగించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. గర్భిణీలకు సకాలంలో అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించడం, రక్తహీనత నివారణకు చర్యలు తీసుకోవడం, ప్రమాదకర గర్భధారణ లక్షణాలను ముందుగానే గుర్తించి మెరుగైన వైద్య సేవలు అందించడం ద్వారా మాతృ మరణాలను నివారించవచ్చని కమిటీ సూచించింది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్వో ప్రోగ్రాం ఆఫీసర్ నాగేంద్రబాబు, డాక్టర్ ఎం సుగుణ గైనకాలజీ ప్రొఫెసర్ జి జి హెచ్ సిరిసిల్ల, డాక్టర్ సంగీతారెడ్డి సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ ఏరియా హాస్పిటల్ వేములవాడ, డాక్టర్ పరమేష్ పీడియాట్రిషన్, రజినీకాంత్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, డాక్టర్ సిహెచ్ సంతోష్ ఐఎంఏ సిరిసిల్ల ప్రతినిధులు,సిహెచ్ భాస్కర్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, వైద్యాధికారి చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల సేవలు వినియోగించుకోవాలి



-పిల్లలను రోజూ కేంద్రాలకు పంపాలి

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

-తంగళ్లపల్లి మండలం పద్మనగర్ అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 12:





జిల్లాలో తంగళ్ళపల్లి మండలం అంగన్వాడీ కేంద్రాల సేవలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు.తంగళ్లపల్లి మండలం పద్మ నగర్ అంగన్వాడీ కేంద్ర నిర్మాణ పనులు పూర్తికాగా, గురువారం జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై భవనాన్ని ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ. ప్రతి రోజూ తల్లిదండ్రులు బాధ్యతగా తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు క్రమం తప్పకుండా పంపాలని సూచించారు. పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఇప్పటి నుంచే సరైన పోషకాహారం అందించాలని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు నిత్యం పంపించడంతో పిల్లలకు పోషకాహారం అందుతుందని, ఆట, పాటలు బొమ్మల ద్వారా విద్య బుద్దులు చెపుతారని వివరించారు. అంగన్వాడి కేంద్రాన్ని ఆహ్లాదకరంగా తీర్చిదిద్దారని కొనియాడారు.. సామ్, మామ్ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. తీవ్రమైన పోషకాహార లోపం, మధ్యస్థ తీవ్ర పోషకాహార లోపం, తీవ్రమైన తక్కువ బరువు, మధ్యస్థ తక్కువ బరువు ఉన్న పిల్లలకు ప్రత్యేక శ్రద్ధ పెట్టి.. అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహారం అందిస్తారని వివరించారు. వారికి బాలామృతం ప్లస్ పంపిణీ చేస్తున్నామని తెలిపారు.ప్రతి మంగళవారం పది నిమిషాలు కార్యక్రమాన్ని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. కేంద్రాల సేవలు, వసతులు మెరుగు పరచడం, పోషకాహారం పంపిణీ, బాలల హక్కుల రక్షణ, వసతుల పెంపు తదితర అంశాలపై కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, ఇంచార్జి తహసీల్దార్ మురళి, ఎంపీడీఓ రమేష్, సర్పంచ్ మోర నిర్మల తదితరులు పాల్గొన్నారు.

లిఖిత పూర్వక హామీ ఇచ్చే వరకు సమ్మె ఆగదు ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు



రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 12:



జాతీయ ఆరోగ్య మిషన్ ఎన్ హెచ్ ఎం పరిధి లో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నిరవధిక సమ్మె గురువారం నాటికి 31 వ రోజుకు చేరుకుంది. ఉద్యోగాల క్రమబద్ధీకరణ, సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత పై ప్రభుత్వం లిఖితపూర్వక హామీ ఇచ్చే వరకు సమ్మె ను విరమించబోమని ఉద్యోగు లు స్పష్టం చేశారు.ప్రజారోగ్య వ్యవస్థ లో కీలక సేవలు అందిస్తున్న ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను అందరినీ వెంటనే క్రమబద్ధీకరించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు చేసే పనినే తామూ చేస్తున్నా వేతనం, సేవా నిబంధనల్లో వ్యత్యాసం ఉండటం అన్యాయమని వాదిస్తు న్నారు.సమాన పనికి సమాన వేతనం అమలు, వంటి డిమాండ్లు ఉద్యమం లో ప్రధానమైనవి.రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు తమ డిమాండ్ల నెరవేర్పు కోసం వరుసగా నిరసనలు నిర్వహిస్తున్నారు. నల్ల బెలూన్ల తో ర్యాలీ నిర్వహించి, ప్రజలకు తమ సమస్యలపై అవగాహన కల్పించారు.ఉద్యోగ భద్రత లేకుండా ఎన్నో ఏళ్లుగా సేవలు అందిస్తున్నామని, ప్రభుత్వం మౌఖిక హామీలతో సరిపెట్టకూడదని సమ్మె లో పాల్గొంటున్న ఉద్యోగులు కోరుతున్నారు.లిఖితపూర్వక హామీ ఇచ్చే వరకు ఆందోళనను కొనసాగిస్తామని అన్నారు.సమ్మె దీర్ఘకాలం కొనసాగడం తో గ్రామీణ ప్రాంతాల్లో టీకాలు, గర్భిణుల కు వైద్య సేవలు, ఇతర ప్రజారోగ్య కార్యక్రమాలకు అంతరాయం ఏర్పడుతోంది. ఎన్.హెచ్.ఎం ఉద్యోగుల సమస్యల పై వెంటనే చర్చలు జరిపి, న్యాయమైన పరిష్కారం అందించాలని ఎన్ హెచ్ ఎం జేఏసీ నాయకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

బోనస్ అడిగితే ఉద్యోగాల నుంచి తొలగింపులా

-శోదా యాజమాన్యంపై కార్మిక సంఘాల ఆగ్రహం
-మూడో రోజుకు చేరిన ఓబీ కాంట్రాక్టు కార్మికుల నిరసన దీక్ష
-జేఏసీకి చెందిన నలుగురి తొలగింపు ప్రకటనపై మండిపాటు..
-సింగరేణి యాజమాన్యం జోక్యానికి డిమాండ్

కొత్తగూడెం: నవంబర్ 12 తెలంగాణ పత్రిక

శ్రమకు తగిన ప్రతిఫలం, న్యాయమైన హక్కులు కల్పించాలని కోరితే ఉద్యోగాల నుంచి తొలగిస్తారా? కార్మికుల గొంతు నొక్కే ప్రయత్నాలను సహించేది లేదని వివిధ కార్మిక సంఘాల నాయకులు హెచ్చరించారు. వికేసీఎం ఓపెన్‌కాస్ట్‌లో శోదా కంపెనీ ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఓబీ కాంట్రాక్టు కార్మికులు చేపట్టిన విధుల బహిష్కరణ, నిరసన దీక్ష మూడో రోజుకు చేరుకుంది. 11 కార్మిక సంఘాలతో ఏర్పాటైన జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ ఆందోళనకు మరింత ఆజ్యం పోస్తూ ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న జేఏసీకి చెందిన నలుగురు కార్మికులను ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నట్లు యాజమాన్యం నోటీసు బోర్డులో ప్రకటించడం తీవ్ర వివాదానికి దారితీసింది. కార్మికుల సమస్యలను పరిష్కరించాల్సింది పోయి ఉద్యమ నాయకులపై వేటు వేయడం ఏమిటని సంఘాల నాయకులు ప్రశ్నించారు.

బోనస్‌తో పాటు న్యాయమైన హక్కుల కోసం పోరాటం

కార్మికులకు 20 శాతం బోనస్ చెల్లించాలని, ఇతర ఓబీ ప్రైవేటు కంపెనీల్లో అమలు చేస్తున్న విధంగా వేతనాలు అందించాలని జేఏసీ డిమాండ్ చేస్తోంది. రోజుకు రూ.950 చొప్పున 26 రోజుల వేతనం చెల్లించాలని, ఆదివారాలు పనిచేసిన వారికి రెట్టింపు వేతనం ఇవ్వాలని కోరుతోంది. తమ హక్కుల సాధన కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న కార్మికులను భయభ్రాంతులకు గురిచేసే చర్యలు



మానుకోవాలని యాజమాన్యానికి హితవు పలికారు.

11 అంశాలపై జేఏసీ డిమాండ్లు

కార్మికులకు 20 శాతం బోనస్ చెల్లించడంతో పాటు రోజుకు రూ.950 వేతనం చొప్పున 26 రోజుల పని దినాలకు జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆదివారం విధులు నిర్వహించే వారికి రెట్టింపు వేతనం, 26 రోజులు పనిచేసిన వారికి వేతనంతో కూడిన రెండు సెలవులు కల్పించాలని కోరారు. ప్రతి నెలా వేతన చీటీలు అందజేయడంతో పాటు ఏడో తేదీలోపు జీతాలు చెల్లించాలన్నారు. బ్లాస్టింగ్ కార్మికులకు నైపుణ్య కార్మికుల వేతనాలు, ఆదివారం రెట్టింపు వేతనం, రాత్రి విధుల అదనపు భత్యం చెల్లించాలని డిమాండ్ చేశారు. తొలగిస్తున్నట్లు ప్రకటించిన నలుగురు కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, శోదా శిబిరంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ పరిష్కరించాలని స్పష్టం చేశారు. కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు, సౌకర్యాలు కల్పించి తగిన రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.

సింగరేణి యాజమాన్యం తక్షణమే జోక్యం చేసుకోవాలి

దీక్షా శిబిరాన్ని సందర్శించిన ఏఐటీయూసీ కాంట్రాక్టు విభాగం కొత్తగూడెం ప్రాంతీయ కార్యదర్శి జి. వీరస్వామి, ఐఎన్‌టీయూసీ నాయకులు జెట్టి మోహన్, ఐఎఫ్‌టీయూ ప్రాంతీయ కార్యదర్శి ఎన్. సంజీవ్, సీఐటీయూ నాయకులు నాగయ్య, బీఎంఎస్ నాయకులు రఘు, డీడబ్ల్యూఎస్ నాయకులు బాచి, టీబీజీకెఎస్ నాయకులు హైమద్, హెచ్ఎంఎస్ నాయకులు బాజీ, టీయూసీఐ నాయకులు చంద్రశేఖర్, టీఎన్‌టీయూసీ నాయకులు కోటేశ్వరరావు, సీకేహెచ్‌పీఎస్ నాయకులు రామచందర్ మాట్లాడుతూ కార్మికుల డిమాండ్లు న్యాయమైనవని పేర్కొన్నారు. యాజమాన్యం కక్షపూరిత వైఖరిని విడనాడి తొలగింపు ప్రకటనను వెంటనే వెనక్కి తీసుకోవాలని, నలుగురు కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో సింగరేణి యాజమాన్యం తక్షణమే జోక్యం చేసుకుని కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే అన్ని కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలను ఐక్యం చేసి ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మార్షల్ శ్రీను, భూక్య మోహన్, సతీష్, జి. వెంకటేశ్వరరావు, ఎస్. అశోక్, పి.ఎల్. సురేష్, ప్రమోద్, పాషా, రమేష్, కోటి, జోజి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల ప్రధాన డిమాండ్లు

తొలగింపు ప్రకటనను వెనక్కి తీసుకుని నలుగురిని విధుల్లోకి తీసుకోవాలి. 20 శాతం బోనస్ చెల్లించాలి. రోజుకు రూ.950 చొప్పున 26 రోజుల వేతనం ఇవ్వాలి. ఆదివారం విధులకు రెట్టింపు వేతనం చెల్లించాలి. 26 రోజుల పనికి రెండు వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలి. ప్రతి నెలా వేతన చీటీలు అందించాలి. ఏడో తేదీలోపు జీతాలు చెల్లించాలి. బ్లాస్టింగ్ కార్మికులకు నైపుణ్య కార్మికుల వేతనాలు చెల్లించాలి. రాత్రి విధుల అదనపు భత్యం ఇవ్వాలి. చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు, రక్షణ చర్యలు అమలు చేయాలి. శోదా శిబిరంలోని కార్మికుల సమస్యలన్నీ పరిష్కరించాలి. వికేసీఎం కాంట్రాక్టు కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ సమితి

భూముల రీసర్వే పై రైతులకు సమాచారం ఇవ్వాలి

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
-తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లిలో భూముల రీ సర్వే పరిశీలన

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 12:

జిల్లాలో తంగళ్ళపల్లి మండలం భూముల రీసర్వే పై రైతులకు సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లిలో కొనసాగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.రీ సర్వే ప్రక్రియ చేపడుతున్న బృందం





భూముల వివరాలను ఖచ్చితత్వంతో సేకరించాలని, రైతులకు భూముల రీ సర్వేపై అవగాహన కల్పించాలని సూచించారు. రైతుల సమక్షంలో భూముల రీ సర్వే ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో సర్వే పకడ్బందీగా పూర్తి చేయాలని తెలిపారు. సమావేశంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ శ్రీనివాస్, ఇంచార్జి తహసీల్దార్ మురళి తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట:ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

-విష్ణుపురం గ్రామంలో మహిళా సమైక్య భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

పాలకుర్తి,నవంబర్ 12 (తెలంగాణ పత్రిక):

పాలకుర్తి మండలంలోని విష్ణుపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన మహిళా సమైక్య భవనాన్ని స్థానిక సర్పంచ్ అనూష రవి తో కలిసి పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిళా సమైక్య భవనాన్ని ప్రారంభించి మహిళా సంఘాల సభ్యులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి ఆర్థికంగా, సామాజికంగా స్వావలంబన సాధించాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.





మహిళా సంఘాలు గ్రామీణ ప్రాంతాల్లో మహిళల ఐక్యతకు, ఆర్థిక అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.మహిళా సంఘాల ద్వారా పొదుపు అలవాట్లు పెంపొందించు కోవడంతో పాటు, బ్యాంకు రుణాలు, స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలని సూచించారు. మహిళా సమైక్య భవనాలు కేవలం సమావేశాలకే పరిమితం కాకుండా మహిళల అభివృద్ధికి, వారి సమస్యల చర్చకు, నూతన ఆలోచనలకు వేదికలుగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ మహాసభల ప్రచార రథాన్ని ప్రారంభించిన డబ్బికార్ మల్లేష్





మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 12:(తెలంగాణ పత్రిక):-

నల్లగొండలో నిర్వహించనున్న ఏఐకేఎస్ జాతీయ మహాసభల సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ ప్రచారజాతను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ జాతీయ మహాసభల గురించి డివిజన్ వ్యాప్తంగా మూడు ప్రచార జాతాలు తిరుగుతాయని ప్రజలకు జాతీయ మహాసభల గురించి వివరిస్తారని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేయడం, రైతుల సమస్యల పరిష్కారం వంటి అంశాలపై సుదీర్ఘ చర్చలు జరనున్నాయని అదేవిధంగా రైతాంగ ఉద్యమాలకు రూపకల్పన చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్, పట్టణ కార్యదర్శి మల్లు గౌతమ్ రెడ్డి, నాయకులు కోడిరెక్క మల్లయ్య, కేశవులు రవి, గోవిందరెడ్డి పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన వార్డు సభ్యులు



ముధోల్:12నవంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని స్థానిక అంగ న్వాడీ కేంద్రాన్ని వార్డు సభ్యులు ధర్మపురి రాణి – శ్రీనివాస్ గురువా రం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం,పారిశుద్ధ్య నిర్వహణ పిల్లల హాజరు తదితర అంశాలను పరిశీలించారు.చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలన్నారు. అంగ న్వాడీ కేంద్రంలో పరిశుభ్రత పాటించే విధంగా చూసుకోవాలన్నారు. అదే విధంగా గర్భిణులకు, బాలింతలకు విధిగా పోషకారాన్ని అందే విధంగా చూడాలని పేర్కొన్నారు.

గోసేవలో పోతంగల్ లయన్స్ క్లబ్ సభ్యుల సేవాభావం

-దాత బండారి హన్మండ్లు సెట్



పోతంగల్ తెలంగాణ పత్రిక నవంబర్ 12.

పోతంగల్ లయన్స్ క్లబ్ సభ్యులు లయన్ బండారి హన్మండ్లు సెట్ బోధన్ ఏకచక్ర గోశాలకు 120 గడ్డిమోపులను తరలించారు. గోవుల సంరక్షణ, పోషణకు తమవంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో లయన్స్ క్లబ్ సభ్యులు ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు మాట్లాడుతూ.... గోవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మూగజీవాలకు ఆహారం అందించడం గొప్ప సేవా కార్యక్రమమని పేర్కొన్నారు. సమాజ సేవలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని తెలిపారు. గోశాల నిర్వహణకు సహకరించిన లయన్స్ క్లబ్ సభ్యులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పోతంగల్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సూదం లక్ష్మణ్ కార్యదర్శి నాగయ్య ట్రెజరర్ పంచరెడ్డి అనిల్ జోన్ చైర్మన్ సీతలే రమేష్ తన్నూరు సుబ్బారావు కోఆర్డినేటర్ పల్లంపాటి శ్రీధర్ లైన్స్ సభ్యుల బండారి హన్మండ్లు సెట్ గంగాధర్ పుప్పాల అభిషేక్ జగన్నాథ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

కల్తీ ఆహారం విక్రయించే హోటళ్లపై చర్యలు తీసుకోవాలి : ఏఐవైఫ్

కరీంనగర్ జిల్లా నవంబర్ 12 (తెలంగాణ పత్రిక)



కరీంనగర్ జిల్లాలో కల్తీ ఆహార పదార్థాలు విచ్చలవిడిగా నాణ్యత లేని ఆహార పదార్థాలు విక్రయిస్తున్న హోటళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏ ఐ వై ఎఫ్ నగర ప్రధాన కార్యదర్శి కాల్వ శ్రీనివాసు యాదవ్ రిమాండ్ చేశారు ఈ మేరకు గురువారం ఫుడ్ సేఫ్టీ కార్యాలయంలోని అధికారి రోహిత్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు జిల్లాలోని హోటల్లు రెస్టారెంట్లపై తనిఖీలు నిర్వహించి కల్తీ నిర్ధారణ అయితే సంబంధిత హోటళ్లను సీజ్ చేసి మూసివేయాలని కోరారు.

గర్వకారణం.. జర్నలిజం రంగంలో మరో మైలురాయి

ముధోల్: 12నవంబర్(తెలంగాణ పత్రిక)



తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ (TUWJU) ఆధ్వర్యంలో హైదరాబాద్ పట్టణంలోని శాంతి నగర్ లో నిర్వహించిన 10వ వార్షికోత్సవ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. దీంతో 'నిషాన్-ఎ-సహాఫత్' అవార్డుల ప్రదానోత్సవంలో భాగంగా ముధోల్ నియోజకవర్గ టీటీ న్యూస్ రిపోర్టర్ అబ్దుల్ బషీర్ ప్రతి ష్ఠాత్మకమైన నిషాన్-ఎ-సహాఫత్ అవార్డును తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ (టి యు డబ్ల్యూ జేయు),టిబ్రీమ్స్ చైర్మన్ ఫహీం ఖురేషీ చేతుల మీదుగా బషీర్ ఈ అవార్డును అందుకున్నారు. జర్నలిజం రంగంలో నా కృషిని గుర్తించి ఈ అవార్డుతో సత్కరించ డం ఎంతో ఆనందంగా, గర్వంగా ఉందన్నారు.ప్రజల పక్షాన నిలుస్తూ, నిజాన్ని నిర్భయంగా వెలికితీస్తూ,సమాజ హితం కోసం నా కలం నిరంతరం కొనసాగుతుందన్నారు.ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్, కల్వకుంట్ల కవిత, వక్ఫ్ బోర్డు చైర్మన్ ఇస్మతుల్లా హుస్సేనీ, మాజీ ఎమ్మెల్సీ, మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ సలీం ఖురేషీ, పాత్రికేయులు తదితర ప్రముఖులు హాజరయ్యారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బలం

యోగ సాధనే బలమైన ఆరోగ్యం : యోగ సంస్థాన్ పిట్లం





సంస్కార్ విద్యాలయ లో యోగ సంస్థాన్ వారు విద్యార్థులకు ఆరోగ్యం ఆవశ్యకత, సూ ర్య నమస్కారాలు, ఆసనాలు వేయడం, ఆరో గ్యంగా ఉండేందుకు పాటించాల్సిన దిన చర్యలు సూచించారు.. చిన్నప్పటి నుండి యో గ ను దైనందిన జీవితంలో ప్రధాన భాగంగా అలవర్చుకోవా లన్నారు.. ఈ కార్యక్రమం లో యోగ సంస్థాన్ సాధకులు శ్రీనివాస్ ంజ సిల్వ్ పిట్లం, దత్తాత్రేయ, శ్రీనివాస్ గార్లు, సంస్కార్ విద్యాలయ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు...

రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

-టీజేఎస్ నియోజకవర్గ ఇంచార్జీ సర్దార్ వినోద్ కుమార్



ముధోల్:12నవంబర్(తెలంగాణ పత్రిక)

రైతులు వరి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గ టీజేఎస్ ఇంచార్జీ సర్దార్ వినోద్ కుమార్ అన్నారు. గురువారం ముధోల్ మండలంలోని రువ్వి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ సర్దార్ కృనాల్ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి 2461, ది గ్రేడ్ ధాన్యానికి 2441 మద్దతు ధర ప్రకటించింది అన్నారు. ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని అన్నారు. సన్న రకం ధాన్యానికి క్వింటాల్ రూ. 500 అదనంగా చెల్లిస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా టీజేఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ సర్దార్ వినోద్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతు సంక్షేమానికి నిరంతరంగా కృషి చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం గురు చరణ్, సీసీ గంగారెడ్డి, వీఓఏ సరిత, ఉపసర్పంచ్ దిగంబర్, మాజీ ఉప సర్పంచ్ జాదవ్ పీర్ సింగ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

నిరుపేద ఇంటి నిర్మాణానికి సిమెంటు అందజేసిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



కల్వకుర్తి నవంబర్ 12 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామ వాస్తవ్యులు మల్లికేడి నాగేశ్వర్ కి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్, ఉప్పల వెంకటేష్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఇంటి నిర్మాణం ఫినిషింగ్ కొరకు సిమెంట్ ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల-శ్రీశైలం యాదవ్, ఉప సర్పంచ్ సప్పిడి ఆంజనేయులు, మాజీ ఎంపిటిసి కటికల యాదయ్య, రాంపూర్ చెరువు జనరల్ సెక్రెటరీ చిలుకం శేఖర్, మాజీ వార్డు సభ్యులు మీసాల ఆంజనేయులు, యువ నాయకులు: రొయ్యల రమేష్, కటికల యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గ నియమం

రాయికల్ మండల నవంబర్ 12(తెలంగాణ పత్రిక):



జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని గంగమ్మ గుడి ఆ పార్క్ నూతన కార్యవర్గాని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. నూతన అధ్యక్షులుగా సోమనారాయణరెడ్డి, ఉపాధ్యక్షులుగా ఓరగంటి లక్ష్మణ్, పెండం శంకర్, ప్రధాన కార్యదర్శిగా దాసరి నవీన్, కోశాధికారిగా అనుపురం నాగేశ్వర్ గౌడ్, సభ్యులుగా చంద్రగంటి రవీందర్, కొక్కు గంగారెడ్డి, చందనగిరి నరేందర్, సిరికొండ రాజేష్ లను ఎన్నుకున్నారు.. గ్రామ పెద్దలు, నాయకులు కమిటీ కార్యవర్గ సభ్యులను అభినందించారు.. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ మరి పెళ్లి శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, గ్రామ సేవాసమితి అధ్యక్షులు ప్రతాపరెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ సేవా సమితి కార్యవర్గ సభ్యులు, గ్రామ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధిపై సమీక్ష సమావేశం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 12: (తెలంగాణ పత్రిక): -





నల్గొండ జిల్లా వేములపల్లి మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి కార్యక్రమాలు, సామర్థ్యవృద్ధి కార్యక్రమాల అమలుపై నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల పురోగతి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, గ్రామాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, సామర్థ్య వృద్ధి కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు, గ్రామాల సమగ్ర అభి వృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే బిఎల్ఆర్ సూచించారు. అభివృద్ధి పనుల అమలులో నాణ్యత, పారదర్శకతకు ప్రాధాన్యతనిస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో మండల అధికారులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహనే ప్రజాస్వామ్య పరిరక్షణకు పునాది!

-భావి ఓటర్లకు ఎన్నికల ప్రక్రియపై చైతన్యం
-ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో వ్యాసరచన, క్విజ్ పోటీలు
-విజేతలకు నియోజకవర్గ, జిల్లా స్థాయిలో పోటీలు.
-జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా అవార్డులు

నంగునూరు, నవంబరు 12(తెలంగాణ పత్రిక):





ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతం కావాలంటే ప్రతి పౌరుడికి ఓటు హక్కుపై సంపూర్ణ అవగాహన ఉండా లని, ముఖ్యంగా భావి ఓటర్లుగా ఎదుగుతున్న విద్యార్థి దశ నుంచే ఎన్నికల ప్రక్రియ, ఓటరు నమోదు, ఓటు వినియోగంపై చైతన్యం కల్పించడం అవసరమని సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపా లపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రధానాచా ర్యులు బూరం అభినవ్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్య ంలో ఓటు విలువను విద్యార్థులకు తెలియజేసే లక్ష్యంతో కళాశాలలో వ్యాసరచన, ప్రశ్నావళి (క్విజ్) పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి, సిద్దిపేట జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సూచనల ప్రకారం విద్యాసంస్థల్లో ఎన్నికల అక్షరాస్యత సామాజిక వేదికలను ఏర్పాటు చేసి ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 'భారతదేశం – ఎన్నికలు' అనే అంశంపై విద్యార్థు లకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థ, ఎన్నికల నిర్వహణ విధానం, ఓటరుగా నమోదు చేసుకునే ప్రక్రియ, ఓటు హక్కు ప్రాధాన్యత, ఎన్నికల్లో ఓటు వినియోగం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించా రు. ముఖ్యంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎంల) ద్వారా ఓటు వేసే విధానం, ఎన్నికల ప్రక్రియలో ఓటర్ల పాత్రను వివరించారు. విద్యార్థుల్లో ఎన్నికల పట్ల ఆసక్తి పెంపొందించడంతో పాటు బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడం, భవిష్యత్తులో ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా వారిని చైతన్యపరచడం ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని కళాశాల ప్రధానాచార్యులు అభినవ్ వివరించారు. ఈ పోటీల్లో విద్యార్థినీ, విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచి మొదటి రెండు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు తదుపరి శాసన సభ నియోజకవర్గ స్థాయిలో, అనంతరం జిల్లా స్థాయిలో వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించను న్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు జాతీయ ఓటరు దినోత్సవం సందర్భ ంగా అవార్డులు అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల అధిపతులు సయ్యద్ షాహేబాజ్, పాతూరి శ్రీనివాస రెడ్డి, వేముల రామకృష్ణ, వై. రాజు, ఏవో రాజేష్‌తో పాటు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పోటీల్లో విజేతలైన విద్యార్థులను అభినందించారు.

కార్తీక మాసంలో ఏ తిథి రోజున ఏం చేయాలి

-లెక్చరర్ వైద్య ఉమాశేషారావు

కామారెడ్డి ,నవంబర్ 12,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



దీపావళి మరుసటి రోజు నుంచిమొదలయ్యేకార్తీక మాసం అన్ని మాసాల్లో కెల్లా విశి ష్టమైనదని మొట్టమొదట వశి ష్ట మహర్షి జనక మహారాజుకు చెప్పాడని పురాణోక్తి.న కార్తీక సమో మాసో న శాస్త్రం నిగమా త్పరమ్, నారోగ్య సమము త్సాహం న దేవః కేశవాత్పరః కార్తీకమాసంలోని ప్రతీ రోజు పుణ్యప్రదమే. ఒక్కో రోజుకు ఒక్కో రకమైన విశిష్టత ఉంది.. ఈ మాసంలో ఏ తిథిలో ఏమి చేయాలో తెలుసుకుందాం.కార్తీకశుద్ధపాడ్యమి, తెల్లవారుజా మునే లేచి, స్నానం చేసి గుడికి వెళ్లాలి.. కార్తీక వ్రతాన్ని నిర్వి ఘ్నంగా చేసేట్టుగా అనుగ్రహిం చమని ప్రార్థించి, సంకల్పం చెప్పుకొని, ఆకాశదీపా న్నిసందర్శిం చుకోవాలి.విదియ సోదరి ఇంట ఆమె చేతి భోజనం చేసి, కానుకలు ఇచ్చి రావాలి.ఇలాం టివారికి యమగండం తప్పు తుందంటారు. తదియఅమ్మవారికి కుంకుమ పూజ చేయా లి.చవితి నాగుల చవితి సం దర్భంగా సుబ్రహ్మణ్యేశ్వరుని పూజించాలి. పుట్టలో పాలు పోయాలి.పంచమి దీనిని జ్ఞాన పంచమి అంటారు. ఈ రోజున సుబ్రహ్మణ్యేశ్వరుని పూజిస్తే జ్ఞానవృద్ధికలుగుతుంది. షష్ఠి ఈరోజున బ్రహ్మచారి అర్చకుని కి ఎర్ర గడుల కండువాను దా నం చేస్తే సంతాన ప్రాప్తి కలుగు తుంది.సప్తమి ఎర్రని వస్త్రంలో గోధుమలు పోసి అర్చకునికి దానం ఇస్తే ఆయుఃవృద్ధి ప్రాప్తి స్తుంది.అష్టమి ఈరోజున చేసే గోపూజ మంచి ఫలితాలను ఇస్తుంది. దీన్ని గోపాష్టమి అని కూడా అంటారు.నవమి నేటి నుంచి మూడు రోజుల పాటు విష్ణు త్రిరాత్ర వ్రతాన్ని ఆచరిం చాలి.దశమి నేడు రాత్రిపూట విష్ణుపూజచేయాలి.ఏకాదశి

దీన్నే బోధనైకాదశి అంటారు. ఈరోజున విష్ణుపూజ చేస్తే సద్గ తులుకలుగుతాయి.ద్వాదశి :

ఈరోజు క్షీరాబ్ధి ద్వాదశి అంటా రు. సాయంకాలం ఉసిరి, తుల సి మొక్కల వద్ద విష్ణుపూజ చే సి, దీపాలను వెలిగించాలి. దీం తోసర్వపాపహర ణంఅవుతుంది.త్రయోదశి సాలగ్రామ దానం చేస్తేకష్టాలుదూరమవుతాయి.చతుర్దశి పాషాణ చతుర్దశి వ్రతం చేసుకుంటే మంచిది. కార్తీక పూర్ణిమ కార్తీక మాసం లోకెల్లా అతి పవిత్రమైన రోజు. ఈరోజున నదీస్నానం చేసి, శివాలయం వద్ద జ్వాలాతోరణ దర్శనంచేసుకోవాలి. ఈరోజున సత్యనారాయణ వ్రతం చేస్తే సర్వపాపాలూ తొలగిపోతాయికార్తీకబహుళపాడ్యమిఆకుకూర దానం చేస్తే మంచిది.విదియ వనభోజనాలు చేయడానికి అనువైనరోజుతదియపండితులు, గురువులకు తులసి మా లను సమర్పిస్తే తెలివితే టలు పెరుగుతాయి.చవితి రోజంతా ఉపవాసం చేసి, సాయంకాలం గరికతో గణపతిని పూజించా లి. ఆ గరికను దిండు కింద పెట్టుకుని పడుకుంటే పీడకల లుపోతాయి.పంచమిచీమలకు నూకలు చల్లడం, శునకా లకు అన్నం పెట్టడంమంచిది. షష్ఠి గ్రామదేవతలకు పూజ చేయాలిసప్తమి జిల్లేడు పూల దండను శివునికి సమర్పిం చాలి.అష్టమి కాలభైర వాష్టకం చదివి, గారెల దండను భైరవు డికి శునకం సమర్పిస్తే ధనప్రా ప్తి కలుగుతుందినవమి వెండి లేదా రాగి కలశంలో నీరు పో సి, పండితునికి దానమిస్తే పితృదేవతలుసంతోషిస్తారు. దశమి అన్నదానం చేస్తే విష్ణు వు సంతోషించి, కోరికలు తీరు తాయి.ఏకాదశి విష్ణు ఆల యంలో దీపారాధ న, పురాణ శ్రవణం, పఠనం, జాగరణ చేస్తే మంచి ఫలితాలుంటాయి.ద్వాదశి అన్నదానం లేదా స్వ యంపాకం సమర్పిస్తే శుభం. త్రయోదశి ఈరోజున నవగ్ర హారాధన చేస్తే గ్రహదోషాలు తొలగిపోతా యి. చతుర్దశి ఈరోజున మాస శివరాత్రి. కాబట్టి శివారాధన, అభిషేకం చేస్తే అపమృత్యు దోషాలు, గ్రహబాధలు తొలగుతాయి. అమావాస్య పితృదేవ తల పే రుతో అన్నదానం చేస్తే పెద్దల కు నరకబాధలుతొలగుతాయి.

సహాయ హస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిన్ననాటి మిత్రుడి కుటుంబానికి ఆపన్నహస్తం

రాయికల్ మండల నవంబర్ 12(తెలంగాణ పత్రిక):



జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన కల్లెడ కృష్ణ ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబానికి అండగా నిలిచేందుకు చిన్ననాటి స్నేహితులు ముందుకొచ్చారు. మానవత్వంతో స్పందించిన 2002--03 విద్యా సంవత్సరంలో రాయికల్ ప్రభుత్వ పాఠశాలలో కృష్ణతో కలిసి పదో తరగతి చదువుకున్న మిత్రులు, ఆయన కుమార్తె ఉజ్వల పేరు మీద రూ.30 వేల నగదును బ్యాంకులో డిపాజిట్ చేసి, అందుకు సంబంధించిన బాండ్‌ను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ.. చిన్ననాటి స్నేహాన్ని మరచిపోకుండా, ఆపదలో ఉన్న స్నేహితుల కుటుంబాలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో మిత్రులందరం కలిసి 'సహాయ హస్తం ఫౌండేషన్' పేరుతో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే తమ మిత్రుడు కృష్ణ మృతి చెందడంతో ఆయన కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు, కుమార్తె ఉజ్వల భవిష్యత్తుకు ఉపయోగపడేలా రూ.30 వేల నగదును బ్యాంకులో డిపాజిట్ చేసినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ కృష్ణ కుటుంబానికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని, కష్టకాలంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సహాయ హస్తం ఫౌండేషన్ సభ్యులు, కృష్ణ చిన్ననాటి మిత్రులు పాల్గొన్నారు. స్నేహం అంటే కలిసి చదువుకోవడం మాత్రమే కాదు.. కష్టకాలంలో మిత్రుడి కుటుంబానికి అండగా నిలవడమని నిరూపించిన చిన్ననాటి స్నేహితుల సేవాభావం పలువురి ప్రశంసలు అందుకున్నారు.

ప్రతిభకు పట్టం.. ఈఎల్సీ పోటీల్లో సింగన్నగూడ విద్యార్థుల విజయకేతనం!

-మండల స్థాయిలో నాలుగు బహుమతులు కైవసం
-క్విజ్, వ్యాసరచన పోటీల్లో విద్యార్థుల అసాధారణ ప్రతిభ
-విజేతలను అభినందించిన అధికారులు, ఉపాధ్యాయ బృందం





నంగునూరు/ములుగు, నవంబరు 12(తెలంగాణ పత్రిక):

చదువుతో పాటు సామాజిక స్పృహ, ప్రజాస్వామ్య విలువల పట్ల అవగాహనలోనూ సింగన్నగూడ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తమదైన ప్రతిభను చాటుకున్నారు. మండల స్థాయిలో నిర్వహించిన ఎలక్టోరల్ లిటరసీ క్లబ్ (ఈఎల్సీ) క్విజ్, వ్యాసరచన పోటీల్లో నాలుగు బహుమతులను కైవసం చేసుకుని పాఠశాల కీర్తిని చాటారు. ఒకే పాఠశాల నుంచి నలుగురు విద్యార్థులు బహుమతులు సాధించడం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ములుగు మండల స్థాయిలో ఎలక్టోరల్ లిటరసీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో సింగన్నగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. క్విజ్ పోటీల్లో వదో తరగతికి చెందిన ఆర్.అర్చన ప్రథమ బహుమతి సాధించగా, డి.అలకనంద ద్వితీయ బహుమతిని కైవసం చేసుకున్నారు. వ్యాసరచన పోటీల్లో జి. నందిని ప్రథమ బహుమతి, ఆర్. అనన్య ద్వితీయ బహుమతి సాధించి విజయ పరంపరను కొనసాగించారు.

ప్రజాస్వామ్య విలువలపై విద్యార్థుల్లో చైతన్యం

విద్యార్థుల్లో ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన పెంపొందించడం, ఎన్నికల ప్రక్రియ, ఓటరు నమోదు, ఓటు హక్కు ప్రాధాన్యత వంటి అంశాలపై చైతన్యం కల్పించడంలో ఎలక్టోరల్ లిటరసీ క్లబ్ కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఈ సందర్భంగా అధికారులు, ఉపాధ్యాయులు పేర్కొన్నారు. విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యత, పౌర హక్కులు, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన పెంపొందించుకోవడం అభినందనీయమన్నారు.

విద్యార్థుల విజయంతో పాఠశాలలో హర్షాతిరేకాలు

మండల విద్యాధికారి ఉదయభాస్కర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు కవిత, విద్యాధర్ రెడ్డి, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు డా.దేవులపల్లి పరశురాములు, ఉపాధ్యాయులు లక్ష్మి, శోభారాణి, శైలజ తదితరులు విజేతలను అభినందించారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో పాల్గొని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. మండల స్థాయిలో నాలుగు బహుమతులు సాధించ డం పట్ల పాఠశాల హెచ్ఎం రహీమ్, ఉపాధ్యా యులు శ్రీనివాస్ రెడ్డి, మనోహర్ రెడ్డి, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు సవితాంజని, డా. దేవులపల్లి పరశురాములు తదితర ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేసింది. విద్యార్థుల విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందిస్తూ విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు అందించేందుకు చర్యలు

-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 12 (తెలంగాణ పత్రిక)

అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు అందించడంతో పాటు, లబ్ధిదారులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం సోన్ మండలం సంగెంపేట్ గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యుత్, రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర మౌలిక వసతులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇళ్లకు అవసరమైన అన్ని సదుపాయాలను త్వరితగతిన కల్పించాలని సూచించారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంత నిర్మించాలని, తద్వారా వర్షపు నీటిని





భూమిలోకి ఇంకింపజేసి భూగర్భ జలాల సంరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. అనంతరం గ్రామస్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అవసరమైన సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే, జాబ్ కార్డులు కలిగిన ప్రతి ఒక్కరూ వివిజి రామ్ జీ పథకం ద్వారా ఉపాధి పనులు పొందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంతోష్, ఎంపీడీవో రామకృష్ణ, హౌసింగ్ డీఈ గంగాధర్, సర్పంచ్ విలాస్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజనుల హక్కుల పరిరక్షణకు భగవాన్ బిర్సా ముండా చేసిన పోరాటం చిరస్మరణీయం

-నవంబర్ 15న జనజాతీయ గౌరవ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి
-కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి ,నవంబర్ 12,(తెలంగాణ పత్రిక జిల్లా

ఈనెల 15న భగవాన్ బిర్సా ముండా జయంతిని పురస్కరించుకుని నిర్వహించే జనజాతీయ గౌరవ దినోత్సవ వేడుకలను జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. గురువారం కామారెడ్డి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జనజాతీయ గౌరవ దినోత్సవ వేడుకల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భగవాన్ బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి, కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ధైర్యసాహసాలతో పోరాడిన భగవాన్ బిర్సా ముండా సేవలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. 1875 నవంబర్ 15న జార్ఖండ్‌లోని ముండా గిరిజన కుటుంబంలో జన్మించిన బిర్సా ముండా గిరిజనుల భూమి హక్కులు, సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం విశేషంగా కృషి చేశారని కొనియాడారు. ఆయన జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం నవంబర్ 15న జనజాతీయ గౌరవ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనజాతీయ గౌరవ దినోత్సవంలో భాగంగా నవంబర్ 1 నుంచి 15వ తేదీ వరకు రూపొందించిన కార్యక్రమాల ప్రణాళికను జిల్లాలో



సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా గిరిజనుల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, స్వాతంత్ర్య పోరాటంలో గిరిజన నాయకుల పాత్రను ప్రజలకు తెలియజేసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జిల్లావ్యాప్తంగా గిరిజన విద్యార్థులు, యువతలో ప్రతిభను వెలికితీసేలా క్విజ్, క్రీడా పోటీలు, సంప్రదాయ హస్తకళల ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గిరిజన సంక్షేమ వసతి గృహాలు, విద్యాసంస్థల్లో కూడా వేడుకలను ఘనంగా నిర్వహించి, విద్యార్థులకు బిర్సా ముండా జీవిత చరిత్ర, పోరాట స్ఫూర్తి గురించి తెలియజేయాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. నవంబర్ 15న జరిగే ప్రధాన వేడుకలను అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన గిరిజన యువతకు ఘన సన్మానం

జిల్లాలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచి విశేష విజయాలు సాధించిన గిరిజన యువతను జిల్లా కలెక్టర్ అభినందించారు. గాంధారి మండలానికి చెందిన బాబ్లీ అనే విద్యార్థిని గిరిజన గురుకుల విద్యాసంస్థలో విద్యనభ్యసించి హిమాచల్ ప్రదేశ్‌లో 6 వేల మీటర్ల ఎత్తైన పర్వతాన్ని అధిరోహించడం గొప్ప విజయమని ప్రశంసించారు.
అదేవిధంగా దక్షిణాసియా క్రీడల్లో స్వర్ణ పతకం సాధించి ప్రస్తుతం భారత సైన్యంలో సేవలందిస్తున్న సుబేదార్ రవీందర్‌ను, పారా క్లైంబింగ్‌తో పాటు యోగాలో జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో స్వర్ణ పతకాలు సాధించిన ఖుషిని అభినందించారు. వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారిని ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం ఘనంగా సత్కరించింది. గిరిజనుల హక్కుల పరిరక్షణకు భారత రాజ్యాంగం ప్రత్యేక రక్షణలు, రిజర్వేషన్లు కల్పించిందని, రాజకీయ రంగంలోనూ గిరిజనులకు తగిన ప్రాధాన్యత కల్పించిందని కలెక్టర్ వివరించారు. జిల్లాలోని గిరిజన గురుకుల పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, ఇతర రంగాల్లోనూ ప్రతిభ కనబరుస్తూ మంచి ఫలితాలు సాధించడం అభినందనీయమన్నారు. గిరిజన విద్యార్థులు, యువత తమలోని ప్రతిభను గుర్తించి అన్ని రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, జిల్లా ఖ్యాతిని రాష్ట్ర, జాతీయ స్థాయిలో నిలబెట్టాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వి. విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, జిల్లా రెవెన్యూ అధికారి పాండు, గిరిజన సంక్షేమ అధికారి సౌజన్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగామౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

కామారెడ్డి ,నవంబర్ 12 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాబిచ్కుంద పట్టణంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ లో భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనాబ్ అసద్ అలీ , విశిష్ట అతిథిగా డిసిసి మైనారిటీ అధ్యక్షులు జనాబ్ అజీమ్ లాలా పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ నాయకులు ఖలీల్ సేట్, కౌన్సిలర్ ముజాహిద్, కో-ఆప్షన్ మెంబర్ సైలూ మౌలానా, మెహబూబ్ మరియు పాఠశాల ప్రిన్సిపాల్ సైలూ తో పాటు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి, విద్యారంగ అభివృద్ధికి చేసిన విశేష సేవలను స్మరించుకున్నారు. విద్య ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమని ఆయన అందించిన సందేశాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో విద్య పట్ల ఆసక్తిని, జాతీయ సమైక్యతా భావాన్ని పెంపొందించేలా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులతోపాటు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

సోషల్ మీడియా మరియు డ్రగ్స్ పై అవగాహన



రాయికల్ నవంబర్ 12 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు లో విద్యార్థులకు సోషల్ మీడియా మరియు డ్రగ్స్ పై అవగాహన మరియు మోటివేషన్ కార్యక్రమాన్ని మోటివేషనల్ స్పీకర్ మోబిన్ , 9వ తరగతి విద్యార్థిని మాన్హ మోబిన్ లు గురువారం నిర్వహించారు.అధిక సోషల్ మీడియా వినియోగం వల్ల వచ్చే నష్టాలను, మాదకద్రవ్యాల వినియోగం వలన వచ్చేటువంటి అనర్థాలను వాటి నుండి ఎలా దూరంగా ఉండాలో విద్యార్థులకు మాన్హా మోబిన్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్, ఉపాధ్యాయులు చెరుకు మహేశ్వర శర్మ, పుర్రె రమేష్, ఎ.పద్మ.జి తరంగిణి, యస్ శోభ, ఎం రమ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అన్నపూర్ణ సేవా రథం ప్రచార పత్రాన్ని ప్రారంభించిన పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్



కామారెడ్డి ,నవంబర్ 12, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నపూర్ణ సేవా రథం ప్రచార పత్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా చేపడుతున్న సేవా కార్యక్రమాలను ఆయన అభినందించారు. అన్నపూర్ణ సేవా రథం ద్వారా కామారెడ్డి నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాల్లో చిన్నా పెద్దా అనే తేడా లేకుండా కుటుంబంలోని ఆప్తులు కోల్పోయి విషాదంలో ఉన్న సమయంలో అంతక్రియల కార్యక్రమానికి వచ్చే బంధుమిత్రులకు భోజనం ఏర్పాటు చేయడం అనే ఉద్దేశంతో సేవలు అందించాలనే సంకల్పం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. సమాజ సేవే లక్ష్యంగా ముందుకు సాగడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఈ సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో, టిపిసిసి ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ,డిసిసి ఉపాధ్యక్షులు పంపరి లక్ష్మణ్, డిసిసి జనరల్ సెక్రెటరీ జూలూరి సుధాకర్,తాటి ప్రసాద్,కామారెడ్డి మాజీ కౌన్సిలర్లు,జమీల్, సలీం,చింతల రవీందర్ గౌడ్, చాట్ల వంశీ,పిడుగు సాయిబాబా, రంగా రమేష్ గౌడ్,కామారెడ్డి నియోజకవర్గ సేవాదళ్ యంగ్ బ్రిగెడే యూత్ అధ్యక్షులు నర్సిల్ల మహేష్,సునీల్ గౌడ్,బండారి శ్రీకాంత్, అరవింద్, బల్ల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

తెలంగాణ సారస్వత పరిషత్తు ఫలితాలలో సత్తా చాటిన లింగన్నపేట విద్యార్థులు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 12





బాలల దినోత్సవం సందర్భంగా తెలంగాణ సారస్వత పరిషత్తు నిర్వహించిన సాహిత్య పోటీలలో భాగంగా గంభీరావుపేట మండలం లింగన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పద్యం విభాగంలో 9వ తరగతి పలంచ మీనాక్షి 5వ స్థానం వచనా కవిత విభాగంలో 8వ తరగతి కొడగారి కార్తీక తృతీయ స్థానంలో నిలిచారు రాష్ట్రస్థాయి పోటీలలో బహుమతు లకు ఎంపిక కావడం పట్ల ప్రధానోపాధ్యాయులు సంటి గంగారాం ఉపాధ్యాయ బృందం తెలుగు ఉపాధ్యాయులు కాల్వ రాజయ్య, ముత్యాల నరేందర్ లకు అభినందనలు తెలిపారు. తెలంగాణ సారస్వత పరిషత్తు హైదరాబాద్ లో నవంబర్ 22 ఆదివారం రోజున విద్యార్థులు బహుమతులు అందుకోనున్నారు.

కాన్వాయిగూడెం స్మశాన వాటికలో బోరు మోటారు చోరీ

-వారం రోజుల తర్వాత పోలీసులకు ఫిర్యాదు.. అధికారుల పర్యవేక్షణపై గ్రామస్తుల ఆగ్రహం

పెద్దవంగర, నవంబర్ 12 (తెలంగాణ పత్రిక):



పెద్దవంగర మండలం కాన్వాయిగూడెం గ్రామంలోని స్మశాన వాటికలో ఏర్పాటు చేసిన బోరు మోటారు చోరీకి గురైంది. గుర్తుతెలియని వ్యక్తులు బోరు పైపును కట్ చేసి మోటారును అపహరించినట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రజల అవసరాల కోసం ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన సౌకర్యాలకు రక్షణ కల్పించడంలో గ్రామపంచాయతీ అధికారుల పర్యవేక్షణ లోపించిందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చోరీ జరిగిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయకుండా వారం రోజుల తర్వాత ఫిర్యాదు చేయడంపై కూడా పలు ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై పోలీసులు ఫిర్యాదు స్వీకరించి విచారణ చేపట్టినట్లు సమాచారం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చోరీకి గురైన మోటారును గుర్తించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, స్మశాన వాటికలో తిరిగి బోరు మోటారును ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బలం

భూముల రీ సర్వేను పారదర్శకంగా, పకడ్బందీగా పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 12 (తెలంగాణ పత్రిక)



జిల్లాలో చేపట్టిన భూముల రీ సర్వే ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయడంతో పాటు, పూర్తి పారదర్శకత పాటించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లాలోని 85 గ్రామాల్లో చేపట్టిన భూ సర్వే పురోగతిని మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రీ సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా నిర్వహించాలని, సంబంధిత రైతుల సమక్షంలోనే భూముల సర్వే చేపట్టి, హద్దులను స్పష్టంగా గుర్తించాలని సూచించారు. సర్వే వివరాలను రైతులకు తెలియజేయడంతో పాటు, భూ రికార్డులను ఎలాంటి తప్పులకు తావులేకుండా స్పష్టంగా నిర్వహించాలని ఆదేశించారు. రీ సర్వేలో నిర్లక్ష్యం వహించరాదని, నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేసేలా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకట మాధవ రావు, ఏడీ ల్యాండ్ సర్వే రికార్డ్స్ విఠల్, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

15నుండి 18 వరకు నల్గొండలో జరిగే రైతు సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

-రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దశరథ్ పటేల్

కామారెడ్డి, నవంబర్ 12, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి)



ఈనెల 15 నుంచి 18 వరకు నల్గొండలో నిర్వహించనున్న అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ గురువారం కామారెడ్డి జిల్లాసదాశివ నగర్ మండల కేంద్రంలో జరిగిన రైతు సంఘం మండల కమిటీ సమావేశంలో నిర్ణయించడం జరిగిందని జిల్లా కార్యదర్శి పబ్బ దశరథ్ పటేల్ తెలిపారు. వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సంక్షోభం, రైతుల సమస్యల పరిష్కారంలో ఈ మహాసభలు కీలకమని పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి చారిత్రక నేపథ్యమున్న నల్గొండ గడ్డపై జాతీయ మహాసభలు నిర్వహించడం ప్రత్యేక ప్రాధాన్యత కలిగి ఉందన్నారు. నవంబర్ 15న లక్షలాది మంది రైతులతో మహా ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా 4000లకు పైగా ప్రతినిధులు ఈ మహాసభల్లో పాల్గొననున్న నేపథ్యంలో రైతులు, ప్రజలు పార్టీలకు అతీతంగా సహకరించి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కే రంజిత్ రావు ఎల్ ప్రవీణ్ రేపని రాములు డి ప్రవీణ్ రావు కే మల్లయ్య భూపతి మహేందర్ రాములు సుధాకర్ రాజయ్య వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహనకు వ్యాసరచన, క్విజ్ పోటీలు



నిర్మల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 12 (తెలంగాణ పత్రిక)

విద్యార్థులు, యువ ఓటర్లలో ఎన్నికల ప్రక్రియ, ఓటు హక్కు, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన పెంపొందించేందుకు ఎలక్టోరల్ లిటరసీ క్లబ్స్ ఆధ్వర్యంలో 009-నిర్మల్ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్మల్ ఆర్డీవో, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి దేవిదాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు పాల్గొనాలని, విజేతలకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ పోటీలు నవంబర్ 13న ఉదయం 11 గంటలకు నిర్మల్‌లోని భాగ్యనగర్ నారాయణ హైస్కూల్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులు, పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాళ్లు ఎంపికైన విద్యార్థులను సకాలంలో పంపించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

సిరిసిల్ల బిడ్డకు అరుదైన గౌరవం ఆంధ్ర మహాసభ కార్యదర్శిగా నియమితులైన వాసాల శ్రీహరి వంశీ కి ఘన సన్మానం

తెలంగాణ పత్రిక ప్రతినిధి



తెలంగాణ సాహిత్య, సాంస్కృతిక మరియు సామాజిక రంగాలలో చారిత్రక నేపథ్యం కలిగిన ప్రతిష్టాత్మక సంస్థ 'ఆంధ్ర మహాసభ' కార్యదర్శులుగా సిరిసిల్ల నివాసి, ప్రముఖ సామాజిక వేత్త వాసాల శ్రీహరి (వంశీ) నియమితులయ్యారు. మన పద్మశాలి బిడ్డకు ఇంతటి ఉన్నతమైన బాధ్యత దక్కడం పట్ల సిరిసిల్ల వాసులు, పద్మశాలి సంఘం నాయకులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని నిన్న (తేదీ: 11-11-2026, బుధవారం) సాయంత్రం ఆంధ్ర మహాసభలో వాసాల శ్రీహరి (వంశీ) గారిని ఘనంగా శాలువాలు, పూలమాలలతో సన్మానించి అభినందనలు తెలియజేశారు.ఎచేనేత రంగానికి పుట్టినిల్లయిన సిరిసిల్ల గడ్డపై పుట్టి, తన నిరంతర శ్రమ, సేవాభావం మరియు నాయకత్వ లక్షణాలతో ఎదిగిన వాసాల శ్రీహరి (వంశీ) గారు ఆంధ్ర మహాసభ వంటి చారిత్రక సంస్థలో కీలకమైన కార్యదర్శి పదవిని అధిరోహించడం సిరిసిల్ల ప్రాంతానికే గర్వకారణమని వక్తలు కొనియాడారు. నిజాం వ్యతిరేక పోరాటం నుండి తెలంగాణ భాష, సంస్కృతి, చరిత్ర పరిరక్షణ వరకు ఆంధ్ర మహాసభ పోషించిన పాత్ర ఎంతో గొప్పదని, అలాంటి మహోన్నత సంస్థలో మన పద్మశాలి బిడ్డకు కార్యదర్శిగా బాధ్యతలు లభించడం ఎంతో సంతోషకరమని వారు పేర్కొన్నారు. సన్మాన అనంతరం హాజరైన సిరిసిల్ల నివాసులు మరియు ప్రముఖులు మాట్లాడుతూ వాసాల శ్రీహరి (వంశీ) గారికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. "సమాజ సేవలో, సంస్థ అభివృద్ధిలో మీరు ముందుండి నడవండి.. మీకు అండగా, మీ వెనుక మేము ఎల్లప్పుడూ ఉన్నాము" అని సిరిసిల్ల వాసులు ముక్తకంఠంతో హామీ ఇచ్చారు. తమ ప్రాంతం నుండి ఎదిగిన నాయకుడికి ప్రతి అడుగులోనూ తోడుగా ఉంటామని వారు భరోసా కల్పించారు. తనపై నమ్మకంతో ఆంధ్ర మహాసభ కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన పెద్దలకు, అలాగే ఎంతో ప్రేమతో తనను సన్మానించి, వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్న సిరిసిల్ల నివాసులకు, పద్మశాలి బంధువులకు వాసాల శ్రీహరి (వంశీ) గారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అందరి ఆశీస్సులు, సహకారంతో ఆంధ్ర మహాసభ ఆశయాల సాధనకు, సమాజ అభ్యున్నతికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు..

వాసాల శ్రీహరి (వంశీ)
సుంకా ప్రభాకర్
కొండా కళ
యాపురం వెంకటేశ్వర్లు
వేముల మనోహర్
ఆలె శ్రీనివాస్
రాపెల్లి పరమేశ్వర్
కాకుల రమేష్
అడెపు అశోక్
సిరిసిల్ల జిందం చక్రపాణి
గుడు శ్రీనివాస్
జిందం దశరథం
అడ్డగట్ల శ్రీనివాస్
గుడు నరేష్
గాజుల మురళి
ముదిగొండ ఆంజనేయులు
తదితర సిరిసిల్ల నివాసులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

వరుసగా మూడోసారి రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కామని వనిత నలినీకాంత్

తెలంగాణ పత్రిక సిరిసిల్ల



రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కామని వనిత నలినీకాంత్ వరుసగా మూడోసారి నియమితులయ్యారు. గురువారం అఖిల భారత మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు శ్రీమతి అల్కా లాంబా, తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రవెల్లి స్వర్ణల చేతుల మీదుగా ఆమె నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వనిత నలినీకాంత్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి వరుసగా మూడోసారి జిల్లా అధ్యక్షురాలిగా బాధ్యతలు అప్పగించిన జాతీయ అధ్యక్షురాలు అల్కా లాంబా, రాష్ట్ర అధ్యక్షురాలు ఎర్రవెల్లి స్వర్ణలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తనకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ ప్రోత్సహిస్తున్న వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ కే.కే. మహేందర్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ అధిష్ఠానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, జిల్లాలో మహిళా కాంగ్రెస్ బలోపేతానికి మరియు మహిళల హక్కుల సాధన కోసం మరింత బాధ్యతతో, అంకితభావంతో పనిచేస్తానని ఆమె స్పష్టం చేశారు. తనకు ఎల్లప్పుడూ అండగా ఉంటున్న ప్రతి ఒక్కరి ప్రేమ, ఆశీస్సులు ఇలాగే కొనసాగాలని ఆమె ఆకాంక్షించారు.

కళాకారుల ఆత్మగౌరవాన్ని కించపరిస్తే చూస్తూ ఊరుకోం.. ఎన్నారై రాజు బోడపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

-డీఎస్పీ నాగేంద్రచారికి ఫిర్యాదు చేసిన తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ప్రతినిధులు..

తెలంగాణ పత్రిక ప్రతినిధి సిరిసిల్ల



మధుప్రియ, శివజ్యోతిలపై అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ప్రధాన కార్యదర్శి మహమ్మద్ సత్తార్ కళాకారుల రాజకీయ స్వేచ్ఛ, భావప్రకటనా హక్కులను హరించే అధికారం ఎవరికీ లేదని స్పష్టీకరణ సమాజంలోని సమస్యలను తమ గళంతో ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం నింపే కళాకారుల వ్యక్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని కించపరిచేలా మాట్లాడితే తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ చూస్తూ ఊరుకోదని ఆ సంఘం ప్రధాన కార్యదర్శి మహమ్మద్ సత్తార్ తీవ్రంగా హెచ్చరించారు. అమెరికాలో నివసిస్తున్న ఎన్నారై రాజు బోడ ఇటీవల ప్రముఖ జానపద గాయని మధుప్రియ, యాంకర్ శివజ్యోతిలను ఉద్దేశించి చేసినట్లు ప్రచారంలో ఉన్న అసభ్యకర, అనుచిత వ్యాఖ్యలపై కళాకారుల లోకం భగ్గుమంది. ఈ నేపథ్యంలో రాజు బోడపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ నాయకులు డీఎస్పీ నాగేంద్రచారికి అధికారికంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ సత్తార్ మాట్లాడుతూ.. కళాకారుల గౌరవానికి భంగం కలిగించే ధోరణులను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించేది లేదని స్పష్టం చేశారు. కళాకారులు అంటే కేవలం ఆటపాటలకే పరిమితమైన వారు కాదు.. తమ కళను సామాజిక మార్పు కోసం అంకితం చేసిన చైతన్యవంతులు. కేవలం ఆరేళ్ల వయసు నుంచే వేదికలపై గళమెత్తి, తన పాటల ద్వారా సమాజాన్ని మేల్కొలిపిన కళాకారిణి మధుప్రియ. అలాగే ఎన్నో సామాజిక పరిమితులు, సవాళ్లను అధిగమించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న బిడ్డ శివజ్యోతి. ఎలాంటి ఆధారాలు లేకుండా వ్యక్తిగత అభిప్రాయాల పేరుతో నోటికి వచ్చినట్లు మాట్లాడటం, అసభ్య పదజాలంతో వారి వ్యక్తిత్వ హననానికి పాల్పడటం అత్యంత హేయమైన చర్య అని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ ఉన్నట్లే కళాకారులకు కూడా భావప్రకటనా స్వేచ్ఛ, రాజకీయ స్వేచ్ఛ ఉంటాయని ఫోక్ ఇండస్ట్రీ స్పష్టం చేసింది. ఏ కళాకారుడు ఏ రాజకీయ పార్టీకి పాట పాడాలి? ఏ సిద్ధాంతాన్ని వినిపించాలి? అనేది పూర్తిగా వారి వ్యక్తిగత, వృత్తిపరమైన ఎంపిక. రాజకీయ అభిప్రాయాలు వేరుగా ఉండవచ్చు కానీ, అందుకు ప్రతిగా వ్యక్తిగత దూషణలకు దిగడం ఆమోదయోగ్యం కాదు. ఈ రోజు ఒక కళాకారుడిని అవమానిస్తే రేపు మరొకరిపైకి ఆ ధోరణి పాకుతుంది. ఇది కేవలం ఇద్దరు కళాకారుల సమస్య కాదు, యావత్ కళాకారుల ఆత్మగౌరవానికి సంబంధించిన అంశమని సత్తార్ పేర్కొన్నారు. రాజు బోడ తాను చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ డిమాండ్ చేసింది. డీఎస్పీ నాగేంద్రచారికి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ జరిపి, చట్టవిరుద్ధంగా వ్యవహరించిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖను కోరారు. కళాకారుల ఐక్యత, హక్కుల పరిరక్షణ కోసం ఏర్పాటైన తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ.. కళాకారులకు ఏ ఆపద వచ్చినా అండగా నిలబడుతుందని, వారి గొంతు వెనుక వేలాది మంది కళాకారుల ఆత్మగౌరవం దాగి ఉందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. డీఎస్పీకి ఫిర్యాదు చేసిన వారిలో తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ సత్తార్‌తో పాటు ప్రచార కార్యదర్శి ఆకునూరి దేవయ్య, కళాకారులు శ్రీరామ్ రామచంద్రం, విశ్వరాజు మహేష్, సాంబారి నవీన్, కాయితోజు ప్రవీణ్, నక్క శ్రీకాంత్, వేముల సతీష్, శ్రీరామ్ మహేందర్, పులి శ్రీనివాస్, సాంబారి రాజు తదితరులు పాల్గొన్నారు..

ఆర్టీసీ సిబ్బంపై దాడులు చేస్తే సహించే లేదు

మంత్రి పొన్నం హెచ్చరికఆర్టీసీ ఉద్యోగులపై భౌతిక దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. ఉద్యోగులు ఎక్కడైనా తప్పుగా ప్రవర్తిస్తే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలే తప్ప దాడులకు గవద్దని ప్రజలకు సూచించారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం ఆర్టీసీ బాధ్యత అయితే, ఉద్యోగులను కాపాడుకోవడం ప్రజల బాధ్యత అని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల పెరిగిన రద్దీకి అనుగుణంగా అదనపు బస్సులు ఏర్పాటు చేస్తున్నామని, కొత్త బస్సుల కొనుగోలు, బస్టాండ్ల ఆధునికీకరణకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. నర్సంపేట ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా పనిచేసి ఆత్మహత్య చేసుకున్న శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకుం. ఆయన కుమారుడు హేమంత్ గౌడ్‌కు ఆర్టీసీలో ఉద్యోగ నియామక పత్రాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం, ఆర్టీసీ ఇప్పటికే పరిహారం అందించాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ ఉద్యోగులు తమ ఒక రోజు వేతనం ద్వారా సుమారు రూ.కోటి సాయం చేసి ఆ కుటుంబానికి అండగా నిలిచారని గుర్తుచేశారు. ఇచ్చిన మాట ప్రకారం ఇప్పుడు ఆయన కుమారుడికి ఉద్యోగం కల్పించామని చెప్పారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా తెలంగాణ యూనివర్సిటీ దక్షిణ ప్రాంగణాన్ని సందర్శించిన ప్రముఖ సైక్లిస్ట్ ఇందూరి విజయలక్ష్మి

-డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో యువతది కీలక పాత్ర పోషించాలి

-బిక్నూర్ సీఐ నరేష్

కామారెడ్డి ,నవంబర్ 12, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ విశ్వవిద్యాలయం కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం బి.టి.ఎస్. వద్ద గల దక్షిణ ప్రాంగణంలో నేషనల్ సర్వీస్ స్కీం ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ సైక్లిస్ట్, సామాజిక కార్యకర్త శ్రీమతి ఇందూరి విజయలక్ష్మి చేపట్టిన సైకిల్ యాత్ర దక్షిణ ప్రాంగణానికి చేరుకుంది. ఆంధ్రప్రదేశ్ నుంచి ఢిల్లీ వరకు సుమారు 3,000 కిలోమీటర్ల సైకిల్ యాత్ర ద్వారా లక్ష మంది విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించడమే తన లక్ష్యమని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా దక్షిణ ప్రాంగణానికి విచ్చేసిన శ్రీమతి ఇందూరి విజయలక్ష్మికి, కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బిక్నూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నరేష్, సబ్ ఇన్‌స్పెక్టర్ అనిల్‌లకు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎస్. నారాయణ గుప్త, ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ అంజయ్య బందేల ఆధ్వర్యంలో విద్యార్థులు, స్కౌట్ విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. శ్రీమతి ఇందూరి విజయలక్ష్మి మాట్లాడుతూ, యువత డ్రగ్స్‌కు బానిస కాకుండా ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని సూచించారు. డ్రగ్స్ మహమ్మారి విద్యార్థుల జీవితాలనే కాకుండా కుటుంబాలు, ఉద్యోగులు, సాఫ్ట్‌వేర్ రంగంలోని వ్యక్తుల



జీవితాలపై కూడా ప్రభావం చూపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండండి -- జీవితానికి దగ్గరగా ఉండండి. యువతను కాపాడుకుందాం -- దేశ భవిష్యత్తును నిర్మిద్దాం అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డ్రగ్స్ కు దూరంగా ఉంటాం,డ్రగ్స్ రహిత భారత్ కోసం పనిచేస్తాం అని అతిథులు,అధ్యాపకులు,విద్యార్థులతో ఆమె ప్రతిజ్ఞ చేయించారు. బిక్నూర్ సీఐ నరేష్ మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో డ్రగ్స్, సైబర్ క్రైమ్ వంటి నేరాలు పెరుగుతున్నాయని విద్యార్థులకు వివరించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా డ్రగ్స్ వినియోగాన్ని గుర్తించే పరీక్షల గురించి వివరించారు. డ్రగ్స్ నియంత్రణకు చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటున్నామని, విద్యార్థులు కూడా ఎన్ఎస్ఎస్ ద్వారా సమాజంలో అవగాహన కల్పించాలని కోరారు. బిక్నూర్ ఎస్సై అనిల్ మాట్లాడుతూ, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ విద్య, క్రీడలు, సామాజిక సేవ వంటి సానుకూల కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎస్. నారాయణ గుప్త మాట్లాడుతూ, విద్యార్థులు మై భారత్ -- యువ భారత్ యాప్‌లో సభ్యత్వం తీసుకొని జాతీయ స్థాయి సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. ఇప్పటికే మూడు కోట్లకు పైగా యువత ఈ వేదికలో సభ్యత్వం తీసుకున్నారని తెలిపారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించాలంటే యువత బాధ్యతాయుతంగా, అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని సామాజిక అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. దక్షిణ ప్రాంగణం ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ అంజయ్య బందేల మాట్లాడుతూ, విద్యార్థులు ఎన్ఎస్ఎస్‌లో స్వచ్ఛందంగా చేరి ముందుగా తమలో మార్పు తెచ్చుకొని, తద్వారా సమాజ మార్పునకు కృషి చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా డ్రగ్స్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో వాటిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిక్నూర్ ఎస్సై అనిల్‌తో పాటు డాక్టర్ ప్రతిజ్ఞ, డాక్టర్ లలిత, సౌత్ క్యాంపస్ హాస్టల్ వార్డెన్ డాక్టర్ జి. సునీత, అసిస్టెంట్ పీఆర్ఓ డాక్టర్ సరిత పిట్ల, డాక్టర్ రమాదేవి, నరసయ్య, డాక్టర్ సునీల్, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ పోతన్న, డాక్టర్ ఇంద్రకరణ్ రెడ్డి, డాక్టర్ కనకయ్య, శ్రీకాంత్, కిషన్, డాక్టర్ శ్రీనివాస్, అఫ్రీన్ బేగం, డాక్టర్ వెంకటరెడ్డి, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి తెలంగాణ రాష్ట్ర స్థాయి ఎస్ జి ఎఫ్ బాస్కెట్బాల్ పోటీలు

- 10 ఉమ్మడి జిల్లాల నుంచి హాజరుకానున్న 20 జట్లు.

- ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు జిల్లా కలెక్టర్.

కరీంనగర్ నవంబర్ 12 తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్ 17 ఎస్జీఎఫ్ బాస్కెట్ బాల్ పోటీలు శుక్రవారం నుంచి మూడు రోజులపాటు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని సెయింట్ ఆల్ఫోన్స్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నారు. ఈ పోటీలకు రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాల నుంచి 20 బాలబాలికల జట్లు, కోచ్ మేనేజర్లు, టెక్నికల్ అఫీషియల్స్, అనధికారులు మొత్తం 300 మంది హాజరుకానున్నారు. జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు అందరికీ ఉచిత భోజన, వసతి సౌకర్యాలను ఏర్పాటు చేశారు. బాలురకు సెయింట్ ఆల్ఫోన్స్ ఉన్నత పాఠశాలలో వసతి తో పాటు క్రీడ పోటీలను నిర్వహించనుండగా, బాలికలకు సెయింట్ జాన్స్ ఉన్నత పాఠశాలలో వసతి క్రీడా పోటీలను నిర్వహించనున్నారు. ఈ పోటీలను ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సెయింట్ జాన్స్ ఉన్నత పాఠశాలలో ఒక బాస్కెట్బాల్ కోర్టును ఏర్పాటు చేయగా, సెయింట్ ఆల్ఫోన్స్ ఉన్నత పాఠశాలలో మరొక బాస్కెట్బాల్ కోర్టును ఏర్పాటు చేశారు. పోటీలను లీకం నాకౌట్ పద్ధతిలో నిర్వహించనున్నారు. ఈ పోటీలలో ప్రతిభ చాటే క్రీడాకారులను జాతీయస్థాయి ఎస్జీఎఫ్ బాస్కెట్బాల్ పోటీలలో పాల్గొనే తెలంగాణ రాష్ట్ర జట్లకు ఎంపిక చేయనున్నారు.



- ఎమ్మెల్యేలు కలెక్టర్ లచే ప్రారంభోత్సవం..

శుక్రవారం ఉదయం 11 గంటలకు రాష్ట్రస్థాయి ఎజిఎఫ్ బాస్కెట్బాల్ పోటీలను ప్రారంభించనున్నారు. ఈ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ , చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం లతోపాటు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, సిపి గౌస్ ఆలం, డివో తిరుపతి రావు, డీసీబీ కార్యదర్శి భగవంతు అయ్యా తదితరులు హాజరుకానున్నారనీ పోటీల నిర్వహణ కార్యదర్శి, కరీంనగర్ జిల్లా ఎస్ జి ఎఫ్ కార్యదర్శి ఎల్ బన్సీలాల్ తెలిపారు.

గిగ్ వర్కర్లతో భోజనం చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్యే నవీన్ యాదవ్

హైదరాబాద్, నవంబర్ 12 (జూబ్లీ హిల్స్, తెలంగాణ పత్రిక):

హైదరాబాద్ కొండాపూర్‌లోని రాజరాజేశ్వరి నగర్‌లో గిగ్ వర్కర్ల సౌకర్యార్థం నూతనంగా ఏర్పాటు చేసిన యుపీజెడ్వై హౌస్ ను మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ సందర్శించారు.

ఆదిత్య, నిరంజన్ ఆధ్వర్యంలో ప్రారంభించిన

ఈ కేంద్రం హైదరాబాద్‌లోనే తొలి బ్రాంచ్‌గా నిలిచింది. స్విగ్గీ, జొమాటో, ఫస్ట్ క్లబ్, జుపిటో, బ్లింకెట్ తదితర సంస్థల్లో పనిచేస్తున్న డెలివరీ భాగస్వాముల కోసం ప్రత్యేకంగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్యే నవీన్ యాదవ్ యు.పీ.జెడ్.వై నిర్వాహకులతో కలిసి గిగ్ వర్కర్లతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ వారితో కలిసి భోజనం చేశారు. డెలివరీ సిబ్బంది



విశ్రాంతి తీసుకోవడానికి, వారి రోజువారీ అవసరాలను తీర్చుకోవడానికి ఈ కేంద్రంలో ప్రత్యేక సదుపాయాలు కల్పించారు. మొబైల్ ఛార్జింగ్ పాయింట్లు, మరుగుదొడ్లు, విశ్రాంతి గదులు, వినోదం కోసం ఆటలు, అత్యవసర వైద్య సేవలు, నగదు బదిలీ సదుపాయాలతో పాటు వారానికి కేవలం రూ.99 చెల్లించి అపరిమిత భోజనం పొందే సదుపాయాన్ని కూడా అందుబాటులోకి తీసుకొచ్చారు.. నిరంతరం ప్రజలకు సేవలందించే గిగ్ వర్కర్ల సంక్షేమం, సౌకర్యాల కోసం ఇలాంటి కేంద్రాల ఏర్పాటు అభినందనీయమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.



గంజాయి విక్రయానికి యత్నించిన ఇద్దరు అరెస్ట్

-పలు వైన్ షాపుల దొంగతనాలు ఛేదించిన వేములవాడ పోలీసులు

వేములవాడ, నవంబర్, 12,తెలంగాణ.

వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చెక్కపల్లి రోడ్, పెద్దమ్మ గుడి సమీపంలో గంజాయి విక్రయించేందుకు వచ్చిన ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు టౌన్ ఎస్సై ఎస్.ప్రేమానందం తన సిబ్బందితో నిఘా ఏర్పాటు చేసి ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. నిందితులు:1. బానోత్ సురేష్ (33), మహబూబాబాద్ జిల్లా 2. రాంపెల్లి మహేందర్ (28), జగిత్యాల జిల్లా.వారి వద్ద నుంచి 160 గ్రాముల గంజాయి, హోండా డియో స్కూటీ, రెండు వివో మొబైల్ ఫోన్లు, రూ.400 నగదు స్వాధీనం చేసుకున్నారు.విచారణలో నిందితులు వేములవాడ, కరీంనగర్, సిద్దిపేట, భువనగిరి, కాజీపేట ప్రాంతాల్లో పలు వైన్ షాపుల్లో దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడైంది. కరీంనగర్‌లోని విఘ్నేశ్వర వైన్స్ దొంగతనానికి సంబంధించిన 72 మద్యం సీసాలను కూడా స్వాధీనం చేసుకున్నారు.కేసును చాకచక్యంగా ఛేదించిన ఎస్సై ఎస్.ప్రేమానందం, పీసీలు ఇమ్రాన్, నరేందర్ మరియు సహకరించిన సిబ్బందిని వేములవాడ ఇన్‌స్పెక్టర్ వీర ప్రసాద్ అభినందించారు. నేరాల నియంత్రణకు నిరంతరం నిఘా కొనసాగిస్తామని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.



చిన్నారి కల నెరవేర్చిన ఎంపీ గడ్డం వంశీ కృష్ణ

-మాట ఇచ్చిన 36 గంటల్లోనే సైకిల్ బహుమతి!



పెద్దపల్లిప్రతినిధి నవంబర్ 12 (తెలంగాణ పత్రిక).

విద్యార్థినికి ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తన ప్రత్యేకతను చాటుకున్నారు. హామీ ఇచ్చిన కేవలం 36 గంటల్లోనే ఐదో తరగతి విద్యార్థిని సాయి విజ్ఞతకు సైకిల్‌ను బహుమతిగా అందజేశారు.ఇటీవల ఎలిగేడు మండలం సుల్తానాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను ఎంపీ వంశీకృష్ణ సందర్శించారు. ఈ సందర్భంగా విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు.జిల్లాస్థాయిలో నిర్వహించిన రీడింగ్ కాంపిటీషన్‌లో మొదటి బహుమతి సాధించిన ఐదో తరగతి విద్యార్థిని సాయి విజ్ఞత ప్రతిభను అభినందించిన ఎంపీ, ఆమెకు సైకిల్ బహుమతిగా ఇస్తానని హామీ ఇచ్చారు.ఇచ్చిన మాట ప్రకారం కేవలం 36 గంటల్లోనే సైకిల్‌ను అందజేసి చిన్నారి కలను నెరవేర్చారు. సైకిల్ అందుకున్న సాయి విజ్ఞత ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఎంపీ గడ్డం వంశీకృష్ణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. మాట నిలబెట్టుకున్న ఎంపీ వంశీకృష్ణకు పాఠశాల ఉపాధ్యాయులు, సాయి విజ్ఞత తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఏటీఎం ధ్వంసం చేసి దొంగతనాన్ని పాల్పడిన బాలుడి అరెస్ట్



కామారెడ్డి ,నవంబర్ 12, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలో బుధవారం రాత్రి ఎటిఎం ను ధ్వంసం చేసి నగదు దోచుకోవడానికి ప్రయత్నించ అలారం మోగడంతో ప్రయత్నించిన దొంగ పరారయ్యాడుకామారెడ్డి పట్టణ పోలీసులు కేవలం కొన్ని గంటల వ్యవధిలోనే చాకచక్యంగా పట్టుకున్నారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర మాట్లాడుతూ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. అసలేం జరిగిందంటే బుధవారం అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో కామారెడ్డి పట్టణంలోని జేపీఎన్ రోడ్డులో ఉన్న ఎస్బీఐ ఏటీఎం కేంద్రంలోకి గుర్తుతెలియని వ్యక్తి ప్రవేశించాడు. పోలీసులకు చిక్కకుండా ఉండేందుకు ముందుగా ఏటీఎం కేంద్రంలోని సీసీ కెమెరాలను తొలగించాడు. అనంతరం తన వెంట తెచ్చుకున్న ఇనుప రాడ్డుతో ఏటీఎం యంత్రాన్ని ధ్వంసం చేసి నగదు దొంగిలించేందుకు యత్నించాడు. ఆ సమయంలో ఏటీఎం భద్రతా విభాగం నుండి ఒక్కసారిగా అలారం (సైరన్) మోగడంతో భయపడిపోయి డబ్బు తీసుకోకుండానే అక్కడి నుంచి పరారయ్యాడు. సాంకేతిక ఆధారాలతో నిందితుడిని గుర్తించారు.ఈ ఘటనపై అందిన ఫిర్యాదు మేరకు కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాలతో, డీఎస్పీ ఎస్. మధుసూదన్ పర్యవేక్షణలో టౌన్ ఎస్‌హెచ్ఓ నరహరి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. సాంకేతిక ఆధారాలను సేకరించిన పోలీసులు, పట్టణంలోని వాల్మీకి బ్యాండ్ షాపులో పనిచేస్తున్న మహారాష్ట్రలోని పర్భణి జిల్లాకు చెందిన మహేష్ జ్ఞానోబా బిందే (33) ఈ నేరానికి పాల్పడినట్లు గుర్తించారు. అప్పు తీర్చడానికే దొంగతనం చోరీ యత్నం కు పాల్పడ్డట్లు, తర్వాత పోలీసులకు అనుమానం రాకుండా పట్టణంలోనే తలదాచుకున్న నిందితుడు, తన స్వగ్రామానికి పారిపోయేందుకు ప్రయత్నిస్తున్న తరుణంలో పోలీసులకు పట్టుబడ్డా రాణి ఎస్పీ వివరించారు..

హల్దీ వేడుకలో పాల్గొని వధువుకు పట్టువస్త్రాలు అందజేసిన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి దంపతులు

కల్వకుర్తి నవంబర్ 12 తెలంగాణ పత్రిక





ఈ నెల 15వ తేదీన కొండూరు మాధవి, కల్వకుర్తి మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్ దంపతుల కుమార్తె వివాహం జరగనున్న నేపథ్యంలో, ఈరోజు ఎస్ పి ఆర్ కన్వెన్షన్‌లో నిర్వహించిన హల్దీ వేడుకకు తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వధువుకు సంప్రదాయబద్ధంగా పట్టువస్త్రాలు అందజేసి, వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన జీవితంలోకి అడుగుపెడుతున్న వధువు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో కలకాలం వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

కళాకారులు అనేవారు కేవలం పాటలు పాడేవారు ఆటలు ఆడేవారు కాదు

-కళాకారులను కించపరిస్తే సహించేది లేదు.
-తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ప్రధాన కార్యదర్శి ఎండి సత్తార్.



రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 12:
కళాకారులు అనేవారు కేవలం పాటలు పాడేవారు, ఆటలు ఆడేవారు మాత్రమే కాదు. సమాజంలోని సమస్యలను తమ గళం ద్వారా ప్రజల ముందుకు తీసుకెళ్లే సామాజిక చైతన్యవంతులని, తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ప్రధాన కార్యదర్శి ఎండి సత్తార్ అన్నారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.తమ కళను సమాజ మార్పు కోసం అంకితం చేసే వ్యక్తులు. అలాంటి కళాకారుల వ్యక్తిత్వాన్ని, గౌరవాన్ని కించపరిచే విధంగా మాట్లాడటం అత్యంత బాధాకరమైన విషయం అని అన్నారు.ఇటీవల అమెరికాలో నివసిస్తున్న ఎన్నారై రాజు బోడ, సింగర్ మధుప్రియ, యాంకర్ శివజ్యోతి గురించి చేసినట్లు ప్రచారంలో ఉన్న అనుచిత వ్యాఖ్యలను తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ తీవ్రంగా ఖండిస్తోందని, ఎలాంటి ఆధారాలు లేకుండా, వ్యక్తిగత అభిప్రాయాల పేరుతో నోటికి వచ్చినట్లు మాట్లాడటం, అసభ్యకరమైన పదజాలంతో కళాకారులను దూషించడం ఏ విధంగానూ సమర్థనీయం కాదన్నారు.మధుప్రియ ప్రయాణం ఒక పాటతో మొదలైనది కాదనిఒక సామాజిక చైతన్యంతో మొదలైందని.కేవలం ఆరేళ్ల వయసు నుంచే వేదికలపై తన గళాన్ని వినిపిస్తూ, పాటల ద్వారా సమాజాన్ని మేల్కొలిపిన కళాకారిణి సింగర్ మధుప్రియ. తన పాటలతో అనేక సామాజిక అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లిందన్నారు. ఎన్నో వేదికలపై తన ప్రతిభను చాటుకుంది. అలాంటి కళాకారిణి వ్యక్తిత్వాన్ని కించపరిచే హక్కు ఎవరికీ లేదని.అదేవిధంగా, సామాజికంగా ఎన్నో పరిమితులు, సవాళ్లను అధిగమించి యాంకర్‌గా ఎదిగి తెలంగాణ ప్రజల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న శివజ్యోతి పట్ల కూడా అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా తప్పుబడుతూ ఖండిస్తున్నామన్నారు. రాజకీయ అభిప్రాయాలు వేరుగా ఉండవచ్చు. సిద్ధాంతాలు వేరుగా ఉండవచ్చు. ఒకరి అభిప్రాయంతో మరొకరు ఏకీభవించకపోవచ్చు. కానీ అందుకు ప్రతిగా వ్యక్తిగత దూషణలకు దిగడం, కళాకారుల గౌరవాన్ని దిగజార్చే ప్రయత్నం చేయడం మాత్రం ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు.ఇది ఒక్క మధుప్రియ, శివజ్యోతి సమస్య మాత్రమే కాదు.యావత్ కళాకారుల ఆత్మగౌరవానికి సంబంధించిన విషయం అని ఎండి సత్తార్ అన్నారు ఒక కళాకారుడిని అవమానిస్తే రేపు మరొక కళాకారుడిని అవమానించే పరిస్థితి వస్తుందని. ఇలాంటి ధోరణులను ఇప్పుడే అడ్డుకోవాల్సిన బాధ్యత కళాకారుల సంఘాలపై ఉందన్నారు.రాజు బోడ చేసినట్లు ప్రచారంలో ఉన్న వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ డిమాండ్ చేస్తోంది. సంబంధిత వ్యాఖ్యలపై పూర్తి విచారణ జరిపి, చట్టానికి విరుద్ధంగా ఏమైనా జరిగినట్లు తేలితే బాధ్యులపై చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ పోలీసు శాఖను కోరుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫోక్ ఇండస్ట్రీ ప్రచార కార్యదర్శి ఆకునూరి దేవయ్య .శ్రీరామ్ రామచంద్రం విశ్వరాజు మహేష్ సాంబారి నవీన్ కాయితోజు ప్రవీణ్ నక్క శ్రీకాంత్ వేముల సతీష్ శ్రీరామ్ మహేందర్ పులి శ్రీనివాస్ సాంబారి రాజు తదితరులు పాల్గొన్నారు.

శేఖర్ మాస్టర్ ప్రయాణిస్తున్న కారును డి కొట్టిన లారీ.



రాజేంద్రనగర్ ప్రతినిధి నవంబర్ 12 తెలంగాణ పత్రిక.
ప్రముఖ సినీ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ ప్రయాణిస్తున్న కారును బొలెరో వాహనం వెనుకనుండి ఢీకొనడంతో కారు నుజు నుజ్జు అయింది. అందులో ప్రయాణిస్తున్న ప్రయాణికులతోపాటు శేఖర్ మాస్టర్ కు కూడ ఎటువంటి గాయాలు కాకపోవడంతో ఒకసారిగా అభిమాను అందరూఊపిరి పిలుచుకున్నట్టయింది. అజాగ్రత్తగా బొలెరో వాహనాన్ని నడిపిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తును చేపట్టారు.

నిబంధనల ప్రకారం భూ రీ-సర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయాలి



-నర్సాపూర్ గ్రామంలో జరుగుతున్న భూ రీ-సర్వే పనుల పురోగతిపై క్షేత్రస్థాయి పరిశీలన
-భూ వివరాల నమోదులో కచ్చితత్వం, పారదర్శకత
-పాటించాలని అధికారులకు ఆదేశం
-ఎలిగేడు తహశీల్దార్ కార్యాలయం, అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 12 (తెలంగాణ పత్రిక)
ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా భూ రీ-సర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. శ్రీరాములుసంబంధిత అధికారులను ఆదేశించారు.?గురువారం ఎలిగేడు మండలంలోని తహశీల్దార్ కార్యాలయం, మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు పరిశీలించారు. అనంతరం ఎలిగేడు మండలం నర్సాపూర్ గ్రామంలో కొనసాగుతున్న భూ రీ-సర్వే పనుల పురోగతిని ఆయన క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు.?ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలో రికార్డుల నిర్వహణ, ప్రజలకు అందుతున్న రెవెన్యూ సేవల తీరును అదనపు కలెక్టర్ పరిశీలించారు. దరఖాస్తుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేకుండా సకాలంలో సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు.?అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం, పూర్వ ప్రాథమిక విద్య, హాజరు రిజిస్టర్లను తనిఖీ చేశారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని అంగన్‌వాడీ సిబ్బందిని ఆదేశించారు. నర్సాపూర్ గ్రామంలో జరుగుతున్న భూ రీ-సర్వే పనులను పరిశీలించి, ఇప్పటివరకు పూర్తయిన సర్వే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనలు, నిర్దేశిత మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ భూ వివరాల నమోదులో కచ్చితత్వం, పారదర్శకత పాటించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, నిర్ణీత గడువులోగా రీ-సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.?ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత రెవెన్యూ, సర్వే, అంగన్‌వాడీ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నాణ్యమైన, పోషక విలువలతో కూడిన భోజనం అందించాలి

-రంగంపల్లి మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

?పెద్దపల్లి,ప్రతినిధి నవంబర్-12 (తెలంగాణ పత్రిక)
?గురుకుల పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన, పోషక విలువలతో కూడిన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్‌అన్నారు.?గురువారం పెద్దపల్లి పట్టణ పరిధిలోని రంగంపల్లిలో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలను సాయంత్రం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఆకస్మికంగా సందర్శించారు.పాఠశాల, కళాశాల ఆవరణ, తరగతి గదులు, వంటశాల, డైనింగ్ హాల్ , వసతి గృహ పరిసరాలను పరిశీలించి, విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష విద్యార్థినులతో ముఖాముఖి



మాట్లాడుతూ వారి విద్యాభ్యాసం, వసతి, భోజన నాణ్యత ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం ప్రతిరోజూ రుచికరమైన, పరిశుభ్రమైన భోజనాన్ని అందించాలని నిర్వాహకులకు ఆదేశించారు. విద్యార్థులకు ఏవైనా మౌలిక వసతులు ఇతర అవసరాలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



విద్యార్థినులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ?ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పాఠశాల ప్రిన్సిపాల్ మణిదీప్తి,ఉపాధ్యాయులు, తదితరులు , పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లకు కేంద్రాలు సిద్ధం



-24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ..
-తాగునీటి అవసరాలకే చెరువులు, కుంటల నీరు..
-ఎల్నినోను కలిసికట్టుగా ఎదుర్కొందాం...
-కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణి...
-పాల్గొన్న ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు .

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 12 (తెలంగాణ పత్రిక)
జూలపల్లి మండలం కుమ్మరికుంట,కొనరావుపేట గ్రామాల్లో జూలపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో స్థానిక నాయకులతో కలిసి వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ప్రారంబించారు అనంతరం జూలపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 21 మంది లబ్ధిదారులకు 21,02,436 /- లక్షల విలువ గల కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణి చేశారు ఈ సందర్బంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ రైతులకు మద్దతుగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని అలాగే రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని సూచించారు. కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల తాల్లో నగదు జమ చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు





తెలిపారు. సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ. 500 బోనస్ అందిస్తున్నట్లు వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఎల్నినో ప్రభావంతో భూగర్భ జలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉందని, యాసంగిలో వరి సాగుకు బదులుగా మొక్కజొన్న, శనగ వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని కోరారు.

సర్వసభ్య సమావేశంలో
ఎల్నినో ప్రభావంతో సాగు, తాగునీరుకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి నెలకొంటుందని, దీన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. జనవరి నుంచి విపరితమైన ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశా లున్నాయని, వాటిని తాగునీటికి కరువవుతుందని, ఎవరైనా చెరువులు, కుంటలు తూము నుంచి నీళ్లు వదిలివేయడానికి ప్రయత్నిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఆరుతడి పంటల్లోనూ స్వల్పకాలిక పంటలను మాత్రమే సాగు చేయాలని సూచించారు...ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎంపీడీఓ, మార్కెట్ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్, డైరెక్టర్లు పలు గ్రామాల సర్పంచ్లు, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు...



ఉన్నత పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుదలకు ప్రత్యేక కృషి చేయాలి

-ఓరల్ రీడింగ్ ఫ్లూఎన్సీ కోసం నిర్వహిస్తున్న 'రెమెడియేషన్' తరగతులపై సంతృప్తి
-తరగతి గదుల్లో డిజిటల్ బోర్డులు, టి.ఎల్.ఎం.లను సమర్థవంతంగా వినియోగించాలి
-నెమ్మదిగా నేర్చుకునే విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి అదనపు శిక్షణ ఇవ్వాలి
-ప్రధానోపాధ్యాయులు తరగతులను నిరంతరం పర్యవేక్షించాలి
-అకడమిక్ ప్యానెల్ బృందాలతో ఉన్నత పాఠశాలల ప్రగతిపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 12 (తెలంగాణ పత్రిక)





జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు, అధికారులు సమన్వయంతో ప్రత్యేక కృషి చేయాలని జిల్లాకలెక్టర్ ఆదేశించారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అకడమిక్ ప్యానెల్ ఇన్స్పెక్షన్ బృందాలతో ఉన్నత పాఠశాలల విద్యా ప్రగతిపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,విద్యార్థుల్లో ఓరల్ రీడింగ్ ఫ్లూఎన్సీ (మౌఖిక పఠన నైపుణ్యం) అభివృద్ధి కోసం పాఠశాలల్లో అమలు చేస్తున్న 'రెమెడియేషన్' కార్యక్రమం ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. విద్యార్థులు చదవడం, రాయడంతో పాటు ప్రాథమిక సంఖ్యా జ్ఞాన స్థాయిలలో మెరుగుదల సాధించేలా బోధన సాగాలని సూచించారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు టి.ఎల్.ఎం. (బోధనా అభ్యసన సామగ్రి), డిజిటల్ బోర్డులు మరియు ఆధునిక టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగిస్తున్న తీరును కలెక్టర్ సమీక్షించారు. తరగతి గదులను ప్రింట్-రిచ్‌గా, ఆకర్షణీయమైన అభ్యాస మూలలతో (లెర్నింగ్ కార్నర్స్) తీర్చిదిద్దాలని, తద్వారా విద్యార్థులు చురుకుగా పాల్గొంటూ అభ్యాసంపై ఆసక్తి చూపేలా ప్రోత్సహించాలని ఆదేశించారు.?అకడమిక్ ప్యానెల్ తనిఖీల వల్ల పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం, క్రమశిక్షణ గణనీయంగా మెరుగుపడ్డాయని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థి కేంద్రీకృత అభ్యాసన విధానాలను అనుసరిస్తూ, ఆశించిన అభ్యాస ఫలితాలు (లెర్నింగ్ ఔట్ కమ్స్) సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.?ముఖ్యంగా చదువులో వెనుకబడిన, నెమ్మదిగా నేర్చుకునే విద్యార్థులను గుర్తించి, వారి కోసం అదనపు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. రెమెడియేషన్ కార్యక్రమంలో సాధించిన ప్రగతిని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ముందుకు సాగాలని తెలిపారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తరగతులను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని, బోధనా విధానాలపై ఉపాధ్యాయులకు తగిన సూచనలు, సలహాలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఉత్తమ పనితీరు కనబరుస్తున్న పాఠశాలల ప్రగతిని కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి అభినందించారు.?ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి జి. శారద, ఏ.ఎం.ఓ. డా. పి. ఎం. షేక్ తో పాటు అకడమిక్ ప్యానెల్ ఇన్స్పెక్షన్ టీం లీడర్స్ సి.హెచ్. ఆగయ్య, ఆర్. సుదర్శనం, సబ్జెక్టు నిపుణులు, ప్యానెల్ సభ్యులు ఏ. జ్యోతి, కె. మంజుల, జి. జగదీశ్వర్, పి. హరిప్రసాద్, జె. శ్రీనివాస్, ఎస్. క్రిష్ణ మోహన్, ఎం. రమేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత ప్రాథమిక పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుదలకు ప్రత్యేక వ్యూహాలతో ముందుకు వెళ్లాలి



-రాబోయే "100-రోజుల పఠన లేఖన కార్యక్రమం" విజయవంతం చేయాలి
-పరాక్ -2027 (ఎఫ్ ఎల్ ఎన్) ఎల్ ఐ పి మిడ్‌లైన్ అసెస్‌మెంట్‌లకు పకడ్బందీగా సన్నద్ధం కావాలి
-ఏ ఎక్స్ ఎల్ -ఏ ఐ ఖాన్ అకాడమీ వంటి విద్యా కార్యక్రమాలను విద్యార్థులకు చేరువ చేయాలి
-ఉన్నత ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

?పెద్దపల్లి,ప్రతినిధి నవంబర్ 12 (తెలంగాణ పత్రిక)



జిల్లాలోని ఉన్నత ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచడానికి ప్రత్యేక వ్యూహాత్మక మార్గదర్శకాలతో ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్‌అధికారులను ఆదేశించారు?గురువారం పెద్దపల్లిలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉన్నత ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమగ్ర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, పాఠశాలల్లో ప్రస్తుతం కొనసాగుతున్న రెమిడియేషన్ ప్రోగ్రామ్ అమలు తీరును సమీక్షించారు. రాబోయే కాలంలో జిల్లా వ్యాప్తంగా "100-రోజుల పఠన లేఖనకార్యక్రమంను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులలో ప్రాథమిక పఠన, లేఖన నైపుణ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక కృషి చేయాలని సూచించారు. రాబోయే పరాక్ -2027 సన్నద్ధతపై మాట్లాడుతూ, జాతీయ , రాష్ట్ర స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆదేశించారు. అలాగే, (ఫండమెంటల్ లిటరసీ అండ్ న్యూమరసీ) మరియు మిడ్‌లైన్ అసెస్‌మెంట్ పరీక్షలకు విద్యార్థులను సమర్థవంతంగా సన్నద్ధం చేయాలని సూచించారు.



పాఠశాలల్లో విద్యార్థుల రోజువారీ హాజరును ప్రధానోపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.?విద్యారంగంలో సాంకేతికతను జోడించే భాగంగా ఏ ఎక్స్ ఎల్ -ఏ ఐ ఖాన్ అకాడమీ వంటి ఆధునిక విద్యా కార్యక్రమాలను విద్యార్థులకు చేరువ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. టెక్నాలజీ ఆధారిత అభ్యసనం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, విశ్లేషణా నైపుణ్యాలు మెరుగవుతాయని తెలిపారు.?పాక్షిక , పూర్తి స్థాయిలో అభ్యసనలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ప్రధానోపాధ్యాయులు తరగతి గది బోధనను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.?ఈ సమీక్షా సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి శారద, అకడమిక్ మానిటరింగ్ అధికారి డాక్టర్ పి.ఎం. షేక్, జిల్లా రిసోర్స్ పర్సన్స్, జిల్లాలోని ఉన్నత ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

యాసంగిలో వరి సాగు చేయవద్దు

-ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు దృష్టి సారించాలి
-ఎస్సారెస్పీ నుంచి యాసంగి సాగుకు నీటి విడుదల సాధ్యం కాదు
-ఒక ఎకరం వరి సాగు చేసే నీటితో నాలుగు ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేయవచ్చు
-యాసంగి పంట సాగుపై వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి నవంబర్ 12 (తెలంగాణ పత్రిక)





జిల్లాలో లోటు వర్షపాతం, ఎస్సారెస్పీ ప్రాజెక్టులో తక్కువ నీటిమట్టం కారణంగా యాసంగి పంటకు సాగునీరు విడుదల చేసే అవకాశం లేదని, రైతులందరూ వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు, ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో వ్యవసాయ శాఖ అధికారులతో యాసంగి పంట సాగుపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూగత వర్షాకాలంలో తక్కువ వర్షపాతం నమోదైన కారణంగా జిల్లాలో భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయని తెలిపారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టుకు ఆశించిన స్థాయిలో వరద ప్రవాహాలు రాకపోవడంతో నీటిమట్టం తక్కువగా ఉందని, ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీరు కేవలం తాగునీటి అవసరాలకు మాత్రమే సరిపోతుందని పేర్కొన్నారు.
యాసంగి పంట సాగుకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఎస్సారెస్పీ నుంచి సాగునీరు విడుదల చేయడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. తక్కువ వర్షపాతం కారణంగా భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయని, రాష్ట్రంలో జలవిద్యుత్ ఉత్పత్తి లేకపోవడంతో భవిష్యత్తులో విద్యుత్ సమస్యలు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో రైతులు వరి సాగు చేస్తే నీటి కొరతతో పాటు విద్యుత్ సమస్యలు ఎదురై పంట చివరి దశలో ఎండిపోయే ప్రమాదం ఉందని, తద్వారా రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఒక ఎకరం వరి పంట సాగుకు అవసరమయ్యే నీటితో నాలుగు ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేయవచ్చని తెలిపారు. రైతులందరూ వరికి బదులుగా మొక్కజొన్నతో పాటు ఇతర ప్రత్యామ్నాయ, ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు.వ్యవసాయ శాఖ అధికారులు ప్రతి రైతు వేదికలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రత్యామ్నాయ పంటల సాగు వల్ల కలిగే ప్రయోజనాలు, అందుబాటులో ఉన్న పంటల అవకాశాలను రైతులకు వివరించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉంటూ నీటి లభ్యత, భూగర్భ జలాల పరిస్థితిని వివరించి సరైన పంటల ఎంపికపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.నీటి లభ్యతను పరిగణనలోకి తీసుకోకుండా వరి సాగు చేస్తే భూగర్భ జలాలు అడుగంటడంతో పాటు విద్యుత్ సరఫరా సమస్యల కారణంగా పంట చేతికి వచ్చే దశలో ఎండి పోయే ప్రమాదం ఉందన్నారు. రైతులు ఆర్థికంగా నష్టపోకుండా ముందస్తుగా అప్రమత్తమై వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. జిల్లాలో యాసంగి సాగు ప్రణాళికను నీటి లభ్యతకు అనుగుణంగా రూపొందించాలని, రైతులందరూ వరి పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు, ఆరుతడి పంటల సాగును చేపట్టేలా అధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్,జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు ,తదితరులు పాల్గొన్నారు

జాతీయ రోడ్లు రహదారుల టెండర్ల జాప్యం పై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి విజ్ఞప్తి

-మాజీ కౌన్సిలర్ అనుమండ్ల జయశ్రీ



జగిత్యాల, నవంబర్ 12 (తెలంగాణ పత్రిక):
తెలంగాణ రాష్ట్రంలోని ఎన్.హెచ్ - 563 జగిత్యాల - కరీంనగర్ 58.866 కి.మీ నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణ ప్రాజెక్టులు 2022 నుండి కొనసాగుతున్న టెండర్ల జాప్యంపై గత టెండర్లపై సమగ్ర విచారణ జరిపించి నిర్మాణ పనులు తక్షణమే ప్రారంభించవలసిందిగా మాజీ కౌన్సిలర్ అనుమండ్ల జయశ్రీ కేంద్ర జాతీయ రోడ్లు రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల - కరీంనగర్ ఎన్.హెచ్ 563 జాతీయ రహదారి నాలుగు వరుసల విస్తరణ ప్రాజెక్టు ఈ ప్రాంత ప్రజలకు అత్యంత కీలకమైనదని ఈ రహదారిపై పెరుగుతున్న వాహనాల రద్దీ ప్రమాదాలు ప్రయాణ సమయం రవాణా సమస్యలను దృష్టిలో ఉంచుకొని 2021 సంవత్సరంలో నాలుగు వరుసల రహదారి నిర్మాణం చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం "గెజిట్" జారీ చేయగా 1) 30-08-2022 రోజునా మొదటి టెండర్ ప్రచురణ జరుగగా బిడ్ ఒపెనింగ్ తేది. 13-04-2023 కాగా నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు. 2) తిరిగి ప్యాకేజీల మార్పు చేసి జగిత్యాల టూ గంగాధర గంగాధర టూ కరింనగర్ రెండు ప్యాకేజీలుగా విభజించి 23-07-2024 రోజున టెండర్ ప్రచురణ చేసారు. 3) 23-07-2024 రోజున టెండర్ ను రద్దు పరిచి తిరిగి మళ్ళీ ఒకటే ప్యాకేజీ కింద 29-11-2024 రోజున టెండర్ ప్రచురణ చేసి బిడ్ సమర్పణ గడువు 15-04-2025 గా ఇచ్చారు. 4) బిడ్ ఒపెన్ చేయకుండా దాన్ని కూడ రద్దు పరిచి 1-10-2025 రోజున హెచ్.ఏ.ఎం పద్ధతిలో ఉన్ని విదానాన్ని మార్చి బిఓటి (టోల్) విదానంలో మరోసారి 1-10-2025 రోజున టెండర్ ప్రచురణ చేసి తిరిగి 27-5-2026 రోజున 12వ సవరణ ద్వారా బిడ్ గడువు పొడగింపు సవరించిన బిడ్ సమర్పణ గడువు చివరి తేదీ 24-06-2026 కాని అందులో ఎవరు టెండర్ వేయక పోవడంతో తిరిగి 5) తేది 9-07-2026 రోజున మళ్లీ కొత్త టెండర్ ప్రచురణ చేయగా బిడ్ సమర్పణ గడువు 26 -11-2016 రోజు బిడ్ ఓపెనింగ్ 27-11-2026 రోజూ కాని ఇందులో కూడ ఎవరు టెండర్ వేయలేదని పేపర్లో చదవడం జరిగిందని తెలిపారు. కేంద్ర మంత్రి గాడ్కరి గారికీ నేను తెలియ చెసేది ఒక్కటే పైన తెలిపిన టెండర్ వివరాలను పరిశీలించినట్లయితేఒక జాతీయ రహదారి నిర్మాణ ప్రాజెక్టు 2022 లో టెండర్ల దశకు చేరుకొని 2026 నాటికి నిర్మాణ పనులు ప్రారంభం కాకపోవడం ఆందోళనకరమైన విషయం పదే పదే టెండర్లు పిలవడం గడువులు పొడగించడం విదానాలు మార్చడమే కాకుండ 12 సార్లు సవరణలు చేయడం కాకుండా ప్రాజెక్టును క్షేత్ర స్థాయిలో అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎన్.హెచ్ - 563 కరింనగర్ - జగిత్యాల రోడ్డు అనేది అత్యంత కీలకమైన రోడ్డు ఈ ప్రాంత ప్రజలకు ఇక్కడ సరియైన రవాణా సౌకర్యం లేదు మరియు రైళ్ల సదుపాయం కూడా సరిగ్గా లేదు అలాంటి సమయంలో ఈ రోడ్డును కాలయాపన చేస్తున్నారు ఎందుకంటే ఈ రోడ్డు చాల ఇరుకుగా గుంతలు కూడ ఉండటం వల్ల రోజు ఏదే ఒక దగ్గర ప్రమాదాలు జరగడం ప్రాణాలు కోల్పోవడం జరుగుతున్న ఇక్కడున్న ఈ ప్రాంతంకు ప్రాతినిద్యం వహిస్తున్న ఎంపి బండి సంజయ్ దృష్టికి కూడ తీసుకెళ్ళడం జరిగిందని ఈ టెండర్ లో పాల్గోనక పోవడం ముఖ్య కారణం టెండర్ విధానంలో మార్పు వల్ల అని కొంత మంది అధికారులతో చర్చించిన సందర్భంలో తెలిసిందని వెంటనే దీనిపై జాతీయ రోడ్లు రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరికి అనుమండ్ల జయశ్రీ సూచన ప్రాయంగా తెలియజేశారు.

అంగన్వాడి సెంటర్ లో సీమంతల కార్యక్రమం



నవంబర్ 12 మందమర్రి
పట్టణంలోని మూడవ జోన్ ఒకటవ అంగన్వాడి సెంటర్లో గురువారం సీమంతల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలత మాట్లాడుతూ.. గర్భిణీ దశ నుంచి బిడ్డకు రెండు సంవత్సరాలు వచ్చే వరకు పోషకాహారం సక్రమంగా అందించాలని పోషకాహారం పై అవగాహన కల్పించారు. గర్భిణీ స్త్రీలు ప్రతిరోజు పోషకాలు ఉండే ఆకుకూరలు, కూరగాయలు,పప్పు ధాన్యాలు,పాలు,గుడ్లు పండ్లు చిరుధాన్యాలు ఉండేలా సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు.గర్భిణీలు వైద్యుల సూచనల మేరకు ఐరన్,పోలిక్ యాసిడ్,కాల్షియం మాత్రలు క్రమం తప్పకుండా తీసుకోవాలని తెలిపారు. ఈ సూచనలు పాటించడం వలన బిడ్డ ఎదుగుదల బాగుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ శ్రీరంజని,ఆయా నిర్మల గర్భిణీలు,బాలింతలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.